శ్రీ రస్తు



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ గోపాలకృష్ణ దివ్య భారతీ

నూజివీడు సంస్థానాస్థాన విద్వత్తల్లజైః

ఉభయ వేదాన్త పారావార పారీణైః

శ్రీమన్నారాయ చరణ సరసిజ వినిస్సర న్మరన్ద ధారాయిత

మధుర కవితా ప్రవాహోపనిబద్ధ రసవత్తర సైక ప్రబన్ధైః

ఉ. వే. ప్రి. శ్రీమద్భిః

కిడామ్బి గోపాల కృష్ణమాచార్య స్వామి చరణైః

అనుగృహీతా

ఆధ్యాత్మిక వ్యాస మాలా



సంపాదకః

కిడాంబి వేంకటాచార్యః ఎం. ఎ.

నరసాపురం

1992

శ్రీ ర స్తు

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ గోపాలకృష్ణ దివ్య భారతీ

నూజివీడు సంస్థానాస్థాన విద్వత్తల్లజైః

ఉభయ వేదాన్త పారావార పారీణైః

శ్రీమన్నారాయ చరణ సరసిజ వినిస్సర న్మకరన్ద ధారాయిత


మధుర కవితా ప్రవాహోపనిబద్ధ రసవత్తర నైక ప్రబన్ధైః

ఉ. వే. ప్ర. శ్రీమద్భిః

కిడాంబి గోపాల కృష్ణమాచార్య స్వామి చరణైః

అనుగృహీతా

ఆధ్యాత్మిక వ్యాస మాలా



సంపాదకః

కిడాంబి వేంకటాచార్యః ఎం. ఎ.

నరసాపురం

1992

ఉ.వే. శ్రీమాన్

శ్రీయుక్త కృష్ణమాచార్యులు గారికి,

అంతర్వేదిపాలెం.

సాదరముగ

K. S. రామానుజాచార్యులు

1.3.93.

శ్రీ ర స్తు

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ గోపాలకృష్ణ దివ్య భారతీః

నూజివీడు సంస్థానాస్థాన విద్వత్తల్లజైః

ఉభయ వేదాన్త పారావార పారీణైః

శ్రీమన్నారాయ చరణ సరసిజ వినిస్సర న్మరన్ద ధారాయిత
మధుర కవితా ప్రవాహోపనిబద్ధ రసవత్తర నైక ప్రబన్ధైః

ఉ. వే. ప్ర. శ్రీమద్భిః

కిడామ్బి గోపాల కృష్ణమాచార్య స్వామి చరణైః

అనుగ్రహీతా

ఆధ్యాత్మిక వ్యాస మాలా



సంపాదకః

కిడాంబి వేంకటాచార్యః ఎం. ఎ.

నరసాపురం

1992

శ్రీ గోపాలకృష్ణ దివ్య భారతీ ప్రచురణ
సర్వస్వామ్యములు ప్రకాశకులవి
ప్రథమ ముద్రణ – 1992 అక్టోబరు
కాపీలు : 500
మూల్యము : రు 25_00

ప్రాప్తిస్థానములు :

1. K. S. రామానుజాచార్యులు,
వానమామలై మఠం
మూలపేట, నెల్లూరు - 524 003

2. N. V. L. N. రామానుజాచార్యులు
ఉభయ వేదాన్త సభా కార్యదర్శి
పెంటపాడు. ప॥ గో॥ జిల్లా - 534 166

3. K. S. గోపాలకృష్ణమాచార్యులు
తెలుగు పండితులు
అంతర్వేదిపాలెం - 533 252
రాజోలు తాలూకా తూ॥ గో॥ జిల్లా

ముద్రణ :

1. జయరామ ప్రింటర్సు,
తాడేపల్లిగూడెం

2. కృష్ణా పవర్ ప్రింటింగు వర్క్సు,
తాడేపల్లిగూడెం

3. ఆనన్దకుమార్ ప్రింటర్సు,
పెంటపాడు.

4. శ్రీ రాజరాజేశ్వరి ప్రింటింగు వర్క్సు,
తాడేపల్లిగూడెం.

శ్రీ ర స్తు
శ్రీమ ద్వారవర మునయే నమః
యతివర పునరవతార భూతులు

శ్రీ మ ణవా ళ మ హా మ ను లు



శ్రీ శైలేశ దయా పాత్రం
ధీ భక్త్యాది గుణార్ణవమ్।
యతీంద్ర ప్రవణం వన్దే
రమ్య జామాతరం మునిమ్॥

శ్రీరస్తు

శ్రీగోపాలకృష్ణ మహాగురవే నమః

గ్రంథావిష్కరణము

తే 21-10-92 మొదలు తే 30-10-92 ది వరకు నెల్లూరు మూలపేటలోని వానమామలై మఠమునందు మిక్కిలి వైభవముగ జరిగిన

వేద వేదాన్తవిద్వత్కవిశేఖరులైన

ఉ. వే శ్రీమాన్ కిడాంబి గోపాల కృష్ణమాచార్యస్వామి

వారి తీర్థ తిరుసత్రోత్సవములలో

తే29-10-92ది సాయంకాలము గం. 6.00 లకు శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానమునందు శ్రీ స్వామివారిచే అనుగ్రహింపబడిన

ఆధ్యాత్మిక వ్యాసమాల

మాన్య శ్రీమాన్ డా॥ బెజవాడ గోపాలరెడ్డి (మాజీ గవర్నర్, ఉత్తర ప్రదేశ్) గారి అధ్యక్షతన

మాన్య శ్రీమాన్ డా॥ యం. ఆర్. అప్పారావు (మాజీ వైస్ ఛాన్సలర్, ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు) గారిచే

పుర ప్రముఖుల ఆనందోత్సాహముల మధ్య సాదరముగ ఆవిష్కరింపబడినది.

ఆ నాటి సభలో ఉపన్యాసక చక్రవర్తి ఉ. వే. శ్రీమాన్ సంతాన గోపాలాచార్య ఘనపాఠిగారు మధురముగ ఉపన్యసించి శ్రోతలను మంత్రముగ్ధులను గావించిరి. వేదిక నలంకరించిన పెద్దలను ఉత్సవ కార్యకర్తలు జరీదుప్పటాలతో సత్కరించి కృతజ్ఞతల నావేదించిరి.

అభిప్రాయము

డా. M. R. అప్పారావుగారు, M.A., D.Litt
Ex. M.L.A., Ex. M.P. & Ex. Minister
Ex-Vice-Chancellor : Andhra University,
Director : Institute of Applied Economics
President : DAR College Governing Body

"ఉయ్యూరు గార్డెన్సు" నూజివీడు-521 201 కృష్ణాజిల్లా.

తేది : 22-10-92

నూజివీడు సంస్థానము పలువురు పండితులకు, కవులకు, పోషకమైన జమీందారీ ప్రభువుల నిర్వాహణలో సర్వతోముఖముగ విరాజిల్లినటు వంటిది-ముఖ్యముగా ఆ సంస్థాన ప్రభువులు శ్రీ వైష్ణవ మత సంప్రదాయమనుసరించినవారు. వారి ఇష్ట దైవము ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాచలస్వామి.

సంస్థాన ప్రభువులలో శ్రీ వేంకట రంగయ్యప్పారావు గారు కపిలేశ్వరపురం ఎస్టేటు ప్రభువులు-వీరి భవనము ఆ రోజులలో పండిత, కవి సమూహాములతో, వేద పారాయణపరులతో, కనుల పండువుగానుండెడిది. వైష్ణవ స్వాములతో వైకుంఠము వలెనుండెడిది.

వీరి ఆస్థానమున, ఆస్థాన విద్వాంసులుగా పరిఢవిల్లిన విద్వద్వరేణ్యులు శ్రీమాన్ కిడాంబి గోపాలకృష్ణమాచార్యస్వామి వారు-వీరు ఉభయ వేదాంత ప్రవర్తకులు-వేద విద్యా ప్రవీణులు కవివతంసులు-వీరు క్రీ. శ 1863 వ సంవత్సరమున జన్మించినారు వీరు బహుగ్రంథకర్తలు.

శోభనాద్రీశ్వర వైభవ చంపువు, శ్రీవిష్ణుచిత్తవిజయము, పీఠికాపుర విజయము, ఏకాదశీ నిర్ణయము, భగవద్రామానుజాచార్య దివ్యావతారోత్సవవర్ణనకావ్యము; ఆదికేశవ బ్రహ్మోత్సవ వర్ణన కావ్యము, పశ్యాపశ్యశబ్ద విచారము. దివ్యదేశవర్ణన కావ్యము, విష్ణుశ్శేషీశ్లోక వ్యాఖ్యానము, ఆధ్యాత్మిక వ్యాస మాలా - అనునవి వీరి గ్రంథములు -

శోభనాద్రీశ్వర వైభవ చంపువు శ్రీరాజా వేంకట రంగయ్యప్పారాయ మహోదయులకు శ్రీ గోపాల కృష్ణమాచార్య స్వామివారు అనుదినము వినిపించిన భగవద్భాగవత కథలను కావ్యముగా కూర్చిన గ్రంథము—ఇందులో శోభనాచలస్వామి వారి అవతార కథ నివరింపబడింది.

శ్రీ విష్ణుచిత్త విజయము విష్ణుచిత్తుల వారు పాండ్యరాజు కొలువులో విశిష్టాద్వైతమత సిద్ధాంతమును స్థాపించి, విజయమును పొంది సత్కారమును పొందినట్టి కథాంశము వివరించు గ్రంథము

"పీఠికాపుర విజయము" పిఠాపురం రాజావారి సభలో శాస్త్ర చర్చలలో విజయమును సాధించిన విషయమును నిరూపించునట్టిది ఏకాదశీ నిర్ణయము ఏకాదశితిథి నిర్ణయ విషయమున ఏవిధమైన శాస్త్రీయ ప్రమాణము లుండవలెనో నిరూపించునట్టిది. భగవద్రామానుజాచార్య దివ్యావతారోత్సవ వర్ణన కావ్యము నరసాపురములోని భగవద్రామానుజులను గూర్చి వర్ణించినది. - శ్రీపెరుంబూదూరులోని శ్రీమద్రామానుజుల విగ్రహస్వరూప విశేషములను పురస్కరించుకొని అట్టి మూర్తినే శిల్పనిర్మాణము చేయించి నరసాపురములోని ఆదికేశవస్వామి ఆలయమునందు, వారిని ప్రతిష్ఠింపచేసినారు - ఆస్వామి వారి అవతారోత్సవ వర్ణన విశేషము లీ గ్రంథమున గలవు.

నరసాపురమునగల ఆదికేశవ స్వామి బ్రహ్మోత్సవ విశేషములను తెలియజేయు గ్రంథము ఆదికేశవ బ్రహ్మోత్సవ వర్ణన కావ్యము-

పశ్యాపశ్య శబ్ద విచారము వ్యాకరణచర్చలకు చెందినది- దివ్యదేశ వర్ణన కావ్యము ద్రావిడదేశములోని దివ్యములైన శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రములను వర్ణించు కావ్యము.

"విష్ణుశ్శేషీ" శ్లోక వ్యాఖ్యానము 'ఆధ్యాత్మిక వ్యాసమాల' మత సంప్రదాయ విశేషార్థములను నిరూపించు నట్టివి.


ఆధ్యాత్మిక వ్యాసమాలా అను ఈ గ్రంథము, ఆధ్యాత్మిక విషయములను సోపపత్తికముగా నిరూపించునటువంటిది- ఈ గ్రంధమున శ్రీ గోపాలకృష్ణమాచార్యస్వామివారు తెలుగులోను, సంస్కృతంలోను, తాముపన్యసించిన విషయములు, శ్రీ వైష్ణవ పత్రికలో ప్రచురింపజేసిన వ్యాసములు, కలవు- ద్రావిడ ప్రబంధ ప్రాముఖ్యము, శ్రీమన్నారాయణుని పరదైవముగా నిరూపణ చేయుట శరణాగతి చేయుటలోని వైశిష్ట్యము జీవుడు అర్చిరాది మార్గమున వైకుంఠమును చేరుట, మున్నగు నంశములు చక్కగా చర్చించి నిరూపింపబడినవి. దురవగాహములైన మతసంప్రదాయ విషయములు హేతుబద్ధముగా సోదాహరణముగా ఇందు స్థాపింపబడినవి.

ఇట్టి విద్వద్వరేణ్యుల పోషణము వలన నూజివీడు సంస్థానము విరాజిల్లినది.

—O—

ఆధ్యాత్మిక వ్యాసమాలావిష్కరణ

(తే. 29-10-1992)



ఆవిష్కర్త : శ్రీమాన్ డా॥ M. R. అప్పారావుగారు

అధ్యక్షులు : శ్రీమాన్ బెజవాడ గోపాలరెడ్డిగారు

ఉపన్యాసకులు : శ్రీమాన్ సంతానగోపాలాచార్యస్వామి

సన్మానపత్రి సమర్పణ



సన్మానపత్ర గ్రహీత :

శ్రీమాన్ డా॥ M. R. అప్పారావుగారు

సమర్పయిత :

శ్రీమాన్ కె. వేంకటాచార్యులు

శ్రీ ర స్తు
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీ గోపాలకృష్ణ మహాగురవే నమః

మున్నుడి

రామానుజ పదాంభోజ సురభీకృత మానసమ్ ।
శ్రీ మద్గోపాల కృష్ణార్యం పరమాచార్య మాశ్రయే ॥

భగవద్రామానుజులచే నియమింపబడిన చతుస్సప్తతి సింహాసనాధిపతులలో నొకరైన కిడాంబి ఆచ్చాన్ (ప్రణతార్తి హరాచార్యులు) అత్రి మునీంద్ర వంశజలధి రాకా శశాంకులు. వీరికి భగవద్రామానుజుల విషయమున గల ప్రేమ అపారమైనది. శ్రీమద్రామానుజులు "వేదాంతోదయనాచార్య" బిరుదముతో వీరిని సత్కరించిరి. శ్రీభాష్యమును (బ్రహ్మసూత్ర భాష్యమును) కాశ్మీరము నందలి శారదా పీఠమునకు తీసికొని వెళ్ళి విజయసిద్ధి నందినవారు శ్రీ ఆచ్చాన్.

ఆచ్చాన్ అవతారముచే ధన్యమైన ఆత్రేయ వంశమున అవతరించిన శ్రీకృష్ణమాచార్య స్వామివారు శ్రీ మణవాళ మహామునులకు శ్రీభాష్యమును ప్రసాదించిరి. వీరి వంశమున అవతరించిన విద్వద్వరేణ్యులు శ్రీ లోకాచార్యులనువారు చంద్రగిరి యాస్థానమునకు కాశీ నుండి విచ్చేసిన ఒక యుద్దండ పండితుని వాదమున జయించి చంద్రగిరి ప్రభువగు శ్రీ వేంకటపతి రాయలచే " వాదిగజేంద్ర కేసరి " యను బిరుదమును " మంగళంబాడి " (సూళ్ళూరుపేట తాలూకా, నెల్లూరు జిల్లా) మున్నగు 5 అగ్రహారములను బహుమానముగ పొందిరి.

ఈ వంశమున అవతరించిన శ్రీ గోపాలకృష్ణమాచార్య స్వామి

వారు ఇప్పటికి సుమారు 180 సం॥లకు పూర్వము కృష్ణాజిల్లా నూజివీడు ప్రభువుల యాహ్వానమును పురస్కరించుకొని మంగళబాడి నుండి నూజివీడు పట్టణమునకు వేంచేసి అచటనే స్థిరనివాస మేర్పరచుకొనిరి.

వీరికి శ్రీ అళహసింగరాచార్యస్వామి శ్రీ వీరరాఘవాచార్య స్వామి అను ఇరుపురు కుమారులు కలిగిరి. బాల్యముననే పితృవియోగ మందిన పై ఇరువురు సోదరులు తమ మేనమామగారైన ఉ. వే. శ్రీమాన్ నడాదూరు నరసింహాచార్య స్వామివారి కటాక్షమున ఉపన యనాది సంస్కారముల నందిరి. కాని ఉభయ వేదాన్తములను అధికరించు అవకాశము నాడు నూజివీడు పట్టణమున లేకుండెను. అందుచే శ్రీ వీరరాఘవాచార్య స్వామి తిన్ననూరుకు (తమిళనాడు) వెళ్ళి అచట వేంచేసియున్న కౌండిన్య కులతిలకులు, సత్సంప్రదాయ సుధానిధి యగు భక్తవత్సలాచార్యస్వామిని ఆశ్రయించి వారి సన్నిధిలో శాస్త్రములను ఉభయ వేదాన్తములను అధికరించి నూజివీడు పట్టణమునకు విచ్చేసి ఉభయ వేదాన్త విజ్ఞాన కవేర కన్యను ఆ ప్రాంతమున ప్రవహింపచేసి అపర భగీరధులయిరి.

పై సోదరులలో శ్రీ అళహసింగరాచార్య స్వామికి శ్రీ వేంకటా చార్యస్వామి, శ్రీరామానుజాచార్యస్వామి అను ఇరువురు పుత్రులు ఉద యించిరి. వీరిలో శ్రీరామానుజాచార్యస్వామి అస్మత్ప్రపితామహులు శ్రీ రామానుజాచార్యస్వామి తమ పినతండ్రిగారైన శ్రీ వీరరాఘవా చార్యస్వామి సంపూర్ణ కటాక్షమునకు పాత్రులై వారి సన్నిధిని చతుశ్శాస్త్రములను ఉభయ వేదాన్తములను అధికరించి పలువురు శిష్యులకు వానిని బోధించి లబ్ధప్రతిష్ఠు లయిరి, వీరి జ్ఞానానుష్ఠానము లను శిష్యులు పలురీతుల ప్రశంసించెడివారు. వీరిని - కుమారులు శ్రీ గోపాలకృష్ణమాచార్యస్వామి ఇట్లు ప్రశంసించినారు

శ్లో॥ సూను స్తస్య గుణాకరో విజయతే రామానుజార్యో గురుః
శాస్త్రే శబ్దమయే పతంజలిరివ శ్లాఘ్య స్సదా కోవిదైః।
న్యాయే గౌతమ జైమినీయ సమయే పూర్వే చ తంత్రేఽపరే
పారాశర్య ముని ర్యథా యతిపతి శ్రీభాష్యకారో యథా॥

శ్రీమద్ద్రావిడ వేదభాష్య వివృతౌ శ్రీకృష్ణపాదోఽపరో
వైరాగ్యేణ జిగాయ యో గురువరో భీష్మాంజనేయావపి।
భక్త్యా మాధవ పాదపద్మ యుగళే ప్రహ్లాద విఖ్యాత్మజౌ
స శ్రీమా నధునా విరాజతి మహాన్ రామానుజార్యో గురుః॥

శ్రీ రామానుజాచార్య స్వామివారి ధర్మపత్ని శ్రీమతి ల॥ సౌ॥ చూడమ్మగారు. ఈపుణ్యదంపతుల నోములపంట అస్మత్పితామహులు శ్రీ గోపాలకృష్ణమాచార్యస్వామి. వీరు క్రీ॥ శ॥ 1863 కు సరియగు రుధిరోద్గారి తులా శుక్ల చతుర్థీ స్థిరవాసరమున జగదభ్యుదయైక మూలమైన మూలానక్షత్రమున నవతరించిరి - ఆరోజు శ్రీమణవాళ మామునుల అవతారదినము - పై కారణముచే మన స్వామికి తండ్రిగారు "సుందరగోపాలకృష్ణశర్మ" అను తిరునామము నుంచిరి - కాలక్రమమున వ్యవహారములో శ్రీస్వామి తిరునామము శ్రీ గోపాలకృష్ణమాచార్యస్వామిగా స్థిరపడినది.

బాల్యముననే మాతృప్రేమకు దూరమైన కుమారునికి ఎట్టి లోటు రాకుండా శ్రీరామానుజాచార్యస్వామి సంరక్షించుచు యథాకాలమున ఉపనయనాది సంస్కారములను జేసి తమ అన్నగారైన వేంకటాచార్యస్వామి సన్నిధిలో పంచసంస్కారములను ప్రసాదింపచేసిరి - పిమ్మట కుమారుని వేదాధ్యయనమునకై ప్రోత్సహించిరి - శ్రీస్వామివారు ఉ. వే. శ్రీమాన్ తి॥ వ॥ నరసింహాచార్యస్వాములవారి కటాక్షము వలనను బ్ర॥ శ్రీ కందర్ప బ్రహ్మావధానులుగారి అనుగ్రహము చేతను అనతికాలములోనే క్రమాంత స్వాధ్యాయమును పూర్తిచేసిరి. శ్రీస్వామి ప్రతి ఏకాదశి ఉదయము మొదలు సాయంకాలము వరకు

నియమ నిష్ఠలతో అశీతి ద్వయమును పారాయణ మొనర్చెడివారు. వీరు తమ తండ్రిగారి సన్నిధిలో బాల్యముననే కావ్య నాటక అలంకారాది సాహిత్య గ్రంథములను సామాన్య విశేష శాస్త్రములను ఉభయ వేదాన్తములను దివ్యప్రబంధములను అధికరించిరి. శ్రీమత్పరమహంస ఇత్యాది శ్రీవానమామలై చిన్న కలియన్‌స్వామివారి సన్నిధిలో శ్రుతప్రకాశికను సేవించిరి. వీనికి తోడు "హేమ్నః పరమామోదః" అన్నట్లు శ్రీసూక్తి మాధుర్యము సరస కవితాచాతురి శ్రీ స్వామిని స్వయముగ వరించినవి.

శ్రీరామానుజాచార్య స్వామివారు తమ సన్నిధిలో కాలక్షేపము సేవించవచ్చు అంతేవాసులకు కాలక్షేపమును ప్రారంభించి కుమారులైన శ్రీ గోపాలకృష్ణమాచార్య స్వామివారిచే వారికి కాలక్షేపమును సాయింపజేసి ఆనందించెడి వారట. వీరు ఇరువది సంవత్సరముల లోపుగనే ప్రవచన దక్షులుగ ప్రసిద్ధి నందినారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు, నర్సాపురములలోను నూజివీడునను పలువురు శిష్యులకు ద్రావిడ వేదాన్తమును, రామాయణమును కాలక్షేపముగ సాయించిరి. ఆనాడు పెంటపాడు మున్నగు స్థలములయందు జరుగుచుండిన విశిష్టాద్వైత సభలయందు వీరు పాల్గొని రసవత్తరముగ ఉపన్యసించెడివారు. శాస్త్ర చర్చలలో పాల్గొని, నిస్సంకోచముగ వాదించి ప్రతి పక్షులను మెప్పించెడివారు. కిజ్కవీన్ద్ర ఘటాపంచాననులు శ్రీతిరుపతి వేంకటకవులతో నాటి పండితులకు ఏర్పడిన 'పశ్యాఽపశ్య' శబ్ద విచారమున 'పశ్యాఽపశ్య' శబ్దసాధుత్వమును సమర్థించుచు వీరు గావించిన సిద్ధాన్తోపన్యాసము వీరి శేముషీ వైభవమునకు నిదర్శనము. ఆనాటి వీరి ఉపన్యాసములు శ్రీవైష్ణవ పత్రికలో ప్రముఖముగా ప్రచురింపబడుచుండినవి.

శ్రీస్వామి సన్నిధిలో కాలక్షేపములు సేవించి సుప్రసిద్ధులైన

కొందరు పండితోత్తములు—

1. ఉ.వే.ప్ర. శ్రీమాన్ శ్రీమత్తిరుమల పెద్దింటి జనార్ధన నరసింహా చార్యస్వాములవారు. వీరు విశాఖజిల్లాలోని శ్రీపద్మనాభక్షేత్ర మున శ్రీవిజయనగర మహారాజావారి పాఠశాలలో భగవద్వి షయాధ్యాపకులుగ నుండి అనేకులను ఉభయ వేదాన్త ప్రవచన దక్షులనుగ తీర్చి దిద్దినారు.

2. ఉ. వే. ప్ర. శ్రీమన్ శ్రీమత్తిరుమల పల్లెర్లమూడి రామానుజా చార్య స్వాములవారు. (గొల్లపల్లి–కృష్ణాజిల్లా) వీరు శ్రీస్వామి సన్నిధిలో కాలక్షేపములను సేవించుటయేగాక వారు నూజివీడులో వేంచేసియున్నంతవరకును అచట కాలక్షేపము సేవించువారికి తదీయారాధనాది సకల సౌకర్యములు కలిగించుచుండిరి.

3. ఉ. వే, ప్ర. శ్రీమాన్ వానమామలై వేంకటాచార్యస్వామివారు

4. ఉ. వే. ప్ర. శ్రీమాన్ ఇయ్యుణ్ణి శేషశింగరాచార్యస్వామివారు, అంతర్వేదిపాలెం, (తూర్పుగోదావరిజిల్లా) వీరు శ్రీస్వామివారికి జామాత, న్యాయవేదాన్తకోవిదులు, అనేకులను ఉభయవేదాన్త ప్రవచన దక్షులనుగ తీర్చి దిద్దినారు.

5. ఉ. వే. ప్ర. శ్రీమాన్ కిడాంబి వేంకటనరసింహాచార్యస్వామి వారు, వీరు శ్రీస్వామి ద్వితీయ పుత్రులు, దాసునికి ఆచార్యులు. వీరు నెల్లూరు వేదసంస్కృత కళాశాలలో వ్యాకరణాధ్యాపకులుగ నుండి అనేకులకు వ్యాకరణ భిక్షపెట్టిరి. నెల్లూరులో తల్పగిరి రంగనాథస్వామి సన్నిధిలో పౌరాణికులుగ నుండి అనేకులకు ఉభయ వేదాన్త గ్రన్థములను ప్రవచించిరి– శ్రీగోపాలకృష్ణమా చార్యస్వామి ఇట్లు ఇంకను ఎందరినో ఉభయ వేదాన్త నిష్ణాతు లను గావించినారు. తండ్రిగారి అనంతరము శ్రీమాన్ గోపాల

కృష్ణమాచార్యస్వామి నూజివీడు సంస్థానమున ఆస్థాన విద్వాంసపదవి నలంకరించినారు. ఆ పదవిలో నున్నంతకాలము అనుదినము రాజమర్యాదలతో దివాణమువకు వేంచేసి కాలక్షేపము సాయించెడివారు. ఉభయ వేదాన్త కాలక్షేపములు, కావ్య నాటకాది పాఠములు, శాస్త్రచర్చలు, ధర్మశాస్త్ర గోష్ఠులు, షోడశ సంస్కార గ్రంథ పరిష్కారములు వీనితో మనస్వామి తిరుమాళగ, ఆరషగురుకులముగ విరాజిల్లినది.

శ్రీస్వామివారి రచనలు :- 1. శోభనాద్రీశ్వర వైభవ చంపువు, 2. శ్రీవిష్ణుచిత్త విజయము, 3. పీఠికాపుర విజయము, 4. ఏకాదశీ నిర్ణయము, 5. భగవద్రామానుజార్య దివ్యావతారోత్సవ వర్ణన కావ్యము, 6. ఆదికేశవ బ్రహ్మోత్సవ వర్ణనకావ్యము, 7. పశ్యాపశ్యశబ్ద విచారము, 8. దివ్యదేశ వర్ణనకావ్యము, 9. "విష్ణుశ్శేషి" శ్లోకవ్యాఖ్యానము, 10. ఆధ్యాత్మిక వ్యాసమాలా. (ఆధ్యాత్మిక వ్యాసముల సంపుటి)

శ్రీశోభనాద్రీశ్వర వైభవ చంపువు-శ్రీస్వామి నూజివీడు సంస్థానాధీశులైన మహారాజశ్రీ విరాజమాన శ్రీరాజా వేంకట రంగయ్య అప్పారావు మహోదయులకు అనుదినము భగవద్భాగవత కథలను రస్య రహస్యార్థములతో వినిపించుచు ఆ కథలనే ఇరువదియైదువేల శ్లోకములతో శ్రీశోభనాద్రీశ్వర వైభవ చంపూ ప్రబన్ధముగ నిబన్ధించి సంస్కృత కావ్య నన్దనోద్యానమునందు సుమనో మనోహరమైన ఆ కావ్య కల్పద్రుమమునకు విశిష్టస్థానమును కల్పించిరి. కృష్ణాజిల్లాలోని అగిరిపల్లి యందు గల పర్వతమును శోభనాద్రి అని అందురు. ఆ పర్వత రాజమును అధివసించి భక్తచిన్తామణియై రాజ్యలక్ష్మీ సమేతుడై శ్రీవ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి అను దివ్యనామముతో శ్రీశోభనాద్రీశ్వరుడు వెలుగొందుచున్నాడు. ఆ స్వామియొక్క కథగా ప్రారంభించి చెప్పినందువలన "శోభనాద్రీశ్వర వైభవ చంపువు" అను నామము సార్థక

మగుచున్నది. ఈ కావ్యమున ధారాశుద్ధి అర్థగాంభీర్యము వృత్తవైవిధ్యము హృదయంగమములు. ఈ కావ్యమును పఠించినచో శ్రీస్వామి ప్రాచేతసులా? పరాశరులా? పారాశర్యులా? అను విచికిత్స కలుగక మానదు.

ఈబృహచ్ఛందః ప్రబన్ధము నాలుగు భాగములుగ విభజింపబడి యున్నది. ఇందు రామాయణ భారత భాగవత కథలే గాక నాలుగవ భాగమున మహాభారతానన్తరకాలిక ప్రభువుల చరిత్రము అలనాటి బ్రిటీషువారి పరిపాలన దాకా కలియుగ రాజ చరిత్రము అను పేరుతో వర్ణింపబడినది. ఈ భాగమును సంస్కృతమున రచింపబడిన తొలి చరిత్ర గ్రంథముగ సంభావింపవచ్చును. ఈ కావ్యము 1913 సం॥ నుండి 1920 సం॥ రములమధ్య నూజివీడు సంస్థానాధీశులచే నాలుగు భాగములుగ ముద్రింపబడినది. ఇది కథాప్రధానమైనదయ్యును అనేక సాంప్రదాయకార్థ సంశోభితమై అవశ్యపఠనీయమై యున్నది.

భగవద్రామానుజార్య దివ్యావతారోత్సవ వర్ణన కావ్యము. పశ్చిమగోదావరిజిల్లా నరసాపురమునందు పుష్పాల వంశస్థులు శ్రీ ఆదికేశవ ఎంబెరుమానార్‌స్వామి సన్నిధిని ప్రతిష్ఠించినారు. ఇచట ఎంబెరుమానారుల అర్చావిగ్రహ సౌందర్యము వర్ణనాతీతము. వారి తిరుమంజన కట్టియమునందు వర్ణించిన సౌందర్యము నంతటిని ఇచట సేవింపవచ్చును. మన స్వామి ఈ స్వామిని సేవించి ముగ్ధులై "అహం సర్వం కరిష్యామి" అనురీతిలో ఇచట సకలవిధ కైంకర్యములను చేయ సంకల్పించినారు. దీనికి నాటి పుష్పాలవారి (ధర్మకర్తల) ప్రార్థనకూడ దోహదము చేసినది. భగవద్రామానుజుల వర్షతిరునక్షత్ర మహోత్సవములలోసేవార్థులై విచ్చేయు భాగవతోత్తములకు ఇచట తదీయారాధన కైంకర్యమును 1903 శోభకృన్నామ సంవత్సరమున ప్రారంభించి 30 సంవత్సరములు నిరాటంకముగ నిర్వర్తించిరి. ఆ కైంకర్యము

నేటికిని కొనసాగుచున్నది. ఈ ఉత్సవ వైభవము నంతటిని "భగవ ద్రామానుజార్య దివ్యావతారోత్సవ కావ్యము"నందు మనోజ్ఞముగ వర్ణించిరి. ఈ కావ్యములో కొంతభాగమును మత్పితృవ్యచరణులైన ఉ. వే. శ్రీమాన్ నడాదూరు వేంకట వరద కృష్ణమాచార్యస్వామివారు 1963 సంవత్సరమున ముద్రించిరి. శ్రీ స్వామి ఇచట ఉభయ వేదాన్త వైజయన్తి అను పేర ఒక పాఠశాలను ప్రారంభించిరి.

ఈ రీతిగ శ్రీగోపాలకృష్ణమాచార్యస్వామివారు అధీతి బోధాచరణ ప్రచారములచే లబ్ధప్రతిష్ఠులై తమ డెబ్బదియవ సంవత్సరమున దక్షిణ దివ్యదేశ యాత్రకై బయలుదేరి తిరుపతి క్షేత్రము జేరి అపుడు అచట జరుగుచుండిన శ్రీమణవాళ మహామునుల వర్ష తిరునక్షత్రోత్సవాలను సేవించుచు తమ ఉపన్యాస దివ్యామృత ధారలచే అచటి భక్తవర్గమును అనుగ్రహించుచు ఎనిమిదవ ఉత్సవము రాత్రి "తిరువాయ్‌మొళి" ఎనిమిదవ పది సేవాకాలము పూర్తియగుచున్న సందర్భమున "నేర్పట్ట తమిళ్‌మాలై ఆయిరత్తుళ్ ఇవై పత్తుం; నేర్పట్టారవర్ నేర్పట్టార్ నెడుమార్కడిమై శెయ్యవే" అని భావార్థ్రముగ అనుసంధించి ఆ దివ్యరసానుభూతిచే బాహ్య ప్రపంచమును మరచి ధ్యానమగ్నులై శ్రీమణవాళ మహామునుల శాత్తుముఱై; తమ వర్ష తిరునక్షత్రము అయిన అంగీరస సంవత్సర తులా శుక్ల పంచమీ బుధవారము మూలా నక్షత్రమున (2-11-1932) ఆచార్య తిరువడిఘళ్ళను చేరినారు.

శ్రీస్వామి పరమపదించి ఈ అంగీరస తులా శుక్ల పంచమీ శుక్రవారం తే 30-10-92 దికి అరువది సంవత్సరములు పూర్తియగుచున్నవి. ఈవిలక్షణ సందర్భమును పురస్కరించుకొని శ్రీవారి రచనలలో కొన్నింటిని "శ్రీగోపాలకృష్ణ దివ్యభారతి" అను పేర ముద్రింప సంకల్పించి అందు తొలి గ్రన్థముగ "ఆధ్యాత్మిక వ్యాసమాల"ను ముద్రించుచున్నాము. నాటి విద్వత్సభలలో శ్రీస్వామి గావించిన వేదాన్త-ఉప

న్యాసములకు కొన్నింటిని వారే స్వయముగ విషయ గౌరవమును బట్టి సంస్కృతాంధ్రభాషలలో వ్యాసముల రూపమున కృపతో మనకు అందించినారు. అదృష్టవశమున ఆ వ్రాత ప్రతులు సురక్షితముగ మన వరకు వచ్చినవి. పరమ శిథిలావస్థను చేరుకొన్న ఆ వ్యాసరాజములను శ్రమపడి పరిశీలించి వానికి నూతనప్రతికృతులను తయారుజేసిన విద్వత్కవి కిశోరము శ్రీమాన్ శ్రీనివాస నరసింహాచార్యులు. ఇతడు శ్రీస్వామివారి మునిమనుమడు. ఉ. వే. శ్రీమాన్ వేంకట నరసింహాచార్యస్వామి మనుమడు. ఉ.వే. శ్రీమాన్ శ్రీనివాస రామానుజాచార్య స్వామివారి ఏకైక పుత్రుడు. సాహిత్య శిరోమణి, భాషాప్రవీణ, శిక్షా శాస్త్రి, ఎం. ఎ. (సంస్కృతం) పట్టములను పొందిన తాతగారి సన్నిధిలో భగవద్విషయమును అధికరించుచు దైవదుర్విపాకమున పాతిక సంవత్సరములలోనే శతాయుష్యమును నిండించుకొని 1979 సంవత్సరమున పరమపదించినాడు. అతడు ఆనాడు ఆవిధముగ క్రొత్త ప్రతులను తయారుచేసి యుండనిచో, నేడు ఆ వ్యాసములను ఈ విధముగ ముద్రించు అవకాశము చేజారియుండెడిది. అతడు ఈ వ్యాసములను కాపీచేయునపుడు పడినశ్రమను ప్రపితామహులమీద అతనికిగల భక్తి ప్రపత్తులను తెలియజేయు లేఖను కృతజ్ఞతాసూచకముగ ఇందు ప్రకటించు చున్నాము.

ఈ "శ్రీగోపాలకృష్ణ దివ్యభారతీ" వెల్లరికి శ్రీమాన్ కిడాంబి శ్రీనివాస గోపాలకృష్ణమాచార్యుల వారియొక్కయు శ్రీమాన్ చి॥ నడాదూరు వేంకట లక్ష్మీనరసింహ రాఘవ రామానుజాచార్యుల వారి యొక్కయు దృఢమైన సత్సంకల్పము ద్విపుట బీజము. న్యాయవేదాన్త విద్వాన్ శ్రీమాన్ ఇయుణ్ణి రంగాచార్యస్వామివారి ఆశీస్సులు తొలకరిచినుకులు. ఉ. వే. శ్రీమాన్ ఇయ్యుణ్ణి గోపాలాచార్య స్వామివారు అందించిన మంత్రాక్షతలే దోహదము. ఇక దీనికి ఉపఘ్నముగ నిలచినవారు ఉ. వే. శ్రీమాన్ కిడాంబి శ్రీనివాస రామానుజాచార్యస్వామి (రిటైర్డ్

ప్రిన్సిపాల్ - వేదసంస్కృత కళాశాల - నెల్లూరు). "తథాస్తు-అవిఘ్న మస్తు" అన్న ఉ. వే. శ్రీమాన్ కందాడై వేంకటరామ నరసింహాచార్య స్వామివారి పసిడి పలుకులు శ్రీరామరక్ష. పలువురు ఆప్త బన్ధు మిత్రులు దీని విస్తృతికి అహమహమికతో పందిరిగ నిలచినారు. ఇక ఈ"వల్లరి" మూడుపువ్వు లారుకాయలుగా వర్ధిల్లగలదనుటలో సందేహము లేదు.

"శ్రీరామాయణము ప్రపత్తి ప్రతిపాదకము" అను మన స్వామి వ్యాసమును తమ గ్రంథాలయమునందలి శ్రీ వైష్ణవ పత్రిక నుండి జెరాక్స్ చేయించి పంపి సహకరించిన సహృదయులు ఉ.వే. శ్రీమాన్ కొమండూరి ఇళైయవిల్లి తిరువేంగడ రామానుజాచార్య స్వామివారు. (రిటైర్డు తెలుగు పండితులు - బాపట్ల.) ముద్రణానుకూలముగ ఈ వ్యాసములను సిద్ధమొనర్చిన సరస సారస్వతీయులు.

1. ఉ. వే. శ్రీమాన్ కె. వి. ఆర్. నరసింహాచార్యస్వామి, MA. (రిటైర్డు సంస్కృతోపన్యాసకులు, ఓరియంటల్ కాలేజి, చిన నింద్రకొలను.) రాష్ట్ర ప్రభుత్వమునుండి ఉత్తమోపాధ్యాయ బహుమతి గ్రహీత.

2. ఉ. వే. శ్రీమాన్ యన్. వి. యల్. యన్. రామానుజాచార్యులు గారు, (తెలుగు పండితులు, పెంటపాడు.) ముద్రణకార్యమున వీరి సహకారము మరువరానిది - మరపురానిది.

3. శ్రీమతి చి॥ల॥సౌ॥ హేమాబ్జవల్లి యమ్,ఎ. గారు W/o శ్రీమాన్ N.V.L.N. రామానుజాచార్యులుగారు, పెంటపాడు.

4. ఉ. వే. శ్రీమాన్ కిడాంబి శఠకోపరామానుజన్ యమ్.ఎ. గారు తెలుగు పండితులు - నెల్లూరు.

5. శ్రీమాన్ నడానరు గోవిందరాజన్ యమ్. ఎ. గారు, (తెలుగు లెక్చరర్, వై. యన్. ఆర్. కాలేజి, నర్సాపురం.)

6. శ్రీమతి చి॥ ల॥ సౌ॥ యతిరాజవల్లి, B.Sc.B.Ed. W/o. శ్రీమాన్ N. గోవిందరాజన్‌గారు.

"ఆధ్యాత్మిక వ్యాసమాలా" ముద్రాపణముతో బాటు ఈ అంగీరస సంవత్సరము తే 21-10-92 ది మొదలు తే 30-10-92 ది వరకు జరిగే శ్రీస్వామివారి తీర్థతిరునక్షత్రోత్సవములను అత్యంతవైభవముగ నెల్లూరు వానమామలై మఠములో జరిపింప సంకల్పించి ఆ కార్యక్రమమున తలమునకలైయున్న సోదరులు ఉ. వే. శ్రీమాన్ కిడాంబి తిరువేంగడ రామానుజాచార్యులుగారు, ఉ. వే. శ్రీమాన్ కిడాంబి శఠకోప రామానుజన్‌గారు, ఉ. వే. శ్రీమాన్ కిడాంబి భక్తవత్సలన్ గారు ప్రభృతులు. ఈ "ఆధ్యాత్మిక వ్యాసమాలా" విష్కరణము ఆ ఉత్సవములలోనే జరుగనున్నది.

ఇట్లే మన కార్యక్రమములకు అనేక విధములుగ సహకరించుచున్న శ్రేయోభిలాషులు —

మ. రా. రా. శ్రీ అల్లూరి శ్రీరామరాజుగారు, అంతర్వేదిపాలెం.

శ్రీమాన్ Dr. S. B. రఘునాథాచార్యులుగారు, సంస్కృతోపన్యాసకులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము, తిరుపతి.

,, K. T. రామస్వామిగారు, పేష్కార్, తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతి.

,, Dr. K. V. రామకృష్ణమాచార్యులుగారు, రీడర్, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయము, తిరుపతి.

,, ఈయుణ్ణి గోపాలకృష్ణమాచార్యులుగారు, రిటైర్డ్ లెక్చరర్, తిరుపతి.

,, K. శెల్వంగారు, M. A. లెక్చరర్, తిరుపతి.

,, S. V. కృష్ణస్వామిగారు, B A; BL. అడ్వొకేట్, తిరుపతి.

,, ఈయుణ్ణి అళగ సింగరాచార్యులుగారు, M A. లెక్చరర్, శ్రీవేంకటేశ్వర ఓరియంటల్ కాలేజి, తిరుపతి.

శ్రీమాన్ K. T L. నరసింహాచార్యులుగారు, గోదా గ్రంథమాల, ముసునూరు.

,, N Ch. కృష్ణమాచార్యులుగారు, రిటైర్డు రేడియో ఆర్టిస్ట్, విజయవాడ.

,, అనుమాలశెట్టి వేంకటేశ్వర శ్రేష్ఠిగారు, నెల్లూరు.

,, K. జగన్నాథాచార్యులుగారు, B.A. హైదరాబాద్.

,, T. శ్రీరామచంద్రరావుగారు, రిటైర్డు ఇంజనీయర్, పెంటపాడు

,, వేదాల వేణుగోపాలాచార్యులుగారు, హైదరాబాద్.

,, S. T P. V. రామానుజాచార్యులుగారు, M.A నూజివీడు.

శ్రీ ఎంబెరుమానార్ సుప్రభాత గోష్ఠి, నెల్లూరు.

శ్రీ సంపత్కుమార యతిరాజ సేవాసంఘ సభ్యులు, ఒంగోలు.

ఇట్లు ఇంకెందరో మహానుభావులు. వీరలకందఱకు మా కృతజ్ఞతా పూర్వక వందనములు.

కొన్ని అనివార్య కారణములచే ఈ గ్రంథ ముద్రణ నాలుగు ప్రెస్సులలో వేగముగా జరుగుటచే ఎంత జాగ్రత్తగా ప్రూపులు చూచినను కొన్ని స్ఖాలిత్యములు చోటు చేసుకొని యుండవచ్చును. థ ధలు- న సలు - ప వలు - ృ ౄ ఒత్తులు - జ్ఞకారము - ఎక్కువ బాధించినవి. ఇట్లే శ్రీ తాతగారి వ్యాసములను తొలుత కాపీ చేయునపుడు అటనట వర్ణలోప వర్ణాస్పష్టతాదుల మూలముగా నేర్పడిన కొన్ని చేర్పుల మార్పులలోను కొన్ని దోషములు దొరలి యుండవచ్చును. అట్టివానిని మావిగా భావించి సహృదయులు తెలియజేసినచో సవరించుకొనగలమని సవినయముగ విన్నవించుకొనుచున్నాము.

శ్లో॥ అజ్ఞానతో వాఽనవధానతో వా
వర్ణాది దోషో యది ముద్రణేఽస్మిన్ ।
స దోష విద్భి ర్దయయా సుహృద్భి
రావేద్యతాం సంస్కరణాయ తస్య ॥

అనతి కాలముననే ఎంతో చక్కగా ముద్రించి సకాలమునకు అందించిన —

శ్రీమాన్ P. T. V రామానుజాచార్యులుగారికి
(కృష్ణా అండ్ కో., తాడేపల్లిగూడెం)
,, S. V. శేషావతారంగారికి
(జయరాం ప్రింటర్సు, తాడేపల్లిగూడెం)
,, యద్దనపూడి సుబ్బారావుగారికి
(శ్రీ రాజరాజేశ్వరి ప్రింటర్స్. తాడేపల్లిగూడెం)
,, S. V. వేంకటరావుగారికి
(ఆనన్దకుమార్ ప్రింటర్స్: పెంటపాడు.)

మా హృదయపూర్వక అభినన్దనలు

" సర్వే జనా స్సుఖినో భవన్తు "

శ్లో॥ ఆత్రేయ రామావరజ సత్పుత్రాయ మహాత్మనే ।
గోపాలకృష్ణ గురవే మమ నాథాయ మంగళమ్ ॥

ఇట్లు,
విన్నవించు భాగవత విధేయుడు,
కిడాంబి వేంకటాచార్యులు
ఆదికేశవ ఎంబెరుమానార్ సన్నిధి స్థానాచార్యులు,
న ర సా పు ర ం.

ఆంధ్ర శాఖాధ్యక్షులు,
Y. N. R. కాలేజి, నరసాపురం.

శ్రీ ర స్తు
శ్రీమతే రామానుజాయ నమః



శ్రీవేంకట నృసింహాఖ్య
పితామహ పదాశ్రియః।
శ్రీనివాస నృసింహోఽయ
మాత్రేయ కులభూషణమ్॥

ప్రపితామహ పద సరసిజ
చంచరీకః ప్రపౌత్రః —

(న్యాయ వేదాన్త విద్వత్తల్లజేభ్యః ఉ. వే. ప్ర. శ్రీమద్భ్యః ఈయుణ్ణి శేష శింగరాచార్య స్వామి పాదేభ్యః (అంతర్వేదిపాలెం) విద్వత్కవి కిశోరేణ అనేన విజ్ఞాపితా లేఖా)

ఉ॥ వే॥ ప్ర॥ శ్రీమతాం పితామహః (మాతుల) పాదానాం పాద పద్మయోః సాష్టాంగం ప్రణిపత్య బద్ధాంజలిః బాబూ నామా (కె. యన్. నరసింహాచార్య) దాసః విజ్ఞాయపతి. ఉభయ కుశలానంతరమ్.

శ్రీ స్వామి పాదానాం ఆజ్ఞాం అవతంసయన్ యతివర పదపద్మ చంచరీకైః కరుణావరుణాలయైః కవీనాం కవిభిః అస్మత్ తాతాస్వామి (ప్రపితామహ) శ్రీ చరణై రనుగృహీతాన్ అతిమాత్రం శిధిలీ భూతాన్ కృమికీటకాక్రాంతాన్ అంతతః కరస్పర్శమపి అసహమానాన్ శ్రీభాష్యాది (పూర్వాచార్య) గ్రంథగత విషయ వివరణ రూపాన్ పంచదశాధికాన్ వ్యాసవిశేషాన్ భూత దర్పణాది సాహయ్యేన సశ్రద్ధం స భక్తిచ పునఃపునః పరీక్ష్య శోభనాక్షరైః విలిఖ్య తేన మజ్జన్మనః ఫల మిద మేవేతి సుధృఢం మన్వానః అమృతరస నిర్విశేషాన్ తాన్

ముహుర్ముహు ర్మనసి అనుసందధానః నిస్సీమానన్ద నిర్భరః శ్రీమతాం కరకమలయోః తాన్ సమర్ప్య సఫలీభవేయ మితి అధ్యవస్యన్ శ్రీమతాం సకాశం సాదరం ప్రేషయామి,

ఏతన్మధ్యే శ్రీతాతాస్వామినాం శుభకరాక్షర విభూషితం కిమపి పత్రం వ్యలోక్యత. అసపద మేవ అతిశయితోత్కంఠః తత్పత్రం ఆంతం అపరమ్ తదా నాసీత్ దాసస్య హర్ష ప్రకర్షస్య అవధిః తత్పత్రం తావత్ అత్యంతం జీర్ణ మపి సుధా సధ్రీచీనైః పద్యైః రలంకృతం సత్ నవంనవం వ్యరాజత శ్రీమ ద్వకుళ భూషణ సూరిభిః శ్రీముఖసూక్తి (తిరువాయిమొళి) ప్రబంధే శ్రియః పతిం ప్రతి భృంగముఖేన ప్రేషిత స్సందేశః సందేశకావ్య చ్ఛాయయా తత్ర నిబద్ధః తస్మిన్ కచితిదేవ శ్లోకాః లబ్ధాః తేష్వపి త్రీణి సర్వథా వ్యలుప్యన్త, ద్విత్రీషు శ్లోకేషు తత్రతత్ర పదాని లుప్తాని. తత్పత్రం అశీతి వత్సరేభ్యః పూర్వతనం ఇతి స్యాత్ అభిప్రైమి. శ్రీతాతాస్వామి పాదై రనుగృహీతేషు తేషు శ్లోకేషు మాధుర్యం కూలముద్రుజం (కూలంకషం) దృశ్యతే - దౌర్భాగ్యవశాత్ సంపూర్ణం కావ్యం నోపలబ్ధం. శ్రీ తాతాస్వామి పాదైః సంపూర్ణం కావ్యం అనుగృహీతం స్యాత్. ఏతే శ్లోకా అపి శ్రీమద్భిః అవశ్యం కటాక్షణీయాః

అథ ద్వాత్రింశ ద్విద్యోపన్యాస-ఉపోద్ఘాతతయా కేచన శ్లోకాః అనుగృహీతాః. ఉపన్యాసస్తు తత్రతత్ర కించిత్ కించిత్ లుప్తోపి సమగ్రతయా దృశ్యతే. అస్మత్ భాగ్యవశాత్ ఉపోద్ఘాత శ్లోకాః సంపూర్ణతయా లభ్యన్తే. మాధుర్యాది గుణగరిమాణం పదమృదిమానం చ వహన్తః ఇమే శ్లోకాః శ్రీ తాతాస్వామి పాదానాం అనితర సాధారణం లలిత కవితావైభవం స్ఫుటం ప్రదర్శయన్తి. ఏవం అన్యేపి కేచన (దశ) శ్లోకాః కస్యాంచిత్ పత్రికాయాం అలక్ష్యన్త ఇమే అపి కస్యచిత్ ఉపన్యాసస్య ప్రారమ్భే అనుగృహీతాః స్యుః ఇతి అభిప్రైమి "జీయా దేష" ఇత్యాది శ్లోకః ఏక ఏవాలం శ్రీతాతాస్వామి పాదానాం

మధుర కవితాసామ్రాజ్య వైభవం దర్శయితుం. "శ్రీ రామానుజ
యోగి రత్నమహిభృత్" ఇత్యస్మిన్ శ్లోకే భగవద్రామానుజాచార్యాణాం
రత్నగిరిసామ్యం అవర్ణయన్. అనంతరం స్వ పితృపాదా నధికృత్య
"యోభూ ద్వ్యాకరణే పతంజలి సమః" ఇతి శ్లోకం అన్వగృహ్ణన్ తతః
"విద్వాంసోఽత్ర మహాశయాః" ఇత్యాదికే అష్టమే శ్లోకే "స్వసాహసం
క్షమ్యతాం'' ఇతి విజ్ఞాపయన్తోపి అనుపదం ''శ్రీరామానుజ దేశికో
మమ గురుః జిహ్వాగ్ర సింహాసనః'' ఇతి శ్లోకేన స్వ ధైర్యోత్సాహయోః
కారణం స్వ పితృపాదానాం అనుగ్రహ విశేష ఏవ ఇతి న్యవేదయన్.
హన్త ఏతచ్ఛ్లోకానుసంధానాఽనుపద మేవ అశ్రుపూర్ణ నయనః
అభూవమ్ – కవికంఠీరవాణాం శ్రీ తాతాస్వామి పాదానాం తత్పితృ
పాదానాం చ వైభవం వైదుష్యం చ స్మారంస్మారం భగవన్తం శ్రియః
పతిం ''గోపాలకృష్ణార్య గురుం విలోక్య ప్రసీద మద్వృత్త మచింత
యిత్వా'' ఇతి సాదరం ప్రార్థయామి ఇతి శమ్.

ఇతి
విజ్ఞాపయితా దాసః

నెల్లూరు
2–11–1978

K. S. నరసింహాచార్యః
(బాబూ)



శ్రీ ర స్తు

ముత్తాతగారి రచనలను కాపీచేయుచు శ్రీ శ్రీనివాస నరసింహాచార్యులు వ్రాసిన కొన్ని శ్లోకములు —

శ్లో॥ ప్రపితామహార్య పద పంకజ ద్వయీం
ప్రణిపత్య భక్తి భరితేన చేతసా ।
తదనుగ్రహేణ విలిఖామి సాదరం
శిథిలా స్తదీయ రసవత్కృతీర్ముదా ॥

శ్లో॥ శ్రీమ ద్గోపాలకృష్ణార్య పదపద్మ యుగం సదా ।
ధ్యాయన్ తద్వంశ సంజాతః నారసింహో వ్యలీలిఖత్ ॥

శ్లో॥ శ్రీమా నత్రి మునీంద్ర వంశ తిలకో గోపాల కృష్ణో గురుః
పద్యానాం దశకం మనోజ్ఞ మవద ద్యత్వెంటపాడ్వట్టణే ।
శ్రీమద్వైష్ణవ సత్సద స్యనుపమే తస్య ప్రపౌత్రోఽధునా
తద్భక్త్యై నళవత్సరేఽలిఖ దసౌ శ్రీనారసింహాహ్వయః ॥

శ్లో॥ పూర్వం హ్యస్మ త్మరమగురుభిః గోపకృష్ణాభిధానై
రన్వగ్రాహి శ్రవణ సుభగం 'భృంగసన్దేశ' కావ్యమ్ ।
లుప్తే తస్మిన్ హతవిధివశా త్కేచిదేవోపలబ్ధాః
హారం చోరే హరతి సహసా స్రస్త ముక్తా ఇవైతే ॥

శ్లో॥ పురా మదీయైః ప్రపితామహార్యైః
ప్రసాదితాన్ కాంశ్చన కావ్యఖండాన్ ।
విలిఖ్య తేషాం పదపంకజ ద్వయే
నివేశ్య చిత్తం కృతకృత్యతా మగామ్॥

శ్రీ ర స్తు

శ్రీమతేరామానుజాయ నమః

ఉ. వే. ప్ర. శ్రీమన్తః

కిడాంబి గోపాలకృష్ణమాచార్య స్వామిచరణాః

నూజివీడు సంస్థానాస్థాన పండితాః



శ్లో॥ ఆత్రేయాన్వయ సిన్ధు శీతకిరణా ద్రామానుజార్యాద్గురోః
జాతం తత్కరుణా కటాక్ష విదిత త్రయ్యన్త ముఖ్యాశయమ్।
శ్రీమద్వేంకట దేశికోత్తమ పద ద్వంద్వారవిందాశ్రయం
సేవే సద్గుణ సాగరం గురు మహం గోపాలకృష్ణాభిధమ్॥

శ్రీరస్తు

శ్రీమతే రామానుజాయ నమః

నూజివీడు సంస్థాన విదుషాం ఉ. వే. శ్రీమతాం

కిడాంబి గోపాలకృష్ణమాచార్యస్వామినాం

తిరు నక్షత్ర తనియన్

శ్లో॥ అత్రేర్వంశే మనోజ్ఞే సురుచిర రుధిరోద్గారి వర్షేతులాఖ్యే
మాసే శుక్లే సుపక్షే గణపతి దివసే మందవారే చ మూలే।
శిష్యాణాం మాదృశానాం భువి నిరవధికానన్ద సన్దోహసిద్ధ్యై
శ్రీమాన్ గోపాలకృష్ణాభిధ గురు రనఘ స్సమ్యగావిర్బభూవ॥

తీర్థ తనియన్

శ్లో॥ అస్మిన్నాఙ్గిరసాబ్దే దివసకృతి తులా మాస్థితే కార్తికాఖ్యే
మాసే శుక్లే చ పక్షే నిశి బుధదివసే పంచమీనామ తిథ్యామ్।
శ్రీమద్రామానుజార్యాత్ స్వపితురధిగతాశేష వేదాన్తవిద్యః
శ్రీమాన్ గోపాలకృష్ణాభిధగురురభజత్స్వార్యపాదాబ్జమూలమ్॥

శ్లో॥ ఆంగీరసాఖ్య వర్షే కార్తిక మాస గత శుక్ల పంచమ్యామ్।
గోపాలకృష్ణసూరిః ప్రాయాత్ శ్రీవిష్ణులోక మాత్రేయః॥

అపి చ

శ్లో॥ అబ్దేత్వాంగిరసాహ్వయే దినమణౌ యాతే తులాం పాండరే
పక్షే పాంచమికే తిథౌ బుధదినే మూలాఖ్య తారాన్వితే।
ఆత్రేయాన్వయ దుగ్ధవారిధి విధు ర్గోపాల కృష్ణస్సుధీః
స్వాచార్యస్య పదాంబుజం హృది దధ ద్భేజే పదం వైష్ణవమ్॥

శ్లో॥ అంగీరస వత్సర తులా పాండర పంచమ్యుపేత బుధదివసే
గోపాలకృష్ణ విద్వాన్ శ్రీపదపుర్యాం పరం పదం ప్రాయాత్।

విశ్వవిఖ్యాత వైభవైః

ఉ. వే. ప్ర. శ్రీమద్భిః

ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యస్వామిభిః

అనుగృహితాః శ్లోకాః

శ్లో॥ సంసారాభిధ సర్పదష్ట జనతా సన్త్రాణ బద్ధాదర
శ్రీమల్లోకగురు ప్రసాద జనితా రస్యా రహస్యాఃకృతీః।
కో వా బోధయితా ముముక్షుజనతారక్షా మపేక్ష్య క్షితౌ
శ్రీగోపాలక కృష్ణపణ్డితమణౌ యాతే పదం వైష్ణవం॥ 1

శ్లో॥ శ్రీరామానుజయోగివర్య కరుణా ప్రోతః. పరివాహజ
శ్రీభాష్యామృత పూరవర్షణ పటు ర్విద్యా నిషద్యాత్మకః।
ఆత్రేయాన్వయ సిన్ధు వర్ధన విధు ర్గోపాల కృష్ణస్సుధీః
అస్మాన్ హన్త విసృజ్య వైష్ణవపదే సంగత్య సంమోదతే॥ 2

శ్లో॥ శాస్త్రే పాణిని శిక్షితేఽక్షతతమం దాక్షిణ్య మన్యాస్వపి
ప్రఖ్యాతాసుకలాసుయస్యసమభూత్ ప్రావీణ్య మన్యాదృశం
ప్రజ్ఞాతర్జిత నిర్జరేశ్వరగురు స్సోఽయం సతామగ్రణీః
శ్రీగోపాలక కృష్ణసూరి రనఘో నిత్యాం విభూతింయయౌ॥ 3

శ్లో॥ శఠారి దృష్ట సామవేద భాష్యసూక్తి రాశయో
యదీయ వక్త్రమండలె నిరన్తరం విరేజిరే।
స ఏష గోప కృష్ణసూరి రప్రమేయ వైభవో
నిషేవ్య వైష్ణవం పదం సదైవ సామ గాయతి॥ 4

శ్లో॥ శఠవైరి కలివైరి ముఖ సూరి ముఖజా
స్వమితాసు మహితాసు సుహితాసు కృతిషు।
పటుతా చ పరమాఽస్య జగతీషు విదితా
గురు రేష నను హన్త భువి సజ్జ మజహాత్॥ 5

శ్లో॥ కదాచి చ్ఛ్రీభాష్యా మృతరస మనర్ఘం హృది పిబన్
కదాచి ద్ద్రామిడ్యా ముపనిషది చ చిత్తం వివశయన్ ।
కదాచి ద్వ్యాఖ్యాభాషా పరిముఖ కృతిరత్నార్థ లహరీ
పరీవాహోదంచ త్పరివచనకలా కోవిదముఖః॥ 6

శ్లో॥ కదాచి న్మన్త్రార్థాన్ రసభరిత గంభీర మధురాన్
పరిణాశ్యా౽న్యాదృశ్యాద్భుత ముపదిశన్ శిష్యతతయే।
కదాచి ద్గ్రన్థానాం కుమతి కలితానాం బహువిధ
ప్రమాణై ర్దుష్టానాం కలిత హృదయః ఖండనవిధౌ॥ 7

శ్లో॥ కదాచి త్పద్యానాం పరిణయనవిధౌ ప్రేరితమతిః
కదాచి ద్గద్యానాం సరసమధురాణాం కలయితా ।
కదాచి ద్వ్యాఖ్యాతన్వన్ వరవర మునీన్ద్రోక్తి నిచయాన్
కదాచి ద్వ్యాఖ్యానపరిణయనవిధౌ వ్యాపృతమతిః॥ 8

శ్లో॥ కదాచి చ్ఛ్రీరామావరజ మునిరాడుత్సవవిధౌ
సపర్యా మాతన్వన్ తను ధన మనోభి స్ప్రముదితైః ।
అశేషాన్ యః కాలా నగమయ దనర్ఘా నవితథాన్
అసౌ వా త్రేయో౽గా దహహ గురువర్యో గురుపదమ్॥ 9

శ్లో॥ క్షమా దయా దమాది సద్గుణామృతోదధే! గురో!
యతిప్రవీరదర్శితస్య దర్శనస్య దీప్తయే।
ధరాతలే౽వతేరిథ స్సవో బహువిధ స్త్వయం
నిమజ్జతాం తమోర్ణవే ప్రసీద సంతతం మయి॥ 10

శ్లో॥ యద్యప్యస్య గురో రియం హరిపదప్రాప్తి స్తు కాలోచితా
సత్యం సాంప్రతికే తథాపి విదుషాం చేతో భృశం శోచతి।
యస్మా త్పార్థివ పద్మ బాన్ధవ ఇతి ఖ్యాతిం గతే స్మిన్ గురౌ
అస్తం జగ్ముషి తామసం హి సమభూ ద్గోదావరీమండలం॥ 11

——నిత్యతనియన్——

శ్లో॥ ఆత్రేయాన్వయసింధుశీతకిరణాద్రామానుజార్యాద్గురోః
జాతం తత్కరుణాకటాక్షవిదిత త్రయ్యంతయుగ్మాశయమ్।
శ్రీమద్వేంకటదేశికోత్తమ పదద్వం ద్వా రవిందాశ్రయం
సేవే సద్గుణసాగరం గురుమహం గోపాలకృష్ణాభిధమ్॥

వాళితిరునామం

ఐప్పశియిల్ తిరుమూలత్తిల్ అవతరిత్తాన్ వాళియే
ఆళ్వార్గళ్ పదవిణైయిల్ అన్బుడైయోన్ ,,
అఱ్పుతమాయ్ నఱ్పొరుళ్గళ్ అళిత్తిడువోన్ ,,
అనవరత మారియర్గళ్ శొఱ్పుగళ్వోన్ ,,
ఒప్పిలవాం లక్కణంగళ్ అమైందపిరాన్ ,,
ఉడయవర్ తమ్మిణైయడియే ఉకన్దిడువోన్ ,,
నఱ్పుకళిరామానుశనై నాడియుయ్న్దోన్ ,,
నమ్మఱైయ గోపాలకృష్ణపిరాన్ ,,
నల్లార్గళ్ వాళ నాల్వేదముం వాళ
మల్లార్తోళ్ మాయన్ పుకళ్ వాళ
ఎల్లారుం మన్ను పుకళ్ గోపాలకణ్ణనెనుమారియరే
ఇన్నుమొరు నూత్తాణ్డిరుమ్

శ్లో॥ ఆత్రేయరామావరజసత్పుత్రాయ మహాత్మనే।
గోపాలకృష్ణగురవే మమ నాథాయ మంగళమ్॥

శ్రీరస్తు

శ్రీగోపాలకృష్ణ మహాగురువే నమః

న్యాయ వేదాన్త విద్వద్వరేణ్యైః ఉ. వే. శ్రీమద్భిః

ఇయున్యాణ్ణి శేషశింగరాచార్యస్వామిభిః

అనుగృహీతాః మంగళ శ్లోకాః

శ్లో॥ శ్రీయతీశాన కైంకర్య ధౌరేయాయ మహాత్మనే।
గోపాలకృష్ణ విదుషే గురవే మమ మంగళమ్॥

శ్లో॥ అతులే సతులే మూలే భాగ్యమూలే వివేకినామ్।
కృతావతరణాయాస్తు దేశికేన్ద్రాయ మంగళమ్॥

శ్లో॥ శ్రీవాగ్భూషాది సద్గ్రన్థ రసస్య తత్త్వార్థ వేదినే।
గోపాలకృష్ణ గురవే నిత్యభోగ్యాయ మంగళమ్॥

శ్లో॥ వేదాన్తద్వయ దివ్యార్థ భోగైక నిరతాయ నః।
ప్రాప్యాయ ప్రాపకాయాఽస్తు దేశికేంద్రాయ మంగళమ్॥

శ్లో॥ కృపయాఽవ్యాజయా నిత్యం తత్త్వార్థాన్ దిశతేఽర్థినామ్।
గోపాలకృష్ణ గురువే సూరి సేవ్యాయ మంగళమ్॥

శ్లో॥ ఆత్రేయ రామాఽవరజ సత్పుత్రాయ మహాత్మనే।
గోపాలకృష్ణగురవే మమ నాథాయ మంగళమ్॥

శ్లో॥ మంగళం దేశికేంద్రాయ మంగళం కరుణాబ్ధయే।
గోపాలకృష్ణగురవే నిత్యశ్రీ ర్నిత్యమంగళమ్॥

శ్రీరస్తు

శ్రీగోపాలకృష్ణ దివ్యభారతీ ప్రచురణలకు సాదరముగ ఆర్థిక సహాయము గావించి సహకరించిన ఈసహృదయ శిరో మణులకు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు.

ఉ॥ వే॥ శ్రీమాన్

1.	కె.ఎస్. రామానుజాచార్యులు, నెల్లూరు	1116-00
2.	కె. వెంకటాచార్యులు, నరసాపురం	1116-00
3.	ఇ. రంగాచార్యులు కుమారులు అళహశింగరాచార్యులు, భాష్యకారాచార్యులు,అంతర్వేదిపాలెం	1116-00
4.	ఎన్.వి.ఎల్ఎన్. రామానుజాచార్యులు-నరసాపురం	558-00
5.	కె.ఎస్. గోపాలకృష్ణమాచార్యులు, అంతర్వేదిపాలెం	558-00
6.	కె.వి. నరసింహాచార్యులు, పాలకొల్లు	558-00
7.	ఎన్. గోవిందరాజన్, నరసాపురం & చి॥ సౌ. యతిరాజవల్లి	558-00
8.	శ్రీనివాసా జనరల్ స్టోర్సు, అంతర్వేదిపాలెం	500-00
9.	శ్రీమతి చి॥సౌ॥ ఇ. మైథిలి, విజయనాడ W/o శ్రీమాన్ ఇ. మోహనకృష్ణమాచార్యులు,	500-00
10.	శ్రీమాన్ టి. రామచంద్రరావు, పెంటపాడు	300-00
11.	కె.వి.ఆర్. నరసింహాచార్యులు, విశాఖపట్టణము	260-00
12.	ఇ.వి. కృష్ణమాచార్యులు, అంతర్వేదిపాలెం	260-00
13	కె.వి.వి. రాఘవాచార్యులు, పాలకొల్లు	258-00
14.	కె.టి కె. రామానుజాచార్యులు, మంటాడ	258-00
15.	కె.ఎస్. సింగరాచార్యులు, అంతర్వేదిపాలెం	258-00
16.	శ్రీమతి శీమకుర్తి శేషారత్నం, W/o విశ్వనాథం తాడేపల్లిగూడెం	258-00
17.	ఇ. గోపాలకృష్ణమాచార్యులు, Nellore	250-00

ఉ. వే. శ్రీమాన్

18. ఇ. శేషసింగరాచార్యులు, Nellore 250_00
19. కె.వి. రామకృష్ణమాచార్యులు, తిరుపతి 216_00
20. ఇ. గోపాలకృష్ణమాచార్యులు, మంగళంపాడు 200_00
21. ఎస్.టి వి. తాతాచార్యులు, పెంటపాడు 200_00
22. ఎన్.సి హెచ్.కృష్ణమాచార్యులు, విజయవాడ 200_00
23, శ్రీమతి కె యస్ అమృతసీత
W/o శ్రీమాన్ కె యస్ వి రామన్, అముజూరు 200_00
24 శ్రీమతి ఎస్ టి ఎస్ సుధావల్లి, కొత్తగూడెం
W/o శ్రీమాన్ ఎస్ టి వి రామానుజాచార్యులు 200-00
25. ఇ వరదాచార్యులు, అంతర్వేదిపాలెం 200_00
26. ఇ రామానుజాచార్యులు, గుంతకల్లు 200-00
27. ఇ శేషసింగరాచార్యులు, ఎమ్ ఇ ఓ; ఎమ్ డి ఓ
(ఐ. సి) రంపచోడవరం 200_00
28. యు సి హెచ్ తారక రామన్ హైద్రాబాద్ 200_00
29 కె జి కృష్ణమాచార్యులు, నెల్లూరు 200_00
30 కె గోవిందరాజన్, ,, 200_00
31. కె టి రామానుజాచార్యులు, ,, 200-00
32. కె ఎస్ రామానుజన్, ,, 200-00
33 చి॥ సౌ॥ గోదాదేవి, ,, 200_00
34. తి. స కె జానకమ్మ, ,, 200-00
35. కె భక్తవత్సలన్, ఒంగోలు 200-00
36. కె వి రాఘవన్, అల్లూరు 200-00
37. ఇ రామానుజాచార్యులు, ముంగండ 200-00
38 శ్రీమతి చి॥ సౌ॥ కె పరిమళవల్లి, ఒంగోలు 200-00
W/o శ్రీమాన్ ఇ ఎస్ రామానుజాచార్యులు
39. శ్రీమతి చి॥ సౌ॥ ఎస్ టి పి వసుంధర, కాకినాడ 200-00
W/o శ్రీమాన్ ఎస్ టి పి ఎ శింగరాచార్యులు,

40. చి॥ సౌ ఎస్ టి పి పద్మావతి, నల్గొండ 200_00
W/o శ్రీమాన్ ఎస్ టి పి వెంకటేశ్వర్లు

41. ఇయ్యాణ్ణి శేషాచార్యులు, ముదునూరుపాడు 200-00

42. కిడాంబి సంపత్ స్వామి, అల్లూరు 200-00

43. కిడాంబి రంగస్వామి, నెల్లూరు 200_00

44. వై కె శ్రీనివాసాచార్యులు ,, 116_00

45. వేదాల వేణు గోపాలాచార్యులు, హైదరాబాద్ 116-00

46. శీమకుర్తి రామారావు, తాడేపల్లి గూడెం 116_00

47. ఎస్ వి నరసింహారావు, (శారదాకుమార్) నెల్లూరు 100_00

—○—

శ్రీరస్తు

మావద్ద దొరకు పుస్తకములు :

1. శ్రీ భాష్య సారము 1-2 భా॥ 50-00

2. భగవద్గీతా మృతము 1_2_3 భా॥ 60-00

3. సుదర్శన శతకము సంస్కృతాంధ్ర వ్యాఖ్యతో 25-00

4. శ్రీ గుణరత్న కోశము ఆంధ్ర వ్యాఖ్యతో 20-00

5. శ్రీ గోదా స్తవము ఆంధ్ర వ్యాఖ్యతో 20-00

6. శ్రీ గోదా సహస్ర కమల మాలిక 8-00

7. శ్రీ హయ గ్రీవ స్తోత్రటీక 5-00

8. శ్రీ లక్ష్మీనారాయణ సహస్ర నామస్తోత్రం 5-00

9. హా హా హూ హూః శ్రీ విశ్వనాథవారి
తెలుగునవలకు సంస్కృతానువాదము 6-00

10. భక్తామృతము ద్వైమాసికపత్రిక వార్షిక చందా 25-00

—●—

శ్రీరస్తు

వ్యాసమాలా - విషయ సూచిక

తెలుగు వ్యాసములు

సంస్కృత వ్యాసములు

శ్రీరస్తు

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమ ద్వరవరమునయే నమః

శ్రీ గోపాలకృష్ణ మహాగురవే నమః



ఆధ్యాత్మిక వ్యాసమాలా

1 శ్రీ భగవన్నామ ప్రభావము

ఈ లోకమునం దాస్తిక జనులకు నపేక్షింపదగిన పురుషార్థములు ధర్మము, అర్థము, కామము, మోక్షము అని నాలుగు విధములు. ఈ చతుర్విధ పురుషార్థములను సాధించు నుపాయములు శ్రుతి స్మృతీతిహాసపురాణ పాంచరాత్రములలో అనేక విధములుగా చెప్పబడియున్నను, ఈ కలియుగమునందు భగవన్నామ సంకీర్తనమే ప్రధానోపాయముగా నిశ్చయింపబడియున్నది. ఎటులన—

పంచమ వేదమని ప్రసిద్ధినొంది యితిహాసోత్తమ మనబడు మహాభారతమునందు అనుశాసనిక పర్వమున, శరపంజరశాయియై స్వేచ్ఛామరణమునుగోరి మోక్షప్రదమగు ఉత్తరాయణ కాలమును నిరీక్షించి యున్న శ్రీభీష్మాచార్యులవారి సన్నిధియందు, శ్రీకృష్ణుడు, ధర్మరాజును చూచి "కౌరవ ధురంధరుడగు భీష్ముడు మరణించుచున్నాడు. లోకమున నింక జ్ఞానములు సన్నగిల్లును. కావున జ్ఞానమును వృద్ధి బొందింప నీవు పూనుకొనుము.(శ్లో॥ తస్మిన్నస్తమితే భీష్మే కౌరవాణాం ధురంధరే। జ్ఞానాన్యల్పీ భవిష్యంతి తతస్త్వాం చోదయామ్యహమ్॥) అని పలుక తదాజ్ఞానుసారముగా సకల ధర్మజ్ఞుడును, ఆస్తికాగ్రేసరుడునైన ధర్మపుత్రుడు మోక్ష ధర్మానుష్ఠానపరుడై యాచార్యాభిమతమగు మోక్షోపాయమునే తానును అనుష్ఠింపదలచి భీష్మునిజూచి, "లోకమున పరాత్పరుడగు దైవ

మెవ్వడు? ఎవనిని స్తుతించియు, పూజించియు మానవులు శుభముల నొందుదురు? ధర్మము లన్నిటియందును మీకు నుత్తమమని తోచిన ధర్మమెద్ది? దేనిని జపించి జీవుడు సంసారబంధమును విడుచును?

శ్లో॥ కిమేకం దైవతం లోకే కింవాప్యేకం పరాయణం।
స్తువంతః కం కమర్చంతః ప్రాప్నుయుర్మానవా శ్శుభమ్॥
శ్లో॥ కోధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః।
కిం జపన్ముచ్యతే జంతుర్జన్మ నంసారబంధనాత్॥

అని ప్రశ్నచేయగా భీష్ముడు ధర్మజుని జూచి "జగత్ప్రభుడును, దేవ దేవుడును, అనంతుడును, అగుపురుషోత్తముని, నామసహస్రముచే స్తుతించియు, పూజించియు, ధ్యానించియు, మనుజుడు సర్వదుఃఖ నివర్తకుడగుచున్నాడు. ఇదియె సర్వధర్మములలో నుత్తమధర్మమని నామతము"

శ్లో॥ జగత్ప్రభుం దేవదేవ మనంతం పురుషోత్తమం।
స్తువన్నామ సహస్రేణ పురుష స్సతతోత్థితః॥
శ్లో॥ తమేవ చార్చయన్నిత్యం భక్త్యా పురుషమవ్యయమ్।
ధ్యాయన్ స్తువన్నమస్యంశ్చ యజమానస్తమేవ చ॥
శ్లో॥ అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరం।
లోకాధ్యక్షం స్తువన్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్॥
శ్లో॥ బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తివర్ధనం।
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవం॥
శ్లో॥ ఏషమే సర్వధర్మాణాం ధర్మోఽధికతమోమతః।
యద్భక్త్యా పుండరీకాక్షం స్తవైరర్చేన్నర స్సదా॥)

అని ప్రత్యుత్తరము నొసంగి "భగవంతుని నామసహస్రమును వినినవాడును, పఠించువాడును, ఉభయులోకముల యందును నశుభములను పొందకుండును.

బ్రాహ్మణుడు వేదాంతపారగుడును, క్షత్రియుడు విజయవంతుడును, వైశ్యుడు సమృద్ధ ధనవంతుడును, శూద్రుడు సుఖవంతుడును అగును. ధర్మమును కోరువాడు ధర్మమును, అర్థమును కోరువాడు అర్థ

మును, కామవంతుడు కోరికలను, సంతానమును కోరువాడు సంతాన మును పొందును. మఱియు విపుల యశస్సును, జాతి ప్రాధాన్యమును, గొప్ప సంపదను, శ్రేష్ఠమగు తేజస్సును, భయరాహిత్యమును, బలమును కలవాడగును. రోగహీనుడై ద్యుతిమంతుడగుచు బలరూప గుణములతో కూడిన వాడగును. రోగవంతుడు నిరోగుడగును. బద్ధుడు బంధనము నుండి తొలగును. భీతుడు భయమును విడిచిపెట్టును. ఆపన్నుడాపత్తు లను విడనాడును. ఇవియవి అననేల, వాసుదేవు నాశ్రయించిన పురుషు డెట్టి కష్టములనైన దాటును. సర్వపాపములను వీడినవాడై పరిశుద్ధాత్ము డగును. తుదకు శ్రీవైకుంఠమును జేరును."

శ్లో॥ య ఇదం శృణుయా న్నిత్యం యోవాపి పరికీర్తయేత్।
నాశుభం ప్రాప్నుయా త్కించి త్సోఽముత్రేహచ మానవః॥

(శ్లో॥ వేదాంత గో బ్రాహ్మణ స్స్యాత్ క్షత్రియో విజయీ భవేత్।
వైశ్యో ధనసమృద్ధ స్స్యాత్ శూద్ర స్సుఖమవాప్నుయాత్॥
కామానవాప్నుయా త్కామీ ప్రజార్థీ చాప్నుయాత్ప్రజాః॥
భక్తిమా న్యస్సదోద్ధాయ శుచిస్తద్గత మానసః॥
సహస్రం వాసుదేవస్య నామ్నా మేత త్ప్రకీర్తయేత్।
యశః ప్రాప్నోతి విపులం జాతి ప్రాధాన్యమేవచ॥
అచలాం శ్రియప్రాప్నోతి తేజః ప్రాప్నోత్యనుత్తమం।
న భయం క్వచిదాప్నోతి వీర్యం తేజశ్చ విందతి॥
భవత్యరోగీ ద్యుతిమాన్ బలరూప గుణాన్వితః।
రోగార్తో ముచ్యతే రోగాత్ బద్ధో ముచ్యేత బంధనాత్॥
భయన్ముచ్యేత భీతస్తు ముచ్యేతాపన్న ఆపదః।
దుర్గాణ్యతి తరత్యాశు పురుషః పురుషోత్తమమ్॥
స్తువన్నామ సహస్రేణ నిత్యం భక్తి సమన్వితః।
వాసుదేవాశ్రయో మర్త్యో వాసుదేవ పరాయణః॥
సర్వపాప విశుద్ధాత్మా యాతిబ్రహ్మ సనాతనం।) అని భగవన్నామ సంకీర్తన ఫలమును పెక్కు భంగుల ప్రతిపాదించెను.

ఇట్టి వేదోప బృంహణ ప్రమాణ పర్యాలోచనచే జాతిభేద, వర్ణ భేద, దేశభేద, కాలభేద రహితముగా సకలవిధ అధికారులకు భగవన్నామ కీర్తనమే స్వాపేక్షిత సకలపురుషార్థ సాధనమని నిశ్చయింపదగియున్నది.

శ్లో॥ హరేర్నామైవ నామైవ నామైవ భవభేషజం।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥ అని కలియుగమునందు భగవన్నామ సంకీర్తనమే ఐహికాముష్మిక సకల శ్రేయస్సాధనముగా చెప్పబడినది.

శ్లో॥ ధ్యాయన్కృతే యజన్ యజ్ఞై స్త్రేతాయాం ద్వాపరేర్చయన్।
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్య కేశవమ్॥

కృత త్రేతా ద్వాపరంబుల ధ్యాన యజ్ఞార్చనలచే పురుషుడెట్టే ఫలంబును పొందునో కలియుగమున కూడ కేశవ సంకీర్తనముచే అట్టి ఫలమునే పొందునని పైన చెప్పిన మహర్షి వచనము ప్రతిపాదించుచున్నది.

విష్ణుధర్మోత్తరము(43 అ)లో భగవన్నామ ప్రభావమును పలు విధములుగ చెప్పియున్నారు. "యన్నామ సంకీర్తనతో మహాభయాద్విమోక్ష మాప్నోతి న సంశయం నరః" ఇది శ్రీ విష్ణుధర్మోత్తరములో శ్రీ మాంగల్య స్తవ వచనము. భగవన్నిర్హేతుక కటాక్ష, లబ్ధ దివ్యజ్ఞాన సంపన్నులును, దివ్య సూరులును, పదుగురిలో నొకరగు భక్తాంఘ్రిరేణు సూరి యనెడి తొండరడిప్పొడి యాళ్వారులు "తిరుమాలై" అను దివ్య ప్రబంధము న. దు భగవన్నామ కీర్తన ప్రభావమువలన తామును తమ సంబంధులును యమభటుల శిరస్సుల యందు పాదారోపణము చేసినట్లు ప్రసాదించి యమ ముద్గల ఉపాఖ్యాన ఉదాహరణ పూర్వకముగా భగవన్నామ ప్రభావము విస్తరించినారు. మహా పాపిష్ఠమైన కలియుగమునందు భగవన్నామ కీర్తనముకన్న సకల ఆపత్తరణోపాయమైనది వేరొకటి లేదని విష్ణుధర్మోత్తరములో శతానీక మహారాజునకు శ్రీ శౌనక మహర్షి బహు విధముగా ఉపదేశించినారు.

భగవంతుడనగా సకల జగత్కార ణభూతుడై, సర్వ రక్షకుడై సమస్త కల్యాణ గుణాకరుడై నారాయణ శబ్దవాచ్యుడైన శ్రియః పతి. అతడు సకల చేతనాచేతన శరీరి యగుటవలన సకల శబ్ద వాచ్యుడైనను వానికి ప్రధాన వాచక నామములు సహస్రి సంఖ్యగా జ్ఞానాధికులైన శ్రీ భీష్మాచార్యుల వలన నిష్కర్షింప బడినవి. మహాభారతమందే స్థలాంతరమందు–("దేవో నామ సహస్రవాన్") "దేవుడు వెయ్యినామములు గలవాడు" అనియున్నది. ఇట్టి భగవన్నామములు ప్రణవ నమః పదములతో చేరి మంత్రము లన బడును. (మంతారం త్రాయత ఇతి మంత్రః)అనెడి వ్యాకరణ వ్యుత్పత్తివలన అనుసంధించెడి వారిని రక్షించునవి గాన మంత్రములని పేరు పొందినవి. ఈ కారణమువలనే "అనంతావై భగవన్మంత్రాః"(భగవన్మంత్రములు పెక్కు) అని శ్రుతియందు చెప్పబడియున్నది.

ఈ మంత్రములు స్వరాది వైకల్యమును పొంది తాంత్రికములై సర్వ వర్ణాధికారము గలిగి సర్వ ఫల ప్రదములగుచున్నవి.

శ్లో॥ "వైదికం బ్రాహ్మణానాంతు రాజ్ఞాం వైదిక తాంత్రికం।
తాంత్రికం వైశ్య శూద్రాణాం సర్వేషాం తాంత్రికం తువా॥"

అను ప్రమాణముచే వైదిక తాంత్రికములు సమాన ఫల ప్రదములే. యోగాభ్యాస పరులగు త్రైవర్ణికులకు వైదిక మంత్రములే కార్యకరములు. కాని నామ సంకీర్తన ప్రధానులకు తాంత్రిక మంత్రములే అభీష్ట ఫల దాయకములు. మంత్ర వాచ్యుడైన పరదేవతా ప్రభావమువలన ప్రణవ నమః పదవిహీనముగా అనుసంధింపబడినను భగవన్నామములు ఫలదాయ కములే కాగలవు. ఇందుకు ప్రమాణము "శ్లో॥ సాంకేత్యం పారిహాస్యం వాస్తోభం హేళన మేవవా। వైకుంఠ నామ గ్రహణం అశేషాఘహరం విదుః ॥"

ఇట్టి భగవన్మంత్రములు వ్యాపకము లనియు, అవ్యాపకములనియు రెండు విధములు. భగవంతుని స్వరుప రూపగుణ విభూతి చేష్టితము లను ప్రతిపాదించెడివి వ్యాపకములనియు, వీనిలో స్వరూపమునుగాని, రూపమును గాని. గుణమును కాని, విభూతిని గాని, చేష్టితములను గాని

ఒక్కొక్క దానిని ప్రతిపాదించునవి అవ్యాపకములనియును శ్రీమద్వర వర మునీంద్రులు వ్యాఖ్యానము ప్రసాదించియున్నారు. పూర్వోక్తవ్యాపక లక్షణయుక్త మంత్రములు షడక్షరి, అష్టాక్షరి, ద్వాదశాక్షరి అని మూడు విధములు. సర్వవ్యాపకమై గుణవిభూత్యాది విశిష్టమై భగవత్స్వరూప ప్రతిపాదక మగుటవలనవ్యాపకములని ప్రసిద్ధినొందిన పై మూడుమంత్ర ములలో, అశిష్ట పరిగ్రహము అర్ధపూర్త్యభావము, అనెడి దూషణ దూషి తములైనషడక్షరీ ద్వాదశాక్షరీ మంత్రములకంటె శిష్ట పరిగ్రహము అర్ధ పూర్తీ యనెడి గుణసంపత్తివలన అష్టాక్షరీ మంత్రమే ప్రధాన మంత్ర మని పిళ్లైలోకాచార్యులవారు ఆనతిచ్చినారు. ఇట్టి ఆధిక్యము చేతనే ఋగ్యజుస్సామాథర్వ స్వరూపములైన చతుర్వేదోపనిషత్ప్రతిపాదితమై వేద నోపాసనధ్యానాది శబ్దవాచ్య భక్తిప్రపత్తిరూప భగవదాశ్రయణ ప్రతిపాదక ద్వాత్రింశద్బ్రహ్మవిద్యా వేద్య జగత్కారణభూత సకల శబ్దవాచ్య పర దేవతోపాసన విధాయక నారాయణానువాకమందు పూర్వోక్త వ్యాపక మం త్రత్రయ ప్రధాన శబ్దత్రయ ఘటితమైన విష్ణు గాయత్రియందు అష్టాక్షర మంత్ర ప్రధానమైన నారాయణ శబ్దమే ప్రథమోపాత్తమైనది.

ఇదియునుగాక అనేక ఉపనిషత్తుల యందు జగత్ కారణ వస్తు వాచకములైన బ్రహ్మ శివేంద్రాది శబ్దములతో నారాయణ శబ్దమే సామా నాధికరణ్యముచేత అవృత్తిగా చెప్పబడియున్నది. "నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః। నారాయణ పరో జ్యోతి రాత్మా నారా యణః పరః॥ సబ్రహ్మ సశివ స్సేంద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్" ఇత్యాదులు పెక్కులు గలవు.

శ్లో॥ ఆర్తా విషణ్ణా శ్శిథిలాశ్చ భీతా ఘోరేషు చ వ్యాధిషు వర్త మానాః, సంకీర్త్యనారాయణ శబ్దమాత్రం విముక్త దుఃఖాస్సుఖినో భవంతి॥ (ఆర్తులును. విషణ్ణులును, శైథిల్యము నొందినవారును, భయముగలవారు ను, భయంకర వ్యాధులను అనుభవించువారును, నారాయణశబ్దము నుచ్చ రించి దుఃఖ హీనులై సుఖవంతులగుదురు.

శ్లో॥ సర్వ వేదాంత సారార్థ స్సంసారార్ణవ తారకః ।
గతిరష్టాక్షరో నృణా మపునర్భవ కాంక్షిణామ్॥

(జన్మ రాహిత్యమును గోరు మనుజులకు సర్వవేదాంత సారమును, సంసార సముద్రమును దాటించునదియు నగు అష్టాక్షరీ మహా మంత్రమే ఆధారము)

శ్లో॥ కిం తత్ర బహుభిర్మంత్రైః కిం తత్ర బహుభిర్వ్రతైః ।
నమోనారాయణాయేతి మంత్రః సర్వార్థ సాధకః ॥

(సర్వార్థ సాధకమగు అష్టాక్షరీ మంత్రము ఉండగా ఇతరమంత్రములను జపించుటయు వ్రతములను ఆచరించుటయు వ్యర్థము,)

శ్లో॥ యథా సర్వేషు దేవేషు నాస్తి నారాయణాత్పరః ।
తథా సర్వేషు మంత్రేషు నాస్తి చాష్టాక్షరా త్పరః ॥

(నారాయణునికంటె వేరుదైవము లేనటుల అష్టాక్షరీ మంత్రము కంటె మరియొక మంత్రము లేదు.

శ్లో॥ కిం తస్య దానైః కిం తీర్థైః కిం తపోభిః కిమధ్వరైః ।
యో నిత్యం ధ్యాయతే విష్ణుం నారాయణ మనన్యధీః ॥

(ఎవడు సర్వ వ్యాపకుడగు నారాయణుని నిశ్చల బుద్ధితో ధ్యానించునో వానికి ఇతరములగు దానములతోడను, తీర్థములతోడను, తపములతోడను, యజ్ఞములతోడను ఏమి ప్రయోజనము? అనగా వానిని ఆచరింపనక్కరలేదనుట)

శ్లో॥ నారాయణేతి శబ్దోఽస్తి వాగస్తి వశవర్తినీ ।
తథాపి నరకే ఘోరే పతంతీతి కిమద్భుతమ్ ॥

(మాటలాడగల ప్రతి మనుజుడును "నారాయణ" అనుశబ్దమును ఉచ్చరించి మహోన్నత పదవిని పొందగలవాడగుచుండగా అట్లు చేయక ఘోర నరకముల పాలగుచున్నాడు. ఏమి ఆశ్చర్యము.) ఇత్యాది ఋషి వచన ప్రమాణములున్నూ నారాయణ మంత్రమునే సర్వ మంత్రప్రధానమని చెప్పుచున్నది.

పరమ వైదిక సిద్ధాంత నిర్వాహకాగ్రగణ్యులైన శ్రీ శఠకోపాది దివ్య సూరులున్నూ స్వీయ దివ్య ప్రబంధములయందు ఆది మధ్య అవసాన ములలో నారాయణ మంత్రమునే అనుసంధించియున్నారు. వారి మార్గ మును అనుసరించి వారి శిష్యప్రశిష్యులైన నాథయామున యతివరాది మన పూర్వాచార్యులున్ను ఈ నారాయణ శబ్ద ఘటిత శ్రీమదష్టాక్షరీ మహా మంత్రమునే స్వోజ్జీవన హేతువుగా అనుసంధించడమేగాక తమ్ము ఆశ్రి యించిన వారికిన్నీ యీ మంత్రమునే ఉపదేశించి తదర్థమునే సంగ్రహము గను, విస్తరముగను గ్రంథముల రూపమున విశదపరచియున్నారు. ఈ కారణమువలన అష్టాక్షర మహామన్త్రము సకల భగవన్మంత్రాంతరముల కంటె ఉత్కృష్టమనుటకు సందియము లేదు. వ్యూహ విభవాది భగవ న్మూర్తులు, దీపోత్పన్న ప్రదీపములవలె పరవాసుదేవులవలన బయలు దేరినట్లు, ప్రధాన మంత్రమైన యష్టాక్షరీ మహా మంత్రమువలన తత్ప్ర తిపాద్య భగవత్స్వరూప రూపగుణ విభూతి వాచకములైన వ్యాపకావ్యాపక సకల భగవన్మంత్ర సముదాయము మవతరించి, తత్తన్మంత్రాను సంధాత లగు సజ్జనులను తరింపజేయును. కనుక ఇహలోకమందు శ్రేయస్సును కోరు సకల జనులు భగవన్నామ కీర్తనపరులై, తత్ప్రభావముచే విధూత సకల పాపులై, సమస్త శ్రేయస్సు పొంది సకల దేవతావంద్యులై, ఇహ లోకాపేక్షిత సకల భోగ పూర్ణులై, దేహాంతమున నిత్య విభూతి యందు నిరంతర భగవదనుభవానంద మహాపయోనిధి నిమగ్నులై నిత్యసూరి వర్గ ముచే శిరసావాహ్యులై, విలసింతురుగాక! ఇక ఈ వ్యాసమునకు సంబం ధించిన విశేషాంశములు పై వ్యాసములో వివరింపబడగలవు.



సిద్ధోపాయ నిష్ఠుల వైభవము

ఈ జగత్తునందు పశు పక్షి మృగ సుర నరాది సకల జంతువులును ప్రయోజనాపేక్షకు సంబంధించిన కరణ ప్రవృత్తి కల్గియున్నవని అందఱకును విదితమే కదా! ప్రయోజనాపేక్ష లేక ఎట్టి మందుడైనను ప్రవర్తింపడు. (ప్రయోజన మనుద్దిశ్య నమందోపి ప్రవర్తతే) ఈ జంతువులకు ఆహార నిద్రాభయ మైధునంబులు సమానములైనను శాస్త్రవశ్య జంతువులకు శాస్త్రీయ ఫలమందలి యపేక్షచే ప్రవృత్తి కలుగుచుండును. (ఆహార నిద్రా భయ మైధునాని। సమానమే తత్పశుభిర్నరాణాం। జ్ఞానం నరాణా మధికో విశేషః) జ్ఞానహీనుండు, పశుతుల్యుండు (జ్ఞానేన హీనః పశుభిస్సమానః) "శాస్త్రఫలం ప్రయోక్తరి" అను సూత్రమునకు శాస్త్రముచేత బోధింపబడిన ప్రయోజనము అనగా ఫలము శాస్త్రవిహిత కర్మానుష్ఠానము చేసినవానికి అని అర్థము. శాస్త్రమనగా "శాస్తీతి శాస్త్రం" చేతనునియొక్క హితాహితములను తదనుగుణ సాధనములను విధించునది కనుక వేదము శాస్త్రమని చెప్పబడుచున్నది.

"శాస్త్రయోనిత్వాత్" అను వేదాంత సూత్రమందలి శాస్త్ర శబ్దమునకు వేదమనియే మతత్రయ భాష్య కర్తలు వ్యాఖ్యానము చేసిరి. "ఆర్షం ధర్మోపదేశం చ, వేదశాస్త్రా విరోధినా। యస్తర్కేణాను సంధత్తే సధర్మో వేదనే తరః" అను మనుస్మృతి శ్లోకస్తమైన వేదశాస్త్రమనుదానికి వేదరూపమైన శాస్త్రమని వ్యాఖ్యానము చేయబడి యుండెను. ఇట్టి వేదాఖ్య శాస్త్రముచే విధింపబడిన ఫలములు ఐహ లౌకికైశ్వర్యము అనియు, పారలౌకికైశ్వర్యమనియు, కైవల్యమనియు, భగవత్ప్రాప్తి యనెడి మోక్షమనియు, నాలుగు విధములుగా ఉన్నది.

పుత్రులు, పశువులు, అన్నము, వర్షము, మొదలగునవి ఐహ లౌకికైశ్వర్యమనబడును. స్వర్గాద్యైశ్వర్యము పార లౌకికఐశ్వర్యమనబడును. ప్రకృతిని వీడిన పరిశుద్ధాత్మయొక్క స్వరూపమును అనుభవించుట కైవల్య మనబడును. మోక్షమనగా బాహ్య కుదృష్టి మతస్థులు వారి వారి

కల్పనానుసారముగా భిన్న భిన్నముగా చెప్పిరి గాని వైదిక సిద్ధాంత తత్త్వనేత్తలు స్థూల సూక్ష్మ శరీరములను విడిచి ప్రకృతి మండలమును అతిక్రమించిన దేశ విశేషమును పొంది అమానవుని కరస్పర్శచే అప్రాకృత దివ్య మంగళ విగ్రహావిర్భావము కలవాడై నిత్యపురుష సామ్యము నొంది నిరంతర భగవదనుభవ జనిత ప్రీతి కారిత కైంకర్యమును చేయుచుండుట యని నిర్ధారించిరి. ఈ నాలుగు ఫలములలో ఒకటి రెండు ఫలములు నశ్వరములును అల్పములును అయివున్నవి మూడవది యైన కైవల్యము నశ్వరముకాదు. కాని అపరిచ్ఛిన్న గుణవిభూతి విశిష్ట బ్రహ్మానుభవముకంటె అల్పముగదా! నాల్గవది యైన మోక్షము నిరవధికోత్తమ స్థిరఫలము. ఈ పురుషార్థమే చేతనునకు స్వరూపానురూపమైనది. ఇతరములు మూడును స్వరూప విరుద్ధములే గాక స్వరూప నాశనములు కూడ అగును. ఇట్టి ఉత్తమ పురుషార్థమైన మోక్షమందు చేతనునికి అపేక్ష కలుగుట కష్టతరము. ఏలనన, జీవునికి పంచమాహూతియైన మాతృగర్భ ప్రవేశ కాలమందు పూర్వకర్మానుగుణముగా శుద్ధ సత్త్వాశ్రయుడైన శ్రీమన్నారాయణుని కటాక్ష వీక్షణముచేత ప్రాచీన పాపకర్మములు క్షయించి సత్త్వగుణము అతిశయించి మోక్షరుచి కలుగవలయును.

శ్లో॥ జాయామానం హి పురుషం యం పశ్యేన్మధుసూదనః।
సాత్త్విక స్సతు విజ్ఞేయ స్సవై మోక్షార్థ చింతకః ॥

ఇహలోకమందు తఱచుగా చేతనులు దేశకాల ఆహార వైషమ్యాది మూలకమగు పాపకర్మచేత పరాభూతులై నశ్వర ఫలములనే అపేక్షించుచు తదను గుణ సాధనానుష్ఠానముల యందే ప్రవర్తింతురు. ఇట్లు ప్రవర్తించుట వలన క్రమముగా సంసార మభివృద్ధి నొంది చేతన స్వరూపము నశించును. నిత్యమైన ఆత్మ స్వరూపము నశించుట యనగా నిత్యజ్ఞాన గుణకుడైన జీవాత్మయొక్క జ్ఞానమునకు నశ్వరములును అనర్థావహములును అగు విషయములే గోచరించి వాటిని యనుభవించుటచే సదసద్వివేకహీనుడై అసత్ప్రాయుడగుటయే. ఇట్లుండుట చేతనోజ్జీవన కాముడైన

సర్వేశ్వరుని యొక్క సృష్టికాల సంకల్పమునకు అనుగుణము. సృష్టి కాలమందు సూక్ష్మ చేతనాచేతన శరీరకుడును సచ్ఛబ్దవాచ్యుడునైన నారాయణుడు తనలో లీనమైన చేతనా చేతనములను వేరుజేసి తత్కర్మాను సారముగా కరణ కళేబరాదుల నొసంగి నామరూపముల నొనర్చినది చేతనోజ్జీవన కాముకుడైగదా!

శ్లో॥ (విచిత్రా దేహ సంపత్తి రీశ్వరాయ నివేదితుం।
పూర్వమేవ కృతా బ్రహ్మన్ హస్తపాదాది సంయుతా॥)

కావున భగవంతుని యొక్క చేతనోజ్జీవనార్థ సంకల్పమునకు విరుద్ధముగా అల్పాస్థిర ఫలముల నపేక్షించి తత్సాధనముల యందు ప్రవర్తించి వాటిని అనుభవించి స్వరూపమును నశింప చేసుకొని భగవదనుగ్రహదూరులై సంసారమును వృద్ధి పొందించుకొనుట ఉచితము కాదు. కనుక అనంత స్థిరఫలమని వేదాంతములయందు నిశ్చయింపబడి, వైదికోత్తములగు మహర్షులచే ఉత్తమ పురుషార్థమని శిష్యులకు పదేశింపబడి, తన్మతానుసారులును వేదార్థతత్వవేత్తలును మన పూర్వాచార్యులును అగు శ్రీశఠకోప, నాథ, యామున, యతివరాదులచే అపేక్షింపబడిన మోక్షపురుషార్థమునే అపేక్షించి తత్సాధనలయందు ప్రవర్తించి తదనుభవపరులై చేతనోజ్జీవన మనెడి భగవత్సంకల్పమును నెరవేర్చుటయే భగవద్దాసభూతులైన చేతనులకు అత్యంతావశ్యకమైన కర్తవ్యాంశము. మోక్షశబ్దార్థమును సంగ్రహముగా మోక్షపదమును వివరించునట్టి స్థలమున చెప్పియుంటిని. ఇట్టి మోక్షమునకు ప్రాప్తి సాధనములు పెక్కులు శాస్త్రముల యందు చెప్పబడి యున్నవి. కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము, అవతార రహస్యజ్ఞానము, పురుషోత్తమ విద్య, పుణ్యదేశవాసము, నామ సంకీర్తనము, దీపారోపణము, మాలా సమర్పణము, ఆలయ సమ్మార్జనవిలేపనాదికము, విమాన ప్రదక్షిణము, భవన నందనవన నిర్మాణము, భగవత్కార్యార్థము దేహ పరిత్యాగము, భగవచ్చరణ వరణరూపమైన ప్రపత్తి

వీటిలో కర్మయోగాదులు మూడును అవతార రహస్య జ్ఞానమును పురుషో త్తమ విద్యయు ప్రపత్తి గీతాశాస్త్రవిహితములే కదా! మిగిలిన దీపారోపణా దికములు వేదోపబృంహణములైన పురాణముల యందును భగవచ్ఛాస్త్రము లయందును చెప్పబడియున్నవి. కర్మయోగము మొదలైన ఉపాయములు దేశకాల గుణాదిభేదముచేత వేరువేరుగా ఉండే అధికారులచేత వారివారి రుచికి అనుగుణముగా పరంపరగాను సాక్షాత్తుగాను మోక్ష సాధనములుగా అనుష్ఠించబడిన ఈ ఉపాయానుష్ఠానముచే ప్రసన్నుడును శ్రియఃపతియు నగు నారాయణుడే ముఖ్యోపాయ భూతుడని నిష్కృష్టమైన శాస్త్రతాత్ప ర్యము.

శాస్త్రములలో ముఖ్యశాస్త్రమై అపౌరుషేయమై నిత్యమై భ్రమ విప్రలంభాది దోషసంభావనా గంధరహితమైన వేదమే అతీంద్రియార్థముల యందు ప్రమాణమని శాస్త్రజ్ఞులు నిశ్చయించి యున్నారు. ఋగ్యజుస్సా మాథర్వరూపమైన వేదములయందు అంతటను అనుగతమై, వేదశిరస్థానీ యమును, సకలోపనిషత్సార భూతమును అయిన పురుషసూక్తము నందు "వేదాహమేతం" అనే ఋక్కులో మహాపురుషుని యొక్క జ్ఞానమే ముక్తి సాధనమని చెప్పియుండగా, పురుషసూక్తమును అనువదించిన తైత్తరీయ శ్వేతాశ్వతరా ద్యుపనిషత్తుల యందున్నూ, "బ్రహ్మవిదాప్నోతి పరం। తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి। పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తత స్తేనా మృతత్వమేతి। బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి। ధ్యాత్వాదేవం ముచ్యతే సర్వపాపైః" ఇత్యాది వాక్యముల యందును పరబ్రహ్మను తెలిసికొను టయే ముక్తిసాధనమని చెప్పియుండగా. ప్రహ్లాదాది ముముక్షువులు పర బ్రహ్మను తెలియుట రూపమైన భక్తిచేతనే ముక్తిని పొందినట్లు ఇతిహాస పురాణాదులవలన వెల్లడి యగుచుండగా కర్మయోగాదులు మోక్ష సాధన ములనుటకు కారణమేమనగా, స్వర్గాది ఫలసాధనములుగను సాధనాను ష్ఠాన యోగ్యతా సంపాదకములుగను విధింపబడిన నిత్యనైమిత్తిక కామ్యా దులను ఫలసంగ కర్తృత్వ త్యాగపురస్సరముగన్ను భగవదాజ్ఞా రూపము గను భగవచ్ఛేషత్వ జ్ఞానము కలిగి భగవదారాధన బుద్ధిచేత అనుష్ఠించిన

యెడల తదనుష్ఠాన ప్రసన్నుడైన భగవంతుని అనుగ్రహముచే తన్నిగ్రహ రూపములైన పాపములు క్షయించి చిత్తశుద్ధి కలిగి వివేక, విమోక, క్రియా, కళ్యాణ, అనవసాద, అనుద్ధర్షము లనెడి సాధన సప్తకాను గృహీతమైన మనస్సు వలన ప్రసరించిన శ్రవణ మననములకు భగవంతుని స్వరూప రూప గుణవిభూత్యాదులు గోచరమై, ఆ మననము నిధిధ్యాసన రూపమై, తైలధారవలె అవిచ్ఛిన్న స్మృతి సంతానమైన భక్తి శబ్ద వాచ్యమై, దర్శన సమాకారముకాగా అట్టి పరభక్తి భగవంతునికి ప్రీతిని పుట్టించి తద్వారా నిరంతర భగవదనుభవ రూపమైన మోక్షమునకు సాధనమగుటవలన కర్మయోగాదులు పరంపరగా మోక్ష సాధనములని వైదిక సిద్ధాంతము.

కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగములును, నామ సంకీర్తనాదులును, చేతన వ్యాపార సాధ్యములై పరంపరగా మోక్ష సాధనములగుచున్నవి. కాన సాధ్యోపాయము లన్నియు, ఈ ఉపాయానుష్ఠానముచే ప్రీతిని పొంది చేతనుని పుణ్యపాప విధూనన పూర్వకముగా ఫలప్రదుడైన భగవంతుడు సిద్ధోపాయమని శాస్త్రము చెప్పుచున్నది. "ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" (మోక్ష మందిచ్ఛ కలిగిన నేను భగవంతుని గూర్చి ప్రపత్తిని చేయుచున్నాను) "యే చ వేదవిదో విప్రాః యే చాధ్యాత్మ విదో జనాః। తేవదంతి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్॥" (వేదవేత్తలును అధ్యాత్మ జ్ఞానము కలవారును శ్రీకృష్ణుని సనాతన ధర్మమునుగా వక్కాణించు చున్నారు.) దీనిని బట్టి ప్రపత్తి స్వరూపమును విచారించినను, అదియును భగవదేకోపాయతా యాచనా రూపమైనది. కనుక పూర్వోక్త న్యాయము ఇందు విషయమై సమానమే. "భక్తి ప్రపత్తిభ్యాం ప్రీత స్స ఏవ మోక్షోపాయః" (భక్తి ప్రపత్తులచే ప్రీతినొందిన భగవంతుడే మోక్షమునకు ఉపాయము) అని శ్రీ భగవద్భాష్య కారులవారు అనుగ్రహించి యున్నారు. సాధ్యోపాయములైన కర్మయోగాదులు చేతనుని స్వాతంత్ర్యాభి మానముచే అనుష్ఠితములై స్వరూపసిద్ధిని పొందవలసినదిగాన భగవంతునకు అత్యంత పరతంత్రుడైన చేతనుని యొక్క

శేషత్వ పారతంత్ర్య స్వరూప నాశనములై ఉపాయము లగుచున్నవి.

"ఉపాయాపాయ సంయోగే నిష్ఠయా హీయతేఽనయా। అపాయ సంప్లవే సద్యః ప్రాయశ్చిత్తం సమాచరేత్। ప్రాయశ్చిత్తిరియం సాత్ర యత్పున శ్శరణం వ్రజేత్। ఉపాయా ముపాయత్వ స్వీకారే ప్యేతదే వహి" యీ శ్లోకములు, భగవదేకో పాయుతా ధ్యవసాయ నిష్ఠుడైన ఉత్త మాధికారికి రజస్తమో గుణాభిభవముచేత మనఃకాలుష్యము కలిగి ఉపా యాంతర ప్రపత్తి సంప్రాప్తమైనప్పుడు పూర్వనిష్ఠ లోపించునుగాన నిష్ఠా నాశకరములగు ఉపాయాంతరములు అపాయములని బోధించుచున్నవి.

ఉపాయాంతరములు అపాయము లగుటయేకాక పూర్వోక్తాధికారికి భయజనకములు, శోకజనకములు, సురాబిందు సంయుక్త సువర్ణ పాత్ర గత గంగాది పుణ్యతీర్థమువలె అత్యంత నిషిద్ధములు, రత్న వరాటకాది న్యాయముగా అపరిచ్ఛిన్న భగవదను భవరూపమైన మహాఫలమునకు విసదృశములు. చేతనేశ్వరోభయ స్వరూపా వద్యకరములు. ఇట్టి దూ షణ దూషితమైన సాధ్యోపాయములను సవాసనగా విడిచి సిద్ధోపాయమైన శ్రియఃపతియొక్క చరణారవింద యుగళమును ఆశ్రయించుటయే తచ్ఛేష భూతుడును, తదేక పరతంత్రుడును అయిన చేతనునికి స్వరూపోజ్జీవన కరమును, స్వరూపాను రూపమును అయిన కర్తవ్యాంశము. ఈ భగవ చ్ఛరణార విందయుగళా శ్రయణమే ప్రపత్తి యనబడును. ఈ ప్రపత్తి అంగప్రపత్తి యనియు, అంగి ప్రపత్తియనియు ఇటు తెఱుగులు. ఈ రెం డును గీతావచన సిద్ధములే. మామేవ యే ప్రపద్యంతే। తమేవ శరణం గచ్ఛ। తమేవ చాద్యం పురుషం ప్రపద్యే। యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ।" ఇత్యాదుల యందు అంగ ప్రపత్తిని, శాస్త్రాంతమందు అంగి ప్రపత్తిని విధించియున్నాడు. కర్మ యోగాదులయొక్క అనుష్ఠానా విచ్ఛే దక సంపాదకమైన భగవచ్ఛరణ శరణ వరణము అంగ ప్రపత్తి యన బడును. ఉపాయాంతరముల యందు స్వరూప విరుద్ధత్వాది జ్ఞానము కలిగి తత్పరిత్యాగ పూర్వకముగా చేయబడెడు భగవ దేకోపాయతా ధ్యవ సాయ రూపమైన భగవచ్ఛరణ వరణము అంగి ప్రపత్తి యనబడును.

వరణమనగా స్వీకారము. భగవదేకోపాయతా స్వీకారరూపమైన ప్రపత్తిని ఉపాయమని వ్యవహరించుట అన్వయ వ్యతిరేకములచే ఉపాయత్వ భ్రమాస్పదమనియే గ్రహింపవలయును.

ప్రపత్తి స్వరూపమును విచారించగా ఇది చేతన స్వరూపానురూపమై, భగవంతుని రక్షణా ప్రతిషేధ ద్యోతకమై, రాగ ప్రాప్తమైన మానసిక వృత్తివిశేషమని పూర్వాచార్యులు నిశ్చయించి యున్నారు. ఇట్టి భగవదేకోపాయతా ధ్యవసాయ పూర్వకముగా తచ్చరణారవింద శరణ వరణ రూప స్వీకార నిష్ఠులైనవారు సిద్ధోపాయ నిష్ఠులన బడుదురు. ఈ సిద్ధోపాయ నిష్ఠులు భగవంతునికి తనస్వరూప రూపములతోపాటు అత్యంతాభిమతులై సవిగ్రహముగా భగవంతుని శిరసావాహ్యులై యుందురు. వారి సంశ్లేషము భగవంతునకు లక్ష్మీస్తన పరిరంభణాదులకంటె అత్యంతము ఆనందావహమై యుండును. ఇట్టి మహాప్రభావ సంపన్నులైన మహాపురుష శిఖామణులు తమరు ఉజ్జీవించుటయేగాక తమ సంబంధి, సంబంధులను కూడ తరింప చేయుదురు. వారి సంచారముచే భూమి యంతయు అతి పవిత్రతను పొందును. వారి కటాక్ష విశేషముచే బాల మూక పంగు జడ అంధాదులును ఉత్తీర్ణులగుదురు. వారి అవతారము భగవదవతారమువలె పామరజన శ్రేయః ప్రాపకమై సజ్జనానందకర మైనందున వారు సకలదేవతా వంద్యులై యమ కింకర భయంకరులై సంసార మహాకూపార నిస్తరణ తరణి భూతులై సర్వజన సంకీర్త్యమాన మహా యశస్సంపన్నులై సర్వజగమునకు ఆచార్యులై యుందురు. ఇట్టి వీరివైభవము పరమ కారుణికులును సర్వజ్ఞులును అయిన లోకాచార్య గురు శిఖామణిచే సాంగాఖిల ద్రవిడ సంస్కృత రూప వేదసారార్థ సంగ్రహకమైన శ్రీవచన భూషణ దివ్య రహస్యమందు సప్రమాణముగా విశదీకరింపబడి యున్నది. కావున ఉజ్జీవనాపేక్షగల వారందఱును శ్రీవచన భూషణోక్త రహస్యార్థోపదేశమునంది సిద్ధోపాయనిష్ఠులై తాము ఉజ్జీవించి అన్యులును ఉజ్జీవింప చేయుదురుగాక!

ద్రావిడ ప్రబంధ ముఖ్యత్వ నిరూపణము

శ్రీనిధిం శ్రీ శఠార్యాది మునీన్నత్వా గురూత్తమాన్।
ద్రావిడామ్నాయ ముఖ్యత్వ ముపన్యస్యామి సాంప్రతం॥

ఇది వరలో అతీంద్రియార్ధ నిరూపణమందు శ్రుతి స్మృతి ఇతిహాస పురాణ శ్రీ పాంచరాత్రములు ప్రమాణములని వ్యాసములు వ్రాసి యున్నాము. ఆ ప్రమాణార్ధములను పరిశీలించగా ద్విజులైన వారికి సంస్కృత వేదాధ్యయనము ముఖ్యమైనట్లు వైష్ణవత్వమును అపేక్షించు వారికి ద్రావిడ వేదాధ్యయనము ముఖ్యమని తెలియు చున్నందున ఈ విషయమును వెల్లడి చేయుటకై భాగవతాజ్ఞానుసారముగ ఈ వ్యాసమును వ్రాయుచున్నాను.

యో నధీత్య ద్విజో వేదమన్యత్ర కురుతే శ్రమం।
సజీవన్నేవ శూద్రత్వ మాశుగచ్ఛతి సాన్వయః॥

అను ప్రమాణముచేత వేదాధ్యయనము చేయని ద్విజునకు ఆజన్మయందే శూద్రత్వ ప్రాప్తిన్ని "అధీతమపి యో వేదం విముంచతి నరాధమః। భ్రూణహా సతు విజ్ఞేయో నరకం చాధిగచ్ఛతి" అనే ప్రమాణముచే వేదాధ్యయనము చేసి మరచినవానికి భ్రూణహత్యా దోషమున్ను, నరకప్రాప్తిన్ని

యస్య వేదశ్చ వేదీచ విచ్ఛిద్యే తే త్రిపూరుషం।
సవై దుర్బ్రాహ్మణో జ్ఞేయ స్సర్వకర్మ బహిష్కృతః॥

అనే ప్రమాణముచేత వేదాధ్యయనమున్ను యజ్ఞానుష్ఠానమున్ను, త్రిపూరుషముగా లేనివాడు దుర్బ్రాహ్మణుడై సర్వవిధ కర్మానర్హుడనిన్ని చెప్పి యున్నట్టు,

స్వశాఖా ద్రావిడామ్నాయౌ విచ్ఛిద్యేతే త్రిపూరుషం।
సవై దుర్బ్రాహ్మణో జ్ఞేయః" అనే ప్రమాణముచ్చేత ద్రావిడ వేదాధ్యయనము లేనివానికి స్వశాఖాధ్యయనము లేనివానికి వలె బ్రాహ్మణ్యము లేదు అనిన్ని "అధ్యేతవ్యం ద్విజ శ్రేష్ఠై ర్వేద రూపమిదం కృతం"

అనే ప్రమాణము చేత ద్విజులైన వారికి ద్రావిడ వేదాధ్యయనము అవశ్య కర్తవ్యమనిన్నీ, "అరియక్కొత్త వల్లార్ వైష్ణవరాళ్ కడల్ ఞాల త్తుళ్ళే" అనే శ్రీ పరాంకుశ శ్రీసూక్తి ప్రమాణము వల్ల ద్రావిడ వేదాధ్య యనము చేసినవారికి వైష్ణవత్వమున్ను చెప్పి ఉన్నది.

వేదమనగా చంద్ర చాంద్ర పాణిన్యాది వ్యాకరణ సంస్కృత భాషామయ శబ్దరాశిగాని ద్రావిడభాషా రూప శబ్దరాశి వేదము కాదనిన్నీ ద్రావిడభాష ఆంధ్ర భాషాదులవలె తద్దేశ మాత్రావధిగా కల్పితమగుట వల్ల అర్వాచీనమనిన్నీ కొందరు వాదింతురు అట్లు చెప్పుట యుక్తము కాదు. అథర్వణ ఖిలకాండములో చేరి చతుర్ముఖ యాజ్ఞవల్క్య సంవాద రూపమైన ద్రావిడ బ్రహ్మోపనిషత్తు ద్రావిడ వేద సద్భావ మందున్ను తన్నిత్యత్వమందున్ను తత్పఠనము చేసినవారికి వైష్ణవత్వసిద్ధి యందును ప్రమాణమై ఉండుటేగాక ప్రస్తుతకాలములో పాఠ ప్రవచన ములలో ఉన్న యజుర్వేదారణ్యకములో "నమో వాచే యాచోదితా యా చానుదితా తస్యైవాచే నమో నమో వాచే" అనే వాక్యమున్ను ద్రావిడవేద సద్భావమందు ప్రమాణమని వైదికోత్తములు నిర్ణయించినారు. ఈ శ్రుతి యొక్క భాష్యములో "లుదితా! వ్యవహృతా! అనుదితా! వ్యవహరిష్య మాణా;" అని అర్థము వ్రాసినందున సృష్ట్యాదియందు చతుర్ముఖాది పరంపరగా వ్యవహరించబడిన సంస్కృతవాక్కు అనిన్నీ, కల్యాదియందు శ్రీపరాంకుశాది పరంపరగా వ్యవహరింప బోవునది ద్రావిడ వాక్కు అనిన్నీ, అందులకు తాత్పర్యము గ్రహించ తగియున్నది.

ఈ మంత్రములో "వాచే" వేదరూపమైన వాక్కు కొరకు అని అర్థము. "వాచా విరూప నిత్యయా అనాది నిధనా హ్యేషా వాగుత్సృష్టా స్వాయంభువా" అనే శ్రుతి స్మృతులలో "వాక్" అనే శబ్దము వేదవాక్కును చెప్పును, అని వ్యాఖ్యానము చేయబడినది. ఈ ద్రావిడ వేదము పర బ్రహ్మమైన శ్రియఃపతియైన నారాయణుని యొక్క స్వరూప రూప గుణ విభూతులను విస్తారముగా బోధించుట వల్ల వేదోత్తర భాగములై పరబ్రహ్మ స్వరూప రూప గుణ విభూతి ప్రతిపాదకములైన ఉపనిషత్తు

లకు ఉపబృంహణములైన పురాణములయందు ద్రావిడవేద ప్రభావాదు లను విశేషముగా మహర్షులు తెలియ పరచియున్నారు.

బ్రహ్మాండ, బ్రహ్మకైవర్త, భవిష్య, పాద్మాదులయందు ద్రావి డవేద ప్రవర్తకులైన శ్రీశఠారి మునీంద్రులవారి అవతారాది వైభవమున్ను తదందగోపాంగ ప్రవర్తకులైన శ్రీపరకాలాది మునీంద్రుల అవతారాది ప్రకారమున్ను సవిస్తరముగా ప్రతిపాదించియున్నారు. ఆ ప్రమాణముల ను ముందు తెలుపగలము. ఆచార ప్రతిపాదన ప్రధానమైన వేద పూర్వ భాగోప బృంహణములైన మన్వాది స్మృతులయందు ద్రావిడవేద ప్రస్తావనము చేయవలసిన అవసరము లేదు. అయినను విశిష్ట వైష్ణవా చార బోధకమైన శ్రీపరాశర శ్రీహరితాది స్మృతులయందు భగవదారాధన ప్రకరణమందు వేదాంతములకు ఉపనిషత్ అనే శబ్దమువలె ద్రావిడ వేదమునకు అసాధారణ వాచకమైన ప్రబంధ శబ్దముచేత ద్రావిడవేద ప్రస్తావనము చేయబడియున్నది. శ్రీపరాశరస్మృతి ఉత్తరఖండమందు సప్తమాధ్యాయములో డోలోత్సవ ప్రకరణములో "నిత్యం సాయాహ్న సమయే డోలాయాం పూజయేద్ధరిం" అని ఆరంభించి "వేదైశ్చతుర్భిః ప్రథమ మంగైశ్చ తదనంతరం కరైశ్చ బ్రాహ్మణ స్పత్యైః పురాణై ర్వైష్ణవై శ్శుభైః । ప్రబంధ కల్పైర్గాయన్ వా శనై ర్దోలాంచ డోలయేత్॥" అనిన్ని "ఋగ్గానై స్సామగానైశ్చ గీతపాఠైః ప్రబంధకైః । పుణ్యైర్మనో హర స్తోత్రైః డోలాపూజాం సమాచరేత్॥" అనిన్ని వృద్ధహరీత స్మృతి పంచ మాధ్యాయమందు "సాయాహ్నే సమనుప్రాప్తే డోలాయామర్చయే ద్ధరిం" అని ప్రారంభించి, "తస్యాం నివేశ్య డోలాయాం వాసుదేవం శ్రియఃపతిం । ఉపచారై రర్చయిత్వా శనైర్దోలాం చ డోలయేత్॥ వేదాద్యైః బ్రాహ్మణ స్పత్యైః సూక్తైద రంగైర్ద్విజోత్తమః । సామగానైః ప్రబంధైశ్చ గాయన్ కృష్ణం జగద్గురుం॥ సువాసిన్యా డోలయిన్యా డోలయిత్వా వైష్ణవాన్ పూజ యేత్తతః" ఈ గ్రంథములోనే సప్తమాధ్యాయమందు "అథడోలాం శుభా కారాం బధ్వాస్యాం సమలం కృతాం" అని ఆరంభించి "సూక్తైశ్చ బ్రాహ్మ ణ స్పత్యైః సామగానైః ప్రబంధకైః నామభిః కీర్తయన్ దేవం మందం

డోలాం ప్రచాలయేత్" అనిన్నీ చెప్పియున్నది.

ఈ వచనములలో ప్రబంధ శబ్దము దివ్య ప్రబంధములని శిష్టులచేత వ్యవహరింపబడు ద్రావిడ వేదమునే చెప్పును. ఇదిగాక ప్రబంధ శబ్దమునకు ద్రావిడవేద వాచకత్వము పురాణ సిద్ధముగానున్ను ఉన్నది. బ్రహ్మ కైవర్త పురాణ క్షేత్రకాండలో మంగళాద్రి క్షేత్ర మాహాత్మ్యఘట్టము 29వ అధ్యాయములో

శ్లో॥ తేషా ముద్గీయమానాం తాం ద్రావిడ బ్రహ్మ సంహితాం।
వృత్త గద్యాత్మికాం రమ్యాం చతుర్వేద మయీం శుభామ్॥
మునే ద్రావిడ దేశేషు పుణ్యక్షేత్ర యుతేషుచ।
మత్సన్నిధౌ ప్రతిదినం పఠంతి ప్రతివత్సరం॥
ప్రబంధ పఠనం యత్ర తత్ర తత్రాలయే మమ।
ఉజ్జీవయంతి తీర్థం చ ప్రసాదం వైష్ణవోత్తమాః॥

అనే ప్రమాణము వలన ద్రావిడ వేదములు సంస్కృత వేదములవలె నిత్యాను పూర్వి కలవని ప్రతికల్యాది యందు ఆవిర్భవించునని పురాణ సిద్ధము. మార్కండేయ పురాణోత్తర ఖండమందు,

శ్లో॥ సంస్కృత శ్రుతయో యద్వత్ ద్రావిడ శ్రుతయస్తథా।
నిత్యాస్తద్వత్ ప్రణీయంతే మునిభిస్తు కలౌ కలౌ॥
వేదాశ్చ వేదగాథాశ్చ నిత్యాద్రావిడ సమ్మతాః।
కలౌ కలౌ ప్రణీయంతే కృపయా జ్ఞానయోగిభిః
ద్వాపరాంతే యథావ్యాసో వేదవిద్యాం ప్రణేష్యతి।
తద్వన్నిత్యాత్మ భూగాథాః ప్రణేష్యతి॥ అని చెప్పి యున్నందున

సంస్కృత వేదములవలె ద్రావిడ వేదములున్ను నిత్యములు. ఇవి ప్రతి కలియుగమునందు పరాంకుశ మునీంద్రులచేత ప్రణయనం చేయబడును. ద్రావిడరూపములైన వేదములున్ను నిత్యములు. ప్రతి కలియందు లోకోజ్జీవనేచ్ఛ చేత జ్ఞానప్రధానులైన మునులచేత ప్రకాశింప చేయబడుచున్నవి. ద్వాపరాంతమందు వ్యాసమహర్షి వేద విభాగం చేసి

నట్టు భగవన్నిర్హేతుక కటాక్షలబ్ధ దివ్యజ్ఞానము కలవారగుట వల్ల మహా భాగ్యశాలియైన శ్రీశఠకోప మునీంద్రుల వారు ద్రావిడ వేదములను ప్రకాశింప చేయుగలరు.

ద్రావిడ బ్రహ్మోపనిషత్సిద్ధముతే గాక సంస్కృత వేదమునకువలె ద్రావిడ వేదమునకును ఉపక్రమోత్సర్జనములు పురాణ సిద్ధములు. తైష్యాం సూర్యర్క్షే ద్రావిడీ మధీయీత। ఉర్జేహ్యగ్న్యర్క్షే హ్యుత్సర్జనం। గీర్వాణమయ వేదేస్య తైష్య శ్రావణ పర్వయోః। యథాప్రోక్తా మహారాజ సముత్సర్జన సంగ్రహౌ। ద్రావిడ శ్రుతి బృందస్య కార్తికీ మార్గశీర్షయోః। పర్వమద్దినయోరేవ సముత్సర్జ న సంగ్రహౌ। వృశ్చికే మాసి పూర్ణాయాం దీపారోపణ మాచరేత్। తత్రైవ శఠకోపాది సూక్తీనాం శాంతి మాచరేత్।" ఇత్యాదులు ఇందుకు ప్రమాణములు.

సంస్కృత వేదము ఋక్కు, యజస్సు సామము, అధర్వాణము అని నాలుగు విధములై, ఆరు అంగములతో, ఎనిమిది ఉపాంగములతో కూడియున్నట్లు శ్రీశఠారి మునీంద్ర ప్రణీతమైన ద్రావిడ వేదమున్ను ఋగ్వేద స్థానీయమైన తిరువిరుత్తమనిన్నీ, యజుర్వేద స్థానీయమైన తిరువాశరియమనిన్నీ, అధర్వణ వేద స్థానీయమైన పెరియతిరువందాది అనిన్నీ సామవేద స్థానీయమైన తిరువాయ్‌మొళి అనిన్నీ నాలుగు విధములు. పరకాలముని ప్రణీత షట్ప్రబంధ రూప షడంగ సహితముగాను, కాసార భూత మహదాహ్వాయ భట్టనాధ శ్రీభక్తిసార కులశేఖర యోగివాహ భక్తాంఘ్రిరేణు నామకులైన అష్టమునీంద్రులచేత ప్రణీతములయిన ప్రబంధములే అష్టోపాంగ సహితములై యున్నవి.

ఈ ద్రావిడవేద ప్రవేతలైన శ్రీ పరాంకుశ మునీంద్రుల వారి అవతారమున్ను తదంగో పాంగ ప్రకాశకులైన శ్రీ పరకాలాది మునీంద్రావతారమున్ను "ఊళితోరూళి యులకుక్కు నీర్కొణ్డు తోళియురుం యాముం పోల్" అనె శ్రీ పరాంకుశ చరమ ప్రబన్ధ ద్వితీయశతక ప్రధమదశక పంచమ గాధవల్ల సూచితము. ఈసూక్తియొక్క షట్త్రింశత్సహస్ర భాష్య టీకయందు ఈ అర్ధము స్పష్టము: నర నారాయణ సంవాదరూపమైన భార్గవ పురాణోత్తర ఖండమందు పరాంకుశాది దివ్యసూక్తుల యొక్క అవతారాది

వైభవము సుస్పష్టముగా ఉన్నది.

సంస్కృత వేదముయొక్క నిత్యత్వము, సకలదేవతా ప్రతి హేతుత్వము మొదలగు విశేషములు వేదవాక్యములచేత స్మృతి వచనములచేత సిద్ధమయినట్లుగా ద్రావిడవేద నిత్యత్వము మొదలగు విశేషములు ద్రావిడవేద వాక్యముల చేతను భగవత్ప్రణీతమైన శ్రీ పాంచరాత్ర సంహితావచనముల చేతను ప్రసిద్ధముగా ఉన్నది. శ్రు॥ వాచా విరూప నిత్యయా, ఆరణ్యకం యస్తిత్యాజ సఖివిదగ్ం సఖాయం న తస్య వాచ్యపి భాగో అస్తి। యదీగ్ం శృణోత్యలకగ్ం శృణోత్సలకగ్ం శృణోతి నహి ప్రవేద సుకృతస్య పంథాం ఇతి తస్మాత్ స్వాధ్యాయోఽధ్యేతవ్యః" ఈ శ్రుతి యొక్క అర్థము యీ ఉపన్యాసాంతమందు వివరింపబడును. "శ్రు॥ యావతీర్వై దేవతా స్తాస్సర్వా వేదవిది బ్రాహ్మణే వసంతి తస్మాత్ బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివేదివే నమస్కుర్యాత్ నాశ్లీలం కీర్తయే దేవతా వివదేవతాః ప్రీణాతి" సమస్త దేవతలు వేదవేత్తయైన బ్రాహ్మణుని అధిష్టించి యుందురు. కనుక వేదవేత్తలైన బ్రాహ్మణుల కొరకు సర్వకాలము ప్రణామాదికమును చేయవలసినది. అట్టివారికి అప్రియమును చెప్పకూడదు. ఇట్టి వాడు దేవతా ప్రీతికరుడై యుండును. "యం యం క్రతు మధీతే తేన తేనాస్యేష్టం భగవత్యగ్నే ర్వాయో రాదిత్యస్య ప్రాయుజ్యం గచ్ఛతీత్యాది వేదమేవ జపేన్నిత్యం వేదఖిలో ధర్మమూలం" "శ్రుతి స్మృహిహి విప్రాణాం చక్షుషీ ద్వేవినిర్మితే ఇత్యాది ప్రమాణములవలె "ముందైయాయిరం అళవిల్లా వాయిరం ఒన్నియొన్నియులకం పడైత్తాన్ కవి" అని శ్రీశఠకోపముని చరమ ప్రబంధమునందున్ను, "నిత్యాస్తద్వత్ ప్రణీయంతే నిత్యాత్మ భూగాథాః" ఇత్యాది పురాణ వచనముల యందున్ను, ద్రావిడ వేద నిత్యత్వాదికము" చెప్పియున్నారు. సంస్కృత వేదం దేవభోగ్యమైనట్లు ద్రావిడ వేదము "యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః" అని నిత్యదేవులుగా ప్రసిద్ధులైన అనంత గరుడ విష్వక్సేనాది సూరి వర్గమునకున్ను భగవంతునికిన్ని మిక్కిలి భోగ్యము. "తొణ్డర్క్కముతుణ్ణ చ్చొల్ మాలైకళ్ శొ

న్నేన్" భగవద్భక్తులకు అమృతపానతుల్యముగా అనుభవించుటకై సూక్తి మాలలను విన్నవించితిని. "పణ్ణార్ పాడలిన్ కవిగళ్ యానాయ్ తన్నై త్తాన్ పాడి। తెన్నావెన్ను మెన్నమ్మాన్ తిరుమాలిరుం శోలై యానే।" సుస్వర పరిపూర్ణమై గానరూపమైన ప్రబంధములను నన్ను అధిష్ఠానం చేసి తానే తనను పాడి గానామృతపాన సంతుష్టుడై దానినే ఆలాపనచేస్తూ శ్రీ మద్వనాద్రియందు నివసించినాడు.

ఈ వచనములు ఈ విషయములో ప్రమాణములు.

సంస్కృత వేదము సృష్ట్యాదియందు కారణ జలమందు శేష పర్యంక శయనుడై "సోకామయత బహుస్యాం ప్రజాయేయేతి" అనే శ్రుతి ప్రకారముగా సృష్టి సంకల్పమును జేసిన శ్రియఃపతి నారాయణుని యొక్క శ్రీనాభీ కమలమునందు "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై," "యన్నాభి పద్మా దభవన్మహాత్మా ప్రజాపతి ర్విశ్వసృడ్విశ్వ రూపః, యత్తత్పద్మ మభూత్పూర్వం తత్ర బ్రహ్మ వ్యజాయత। బ్రహ్మణశ్చాపి సంభూత శ్శివ ఇత్యవధార్యతాం। పద్మే దివ్యేర్క సంకాశే నాభ్యాముత్పాద్య మామపి। ప్రాజాపత్యం త్వయాకర్మ సర్వం మయి నివేశితుం" ఇత్యాది ప్రమాణరీతిని ఉత్పన్నుడైన కర్మసృష్టికి నిర్వాహకుడైన చతుర్ముఖ బ్రహ్మకొఱకు భగవంతుని చేత సుప్తప్రబద్ధ న్యాయముగా తన నిశ్వాస రూపముగా బయలు పరచి, ఉపదేశింపబడి చతుర్ముఖ బ్రహ్మచేత జ్యేష్ఠపుత్రుడైన రుద్రుడు మొదలగు వారికి ఉపదేశింపబడి, ఆ పరంపర ఇప్పటివఱకున్ను ప్రచారములోనున్నట్లు ద్రవిడవేదమున్ను సకల చేతనోజ్జీవన కాముడైన శ్రీమన్నారాయణుని యాదృచ్ఛిక ప్రాసంగాను షంగిక సుకృత నిరపేక్షముగా కేవలము నిర్హేతుకముగా ప్రసరింప చేయుబడిన భవ్య కటాక్ష పాత్రులుగా జన్మ సిద్ధ నైచ్యము కలిగిన ఉత్కృష్ట వర్గమున భగవంతుని చేత అవతరింప చేయబడి ఇట్టి కటాక్ష ప్రభావముచేత సిద్ధించిన పరావరతత్వయాథాత్మ్య జ్ఞానము కలిగి "జ్ఞానీత్వా త్మైవమే మతం" ఇత్యాది ప్రమాణ రీతిని భగవంతుని అత్యంత ప్రియతములైన కారుణ్య సృష్టికి నిర్వాహకులైన

శ్రీ శఠకోపసూరియొక్క జిహ్వాగ్ర సింహాసనారూఢులైన శ్రియఃపతియొక్క ప్రేరణ చేత భగవత్స్వరూప రూపగుణ విభూత్యనుభవ ప్రవాహ పరీవాహ రూపముగా శ్రీ వైష్ణవానుభవార్థమై శ్రీ శఠారి ముఖారవింద కుహరము వలన బయలువెడలి శ్రీ శఠారి మునిచేత స్వశిష్యులైన శ్రీమన్నాథ మునులకు ఉపదేశింపబడి తచ్ఛిష్య పరంపరచేత నేటివరకు ప్రచారణలో ఉన్నది. ఇందుకు శ్రీ శఠారిసూక్తియే ప్రమాణము, "అముదల్వా నివనెన్ను తత్తే యెన్నాముతల్ వందుపుకొందు నల్లిన్కవి తూముదల్ పత్తర్క్కున్త్తా తన్నైచ్చొన్న । యెన్వాయ్ ముదలప్పనై యెన్నుమరప్పనో"

వ్యాస వాల్మీకాదులవల్ల భారత రామాయణాదులను ప్రకాశింప జేసినట్లు నావల్ల భక్తాను భావ్యములైన ప్రబంధములను ప్రకాశింప చేయ తలచి నా జిహ్వాగ్రమందు ప్రవేశించియుండి పరిశుద్ధ జ్ఞాన సంపన్నులైన భక్తాగ్రేసరులు అనుభవించునట్లు తానే తనయొక్క స్తుతిరూపములైన ప్రబంధములను చెప్పి నాయొక్క వాక్ప్రవృత్తికి హేతువైన ఉపకారకుడైన వానిని నేను ఏ విధముగా మరతును. ఇట్టి అవతార వైభవము కలిగినది ద్రావిడ వేదము. ఈ ద్రావిడవేద ప్రకాశకులైన శ్రీ శఠారి మహర్షియొక్క వైభవము వాచామ గోచరము "కిమప్యత్రాభిజాయంతే యోగిన స్సర్వజన్మసు । ప్రత్యక్షతాత్మ నాథానాం నైషాం చిత్యం కులాదికం । ద్రవిడోపనిషద్ద్రష్టు రస్యయాథాత్మ్య ముత్తమం । సమ్యక్ శ్రుతవతాం నాస్తి శంకనీయ ఉపప్లవః । ఏకాంతీ వ్యపదేష్టవ్యోనైవ గ్రామ కులాదిభిః। విష్ణునా వ్యపదేష్టవ్య స్తస్య సర్వంసఏవవా॥" భగవత్కటాక్ష పాత్రులైన మహాయోగులు సర్వ జన్మలయందున్ను అవతరించగలరు, భగవత్సాక్షాత్కార సంపన్నులైన వారియొక్క కుల గోత్రాదికము విచారించ దగినదికాదు. ద్రవిడోపనిషత్తును సాక్షాత్కరించిన ఈ శఠగోప మహర్షియొక్క లోకోత్తరమైన ప్రభావమును సప్రమాణముగా వినినవారికి అందు విషయమై సంశయ విపర్యయములుండవు. శ్రియఃపతియైన సర్వేశ్వరుడే ఉపాయోపేయములను నిశ్చయజ్ఞానము కలవాడు. గ్రామ కులాదులచేత వ్యవహరించ తగదు. ఇట్టి మహానుభావునికి ధారక పోషకభోగ్యములు సర్వేశ్వరుడే

గనుక అట్టివానిని విష్ణుసంబంధముచేత వైష్ణవుడనే వ్యవహరింపవలెను, ఇత్యాది ప్రమాణములు బహువిధముగా నున్నవి.

మరియు సంస్కృత వేదమునకు మూలమైన దేవభాషను ఇంద్ర చంద్ర పాణిన్యాదులు స్వ స్వ వ్యాకరణములచేత సంస్కరిచినట్లు నిత్య దేవులైన నిత్య సూరులచేత వ్యవహరింపబడుచు దివ్య ప్రబంధమూలమైన ద్రావిడభాషను అయోనిజులైన కుంభ సంభవ మహర్షి వ్యాకరణ నిర్మాణ ముచేత సంస్కరించియున్నారు.

ఇందుకు ప్రమాణం మార్కండేయ పురాణం "అగస్త్యో భగవాన్ సాక్షాత్తస్య వ్యాకరణం వ్యధాత్। పాణినీయానుసారేణ మలయాచల సంశ్రయః॥ చంద్ర శాస్త్రానుసారేణ వృత్తానామపి లక్షణం ఉక్తామన్యై స్తథా చార్యైః ద్రావిడస్య తధామునే సంస్కృతస్య యదాసంతి ద్రావి డస్యాపి భూతలే" ఇత్యాదికము.

సంస్కృత ద్రావిడేతరములైన ఆంధ్ర కర్ణాటాది భాషాశబ్ద ములకు ఆర్షవ్యాకరణములు లేవు. కనుక ఆ భాషలు దేశవ్యవహారోప యోగిగా నుండునవి గాని తద్భాషామయ గ్రంధములు పుణ్యార్థముగా అనుసంధేయములు కావు. సంస్కృతభాష భువర్లోకము మొదలు సత్య లోక పర్యంతములైన ఊర్ధ్వలోక వాసులైన సిద్ధ గంధర్వ కిన్నర కింపు రుష విద్యాధరాది సామాన్య దేవతలచేతను, వసురుద్రాదిత్య మరుదాది విశేష దేవతలచేతను ఇంద్రాగ్ని యమాది దిక్పాలకులజేతను, బ్రహ్మ రుద్రాది అధిపతులజేతను, అత్ర్యాది మహర్షులజేత సనకాది బ్రహ్మభా వనా నిష్ఠులజేత వ్యవహరింపబడుతూ దేవభాష యని పేరుపొంది యున్నది. "శ్రు॥ నాకస్య పృష్ఠే మాహతో మహీయాన్। తేహ నాకం మహి మాన స్సచంతే। విష్ణోర్యత్పరమం పదం। అధయదతః పరోదివో జ్యోతిర్దీ ప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్త మేషూ త్తమేషు లోకేషు– తదక్షరే పరమే వ్యోమన్॥ వైకుంఠేతు పరలోకే–అత్యర్కానలదీప్తం తత్ స్థానం విష్ణోర్మహాత్మనః॥ ప్రసిద్ధమైన ధ్రువ సూర్యాంతరాళవర్తి స్వర్గలోక మునకు ఊర్ధ్వలోకమందు భగవదారాధన జేసినవారు పురాణ దేవతలై

ప్రాప్యభూతులైన అనంత గరుడాది సూరులకు స్థానమైన నాకశబ్దవాచ్యమైన స్థానవిశేషమును పొందుదురు. కర్మానుష్ఠానసాధ్యమై ద్యుశబ్దవాచ్యమైన స్వర్గలోకముకంటె ఊర్ధ్వ దేశవర్తిగాను వ్యష్టి సమిష్టిరూప సమస్త కార్యకారణ జాతాతీతముగను తనకంటె ఉత్తమలోక రహితమైన వైకుంఠమనే పరలోకమందు భగవంతుని యొక్క నివాసస్థానము అగ్ని సూర్యులను అతిక్రమించిన తేజస్సు కలది. ఇత్యాది ప్రమాణ సిద్ధమైన నిత్యాప్రాకృత శ్రీవైకుంఠ లోకమందు తల్లోకవాసులైన అనంత గరుడ విష్వక్సేన సుదర్శన పాంచజన్య ప్రముఖ నిత్యసిద్ధ దివ్యసూరులచేత భగవత్ కైంకర్యానుష్ఠానాది సకలకార్యములయందు వ్యవహరింప బడునది అగస్త్య వ్యాకరణ సంస్కృతమైన ద్రావిడ భాషయేయని భాషా స్వరూపజ్ఞులచేత నిర్ణయింపబడియున్నది.

కావుననే లోకోజ్జీవన కాముడైన శ్రియఃపతియొక్క నిర్హేతుక కటాక్ష పాత్రులై విష్వక్సేనాది దివ్యసూర్యంశాధిష్ఠితులుగా ద్రావిడదేశమందు అవతరించిన పరాంకుశ పరకాలాది పరమ వైష్ణవాగ్రేసరులు తమయొక్క భగవదనుభవ ప్రవాహమునకు పరీవాహ రూపములైన ప్రబంధములను స్వీయభాషచేతనే బయలు పుచ్చిరి. ఆంధ్ర, కర్ణాటాది దేశస్థులైన భగవద్భక్తులు సస్వదేశభాషలచేత భగవత్కీర్తనాదులను చేసినను ఆ గ్రంథములకు పఠనపూజన పారాయణాదులయందు వినియోగమున్ను, ఆ గ్రంథములకు వేదవేదాంగ శబ్దములచేత పౌరాణిక వ్యవహారమున్ను లేదు.

కాబట్టి సంస్కృత ద్రావిడభాషా శబ్దములే ఆర్షవ్యాకరణ సంస్కృతములై దేవభాషలగుటవల్ల తద్భాషామయములై భగవదనుగ్రహముచేత ఆవిర్భవించిన సంస్కృత ద్రావిడ శబ్దరాశినే వేదమని మహర్షులు స్వప్రబంధముల యందు వ్యవహరించినారు. సంస్కృత వేదముయొక్క అంగోపాంగములు భాష్యవ్యాఖ్యానాదులు సంస్కృత భాషచేతనే మహర్షులచేత రచింపబడినట్లు ద్రావిడవేదముయొక్క అంగోపాంగములు భాష్యవ్యాఖ్యానాదులు ద్రావిడభాషచేతను సంస్కృత మిశ్ర ద్రావిడభాష

చేతను ప్రకాశింప చేయబడినవి. సంస్కృత వేదముయొక్క అంగోపాం గములకు శబ్దానుపూర్వి నిత్యత్వము లేదు. ద్రవిడ వేదముయొక్క అంగో పాంగములకు ద్రవిడవేదమని వ్యవహరింపబడే శ్రీశఠారిసూరి ప్రబంధ మువలె శబ్దానుపూర్వ నిత్యత్వములును వున్నవని వైదిక సంప్రదాయము.

ఇదియునుగాక "అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయ విస్తరః। పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా శ్చతుర్దశ। ఆయుర్వేదో ధనుర్వేదో గాంధార్వశ్చైవ తేత్రయః। అర్థశాస్త్రం చతుర్థంచ విద్యాహ్యష్టా దశైవ తాః॥ వేదములు నాలుగు షడంగములు పూర్వోత్తర మీమాంసలు న్యాయవిస్తరము. ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము, అర్థశాస్త్ర మనే అష్టాదశవిద్యలలో ప్రధానమైన వేదములయొక్క అంగోపాంగాదులు వేదప్రకాశకుడైన చతుర్ముఖ బ్రహ్మయొక్క శారీర మానస పుత్ర పరం పరలో చేరిన ఋషులవల్ల వేదోపకారకములుగా నిర్మింపబడినవి. ద్రవిడ వేదముయొక్క అంగోపాంగములు ద్రవిడవేద సాక్షాత్కర్తయైన శ్రీ శఠారి మునీంద్రులయొక్క దివ్యమంగళ విగ్రహావయవ భూతులైన పరకాలాది దివ్య సూర్యంశ సంభూతులైన దివ్యయోగులచేత అవతరింపజేయబడినది.

ఇందుకు ప్రమాణము "కాసార సంయమి ముఖాః కమలాసహా య భక్తాః ప్రపత్తి పదవీ నియతా మహాంతః। యస్యా భవన్నయవా ఇవ పారతంత్ర్యాత్ తస్మై నమో వకుళ భూషణ దేశికాయ॥ శ్రియఃపతికి భక్తులై ప్రపత్తిమార్గ నిష్ఠులైన పొయ్గై యార్ మొదలగు మహాపురుషులు పారతంత్ర్యమువల్లను ఎవరికి అవయవభూతులై యున్నారో అట్టి వకుళా భరణ దేశికులైన శఠగోపమునికి నమస్సు.

భూతం శిరోహ్రద మహాహ్వాయ మక్షియుగ్మం
భట్టాఖ్యమాస్య మథభార్గవ మస్య కంఠమ్।
బాహూ వదంతి కులశేఖర యోగివాహౌ
దోర్మధ్యనాభి చరణాన్ ఇతరాన్ శఠారేః॥

శ్రీశఠకోప మునీంద్రులకు భూతత్తార్ శిరస్సు, పొయ్కైయార్ పేయార్లు నేత్రద్వయము, పెరియాళ్వార్ ముఖం, తిరుమళిశైయార్

కంఠం, కులశేఖర ప్పెరుమాళ్ తిరుప్పాణర్లు బాహుద్వయము, తిరుమంగై యాళ్లిర్ తొండరడిప్పొడియాళార్ మధురకవులు వక్షోనాభి పాదములనిన్నీ ఈవిధముగా శిష్టాగ్రేసరులు నిరూపించినారు. ఇట్టి అవయవభేద నిరూపణ తాత్పర్యము సంప్రదాయగమ్యము కనుక విశదీకరించలేదు. అంగోపాంగములలో అంగములనగా విశేషముగా ఉపకరించేవి. ఉపాంగములనగా ఏకదేశముచేత ఉపకరించేవి. సంస్కృత వేదమునకు అంగములైన శీక్షావ్యాకరణ నిరుక్తచ్ఛందో జ్యోతిష కల్పసూత్రములలో శీక్ష అనేది వైదిక వర్ణములకు స్వర నిరూపణమును చేయునది. వ్యాకరణమనగా పదపదార్థ నిరూపణమును చేయునది. ఛందస్సనగా యత్యాది ఛందస్సులను నిరూపణ చేయునది నిరుక్తము వేదపదముల విశేషార్థ నిరూవణ చేయునది. జ్యోతిషమనగా వేదోక్తమైన కర్మలయొక్క అనుష్ఠాన కాలమునకు ప్రకాశమైన తిథి వార నక్షత్ర గ్రహసంచారాదులను నిరూపించునది. కల్పమనగా వేదోక్త కర్మల యొక్క అనుష్ఠానరీతిని స్పష్టముగా బోధించునది. ఈవిధముగా విశేషోపకారకములు అయిన పై ఆరున్ను అంగములనబడును. మీమాంసాదులు వేదార్థ విచారణమునకు సహకారి అగుట వలన ఉపాంగములనబడును. ఇదే రీతిని నమ్మాళ్వార్ అనే శ్రీ శఠారిమునిచేత ప్రణీతమైన ద్రావిడ వేదమునకు పరకాలకవి ప్రణీతమైన పెరియ తిరుమొళి, తిరుక్కురుం దాణ్డకం, తిరునెడుం దాణ్డకం. తెరువెళుకూత్తిరుక్కై, శిరియ తిరుమడల్, పెరియ తిరుమడల్ అనే ఆరు ప్రబంధములున్ను అర్థనిర్ణయము జేయడమునకు విశేషోపకారకములై పొయ్‌గైయార్ మొదలగు వారివల్ల ప్రణీతములైన ముదల్ తిరువందాది మొదలగు ప్రబంధములకు తదర్థ స్థాపకములుగా నుండుటజేతను, అంగోపాంగములని పరమ వైదికాగ్రేసరులు నిశ్చయించినారు. ఈ అర్థవిశేషములు ద్రావిడవేద తాత్పర్యాది ప్రకాశానార్థం అవతరింపజేసిన ఆచార్య హృదయమనే రహస్యగ్రంథమందు అళకియ మణవాళ ప్పెరుమాళ్ నాయనార్ అనే ఆచార్యులు విశదముగా అనుగ్రహించినారు.

సంస్కృత వేదాధ్యయమునకు వేదమాతయైన గాయత్రీ

మంత్రోపదేశ యోగ్యతా సంపాదకమైన ఉపనయన సంస్కారార్హత కలిగిన వారికి మాత్రమే అధికార మున్నది.

శ్లో॥ శ్రావణ్యాం ప్రౌష్ఠపద్యాం వా
ఉపాకృత్య యథావిధి ।
యుక్తశ్ఛందాం స్యధీయీత
మాసాన్ విప్రోఽర్థ పంచమాన్ ॥

అనిగదా ప్రమాణము — ఈ విధముగా వేదములవలె అధికృతాధికారము కాకుండా "వేదాశ్చాష్టాక్షరే స్థితాః" అనే ప్రమాణ రీతిని సకల వేదగర్భమై "న స్వర ప్రణవోంగాని నాప్యన్న్య విధయః స్తథా। స్త్రీణాంచ శూద్ర జాతీనాం మంత్ర మంత్రోక్తి రిష్యతే" అనే ప్రమాణ ప్రకారం సర్వ వర్ణాధికారం కలిగిన అష్టాక్షరీ మహామంత్రార్థ ప్రకాశములుగా అవతరించిన ద్రావిడ వేద తదంగోపాంగాధ్యయనము సర్వాధికారమని శ్రీవైష్ణవ సిద్ధాంతము.

"ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే" ఇత్యాది సంస్కృత వేదాంత ప్రతిపాద్యమై భగవత్ప్రసాదకరములైన కర్మ జ్ఞానాది శాస్త్రీయోపాయములలో చేతనస్వరూపానురూపతిచేతను, సుకరత్వము జేతను ముఖ్యోపాయమని నిశ్చయింపబడిన ప్రపత్తియనే ఉపాయము యొక్క అనుష్ఠానమును, సవిస్తరముగా ప్రతిపాదించుచు అష్టాక్షరివలె సర్వవర్ణాధికారం కలిగి మంత్రరత్నమని ద్వయమని శిష్టులచేత వ్యవహరింపబడిన శరణాగతిమంత్రముయొక్క అర్థమును స్పష్టముగా ప్రతిపాదించుటకు అవతరించిన ద్రావిడవేద తదంగోపాంగములైన దివ్య ప్రబంధములు శరణాగతి మంత్ర ప్రతిపాద్యమైన ప్రపత్తి వలెనే సర్వాధికారము కలవి.

శ్లో॥ బ్రహ్మ క్షత్ర విశ శ్శూద్రాః స్త్రియశ్చాంతర జాతయః ।
సర్వ ఏవ ప్రపద్యేరన్ సర్వధాతార మచ్యుతమ్ ॥

శ్లో॥ నజాతి భేదం నకులం న లింగం నైవ చ క్రియాః ।
నదేశ కాలౌ నావస్థాం యోగోహ్యయ మపేక్షతే ॥

అని ఇందుకు ప్రమాణములు.

శ్రీ వచన భూషణ రహస్య వ్యాఖ్యానములలో ఉదహరించబడినది. అంతర జాతులు అనగా అనులోమ జాతులు, ప్రతిలోమజాతులు, సంకీర్ణ జాతులు అని అర్థము. జాతి భేదమనగా వర్ణభేదం, కుల మనగా గోత్రము, అంగమనగా బ్రహ్మచర్యాదికము, క్రియలనగా ఉపనయనాదులు దేశకాలమనగా సర్వ వేదాంత సారభూతమై సర్వాధికారం గలిగిన అష్టాక్షర పంచవింశాక్షర మంత్రార్థ ప్రకాశనార్థముగా జన్మసిద్ధ నైచ్యము కలిగిన ఉత్కృష్ట వర్ణమందు ఆవిర్భవించిన మహా పురుషులవల్ల సకల చేతనోజ్జీవనార్థమై భగవదుచ్చారణానూచ్చారణ రూపముగా అవతరింపజేసిన ద్రావిడ వేద తదంగోపాంగములయొక్క అధ్యయనాధ్యాపనలు సంస్కృత వేదాధ్యయనాధ్యాపనములు బ్రాహ్మణులకు బ్రాహ్మణ్య సంపాదకములుగాను దేహయాత్రావేషముగా ఉన్నట్లు, స్వరూపోజ్జీవనకాములైన సర్వ వర్ణముల వారున్ను స్వరూపోజ్జీవన కరములై ఆత్మయాత్రా వేషములై యుండును గనుక ద్రావిడ వేదమందు భాషాంతరమనేటట్లు అపకర్ష బుద్ధిచేత తదధ్యయనమందు ఉపేక్ష కలిగి స్వరూపోజ్జీవన కరములైన అర్థములను తెలియక స్వరూప భ్రంశమును పొందక పరమ వైదికాగ్రేసరులయిన పూర్వాచార్యుల అనుష్టానమునే విశ్వసించి తదనుష్ఠానరీతిని అనుసరించి సంస్కృతవేదతదంగోపాంగాధ్యయనము దేశకాలాధికార వైషమ్యము చేత శక్తి లేకపోయినను, తదర్థ నిర్ణాయకములై స్వరూపోజ్జీవనార్థమైన విశేషార్థములను తెలియపఱచే ద్రవిడ వేద తదంగాదులను ఆచార్యముఖంగా అధ్యయనంచేసి తదర్థ జ్ఞానమును సంపాదించుకొని భగవద్భాగవతాచార్య కటాక్ష పాత్రులై తత్కైంకర్య నిరతులై దేహహిత పర్యంతం సుఖింతురు గాక!



4 గుర్వాచార్యాది శబ్దార్థ విచారః

శ్లో॥ శ్రీ రామానుజ యోగీంద్రం నత్వా దేశిక సత్తమం ।
గుర్వాచార్య పదార్థోపన్యాస మద్య సమారభే ॥

బ్రాహ్మణులైన వారికి సంస్కృత వేదాధ్యయనము ఆవశ్యకమై అది లేనివారికి బ్రాహ్మణ్యమునకు హాని కలుగునట్లు, శ్రీ వైష్ణవత్వమును అపేక్షించువారికి ద్రావిడ వేదాధ్యయనము అత్యావశ్యకమని, అదిలేనివారికి వైష్ణవత్వహాని నిశ్చయముగా సిద్ధించునని పూర్వ వ్యాసములో సప్రమాణ ముగా వ్రాసియుంటిమి. ఇట్టి అధిక్యము కలిగిన ద్రావిడవేద తదంగో పాంగ ప్రవర్తకులైన శ్రీ శఠకోపాది దివ్య సూరుల యందున్ను తదర్థప్రకా శకులైన నాథ యామున యతివరాది ముముక్షు జనమందున్ను గుర్వాచార్య దేశిక శబ్దములు సంప్రదాయముగా వ్యవహరింపబడుచు శాస్త్రమున్ను ఈ వ్యవహారమునకు తోడుపడి యున్నందున ఈ శబ్దములయొక్క అర్థమును తెలుసుకొని ఈ శబ్దములకు వాచ్యులయిన మహా పురుషుల యందు ప్రీతి గౌరవములు కలిగి వీరియొక్క ప్రదక్షిణ నమస్కారాది సత్కృత్యముల జేత కాలమును గడుపుట శ్రీవైష్ణవులకు అత్యావశ్యకము అయి ఉన్నందు నను ఈ శబ్దములయొక్క అర్థము ఘటపటాది శబ్దములయొక్క అర్థము వలె సులభ గ్రాహ్యము కాదుగనుకనున్ను, పూర్వ పురుషుల దివ్యసూక్తు లను అనుసరించి ఈ శబ్దములయొక్క అర్థజ్ఞాపన విషయముగా ఈవ్యాస మును భాగవతాజ్ఞచేత వ్రాయుచున్నాను. ఇందులో తాత్విక దోషములు గాని లేఖన దోషములుగాని బహుళముగా నుండును. అయినను సర్వజ్ఞు లయినవారు క్షమించి గుణాంశమునే పరిగ్రహించి దాసునియందు పరి పూర్ణ కటాక్షమునే ఉంచుదురుగాక యని ప్రార్థించుచున్నాను.

లోకమందు శిష్ట వ్యవహారములో ఉండే శబ్దములు జాతిప్రవృత్తి నిమిత్తములు, గుణ ప్రవృత్తి నిమిత్తములు, క్రియా ప్రవృత్తినిమిత్తములు సంజ్ఞా ప్రవృత్తి నిమిత్తములు అని చతుర్విధములు. ప్రవృత్తి నిమిత్త మనగా ఏ శబ్దముచేత ఏ వ్యక్తి వ్యవహరించబడునో ఆ వ్యవహారమునకు నిమిత్తమైన ఆ వ్యక్తియందుండే అసాధారణ విశేషణము అని శాస్త్ర సం

ప్రదాయము. ఈ చతుర్విధ శబ్దములలో ఘట పటాది శబ్దములు ఘటత్వ పటత్వాధి జాతులను నిమిత్తముగా జేసి ఘట పటాది వ్యక్తలయందు ప్రవ ర్తింప జేయబడినవి. నీల పీతాది శబ్దములు నీలత్వ పీతత్వాది గుణము లను నిమిత్తముగా చేసి వ్యవహరింపబడేవి. పాచక వాచకాది శబ్దములు పచన వచనాది క్రియలను నిమిత్తముగాచేసి వ్యవహరింపబడేవి. డిత్థ డపిత్థ దేవీదత్త యజ్ఞదత్తాది శబ్దములు కేవల సంజ్ఞా నిమిత్తముగా వ్యవహ రింపబడేవి. ఈ విధముగా శాస్త్రజ్ఞులు నిర్ణయించి ఉన్నారు. గుర్వాచార్యాది శబ్దములు సంజ్ఞా శబ్దములు అయితే సంజ్ఞా శబ్దములలో కొన్ని శబ్దములు ప్రకృతి ప్రత్యయ విభాగమున్ను అవయవార్థ సంబంధమున్ను లేనివి అవి డిత్థ డపిత్థాది శబ్దములు. కొన్ని సంజ్ఞలకు ప్రకృతి ప్రత్యయ విభా గమున్ను తన్మూలకమైన అవయవార్థమున్ను ఉన్నప్పటికిన్ని ఆఅవయవా ర్థము వ్యవహారమునకు ఉపయోగించదు. అట్టి శబ్దములు అశ్వకర్ణ రథంతరాదులు. సంజ్ఞా శబ్దములైనగుర్వాచార్యాది శబ్దములు శ్రియఃపతియైన మహాపురుషునియందు శ్లో॥ ఆపో నారా ఇతిప్రోక్తా । ఆపోవై నరసూనవః । తా యదస్యాయనం పూర్వం। తేన నారాయణ స్మృతః॥ నారశబ్దేన జీవానాం సమూహః ప్రోచ్యతే బుధైః గతిరాలంబనం తస్య తేన నారాయణస్మృతః నారో నరాయణాం సంఘాత స్తస్యాయ మయనం గతిః ఇత్యాది అర్థ నిర్వ చన రీతిని" వీటికి అర్థము అప్ఛబ్దముచేత ఉపలక్షణ చేయబడిన సకల భూతభౌతిక పదార్థములున్ను, శ్లో॥ నరతీతి నరప్రోక్తః పరమాత్మా సనా తనః జహ్నున్నారాయణో నరః అనేమహాభారత వచన ప్రమాణమున నర శబ్ద వాచ్యుడైన పరమాత్మవల్ల జనించినందున నారములనబడును, వాటికి ప్రాప్య ప్రాపకాధార భూతుడయినవాడు నారాయణుడు. నార శబ్దము చేత సకల జీవము చెప్పబడును. ఆ సమయమునకు గతియనగా ప్రాప్య మైనవాడు, ప్రాపకమయినవాడు, ఆధారమైనవాడు అని సంజ్ఞా శబ్దమైన నారాయణ శబ్దము అర్థ నిర్వచన సిద్ధమైన అవయవార్థ పురస్సరముగా ప్రవర్తించినట్టి అజ్ఞానాంధకార నిరోధకత్వము మొదలగు యోగార్థ పుర స్సరమైన సంజ్ఞారూపముగా పూర్వోక్త శ్రీ శఠకోపనాథ యామున యతివరా

ములయందు వ్యవహరింపబడుచున్నది.

ఆ గుర్వాచార్యాది శబ్దములు ఘట కలశాది శబ్దములవలె పర్యాయములుగా ఉండినను నిరుక్తి విశేషములచేత ఈ శబ్దవాచ్యమైన వ్యక్తియందుండే జ్ఞానానుష్ఠాన వైభవమును ప్రకాశింప జేయును. అక్రమము యెట్టిది అనగా సప్రమాణముగా వివరించెద. గురుశబ్దమును "గురుస్త్రీష్పతౌ శ్రేష్ఠే గురౌ పితరి దుర్భరే" అని నిఘంటు వచనముచేత నానార్థ బోధక మయినప్పటికిన్ని, "గుశబ్దస్త్వంధకార స్స్యాత్ రుశబ్దస్తన్నిరోధకః। అంధకార నిరోధిత్వాత్ గురిరిత్యభిధీయతే" అని ఏకాక్షర నిఘంటు సహకారముతో గురు శబ్దార్థమును నిర్వచనం చేసిన శ్రీ పాంచరాత్ర సంహితా వచన ప్రమాణము చేత "అథంతమ ఇవాజ్ఞానం దీపవచ్చేంద్రియోద్భవం। యథా సూర్య స్తథా జ్ఞానం యద్విప్రర్షే వివేకజమ్॥" అనే విష్ణుపురాణ వచనములచేత అంధకార తుల్యముగా చెప్పబడి జ్ఞానానుదయని, విపరీత జ్ఞానమని త్రివిధమయిన అజ్ఞానమును స్వోపదేశానుష్ఠానముచేత నిరసించిన మహా పురుష వ్యక్తియందు ముఖ్యమని సత్సంప్రదాయ సిద్ధము. ఇందుకు దృష్టాంతము భగవచ్ఛబ్దము, బ్రహ్మశబ్దము, నారాయణశబ్దము మొదలయినవి, శ్రీ భాష్యములో ప్రథమ సూత్ర వ్యాఖ్యానమందు బ్రహ్మ శబ్దార్థమును నిరూపణ జేసిన శ్రీ రామానుజ మునీంద్రులు "సర్వత్ర బృహత్వ గుణయోగేన వా బ్రహ్మశబ్దః బృహత్వం చ స్వరూపేణ గుణైశ్చ యత్రానవధికాతిశయం సోస్య ముఖ్యార్థః। సే చ సర్వేశ్వర ఏవ అతో బ్రహ్మశబ్ద స్తత్రైవ ముఖ్య వృత్తః। తస్మా ధన్యత్ర తద్గుణ లేశయోగా దౌపచారికః అనేకార్థ కల్పనా యోగాత్ భగవచ్ఛబ్దవత్" అనే భాష్యము చేత భగవచ్ఛబ్దమును దృష్టాంతముగా చేసుకొని బ్రహ్మశబ్దమును శ్రియః పతి అయిన నారాయణునియందే ముఖ్యవృత్తముగా నిశ్చయించినారు. వేద స్త్వం తపోబ్రహ్మ బ్రహ్మవిప్రః ప్రజాపతిః బ్రహ్మార్పణం బ్రాహ్మహవిః బ్రహ్మగ్నౌ బ్రహ్మణాహుతం" ఇత్యాది సామాన్య విశేషవచనములచేత నానార్థవాచక మయిన బ్రహ్మశబ్దము "బృహతి బృంహయతి తస్మాదుచ్యతే పరంబ్రహ్మ బృహత్వాత్ బృంహణత్వాచ్చ తద్బ్రహ్మే త్యభిధీయతే।

వేదేభూరి ప్రయోగాచ్చ గుణయోగాచ్చ శార్ఙ్గిణే । తస్మిన్నేవ బ్రహ్మ శబ్దో ముఖ్యవృత్తో మహామునే। యస్మిన్ ప్రయుజ్యమానేతు గుణయోగ స్సు పుష్కలః"తత్రైవ ముఖ్యవృత్తో యం మన్యత్ర హ్యుపచారతః" అని శ్రుతప్రకాశకోదాహృత శ్రుతిస్మృతి పురాణ వచనానుసారముగా స్వరూపరూప గుణవిభూతులచే నిరతిశయ బృహత్వ బృంహణత్వముకలిగిన భగవచ్ఛబ్ద వాచ్యుడైన నారాయణునియందే ముఖ్యవృత్తమని భాష్య గ్రంథ తాత్పర్యము.

శ్రీ విష్ణుపురాణమందు శ్రీ పరాశర మహర్షి "సంభర్తేతితథాభర్తా భకారోర్థ ద్వయాన్వితః । నేతాగమయితా స్రష్టా గకారార్థస్తథామునే" వసంతి తత్రభూతాని భూతాత్మ న్యఖిలాత్మని । స చ భూతేష్వశేషేషువకారార్థ స్తథాస్మృతః ॥ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియః । జ్ఞాన వైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా॥ జ్ఞాన శక్తి బలైశ్వర్య వీర్యతేజాంస్యశేషతః । భగవచ్ఛబ్దవాచ్యాని వినాహేయైర్గుణాదిభిః॥ తత్రాపూజ్య పదార్థోక్తి పరిభాషా సమన్వితః। శబ్దోయం నోపచారేణ హ్యన్యత్ర హ్యుపచారతః॥ ఏవమేష మహాన్‌శబ్దో మైత్రేయ భగవానితి । చరమ బ్రహ్మ భూతస్య వాసుదేవస్య నాన్యగః॥ అనే వచనములచేత భగవచ్ఛబ్దముయొక్క అక్షరార్థమును అవయవార్థమును సముదాయార్థమును విశేషముగా నిరూపించి ఇట్టి అర్థపూర్తి ఎవనియందు ఉన్నదో వాడే ఈ భగవచ్ఛబ్దమునకు ముఖ్యవాచ్యుడనిన్నీ. ఈ శబ్దార్థముయొక్క ఏకదేశముతో సంబంధము కలిగిన వ్యక్తియందు ఈ శబ్దము ఔపచారికముగా ప్రయోగించబడుననిన్నీ, సమర్థించియున్నారు.

ఈ భగవచ్ఛబ్దముయొక్క అర్థ బోధన విషయమై "శ్లో॥ ఉత్పత్తిం ప్రళయంచైవ భూతానా మాగతింగతిం। వేత్తి విద్యామవిద్యాంచ సవాచ్యో భగవానితి॥ అని మరియొక నిరుక్తిన్ని పురాణవచన సిద్ధముగా నున్నది. ఇదియునుగాక "భగవానితి శబ్దోఽయం తథా పురుష ఇత్యపి ।నిరుపాధీచ వర్తేతే వాసుదేవే సనాతనే॥" అని భగవచ్ఛబ్దము వాసుదేవునకే ముఖ్యవాచకమనే వచనమున్ను ఆప్త గ్రంథములయందు ఉదహరించబడి ఉన్నది. వాసుదేవ శబ్దమున్ను అనన్యపరమైన నారాయణానువాక ప్రసి

ద్ధమైన విష్ణుగాయత్రియందు చేరిన "అనంతావైభగవన్మంత్రాః దేవోనామ సహస్రవాన్" అని అనంతములుగా చెప్పబడిన భగవన్మంత్రములలో ప్రధానమైన వ్యాపకమంత్రములు మూడింటిలో ఒకటి అయిన ద్వాదశాక్షరికి ప్రధానమైన కలార్చావతారకందమై స్వయంవ్యక్తమూర్తి పూర్ధన్యులైన శ్రీరంగనాధులకు ఆరాధనకు కరణమై, "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః" నారాయణ శబ్దముయొక్క బహువ్రీహి సమాసలభ్యమైన అంతర్బహిర్వ్యాప్తికిన్ని ఇట్టి చేతనా చేతనాంతర్వ్యాప్తివల్లవచ్చిన తద్గత సకల విధ వికారాస్పర్శ రూపదోష రాహిత్యమునున్ను "పరిత్రాణాయ సాధూనాం । జన్మ కర్మ చ మే దివ్యం" అని భగవద్వచనము చేతనున్ను "బ్రహ్మేశ మధ్యగణనా గణనార్క పంక్తా విందానుజత్వ మదితే స్తనయత్వ యోగాత్ ఇక్ష్వాకువంశ యదువంశ జనిశ్చ హంతశ్లాఘ్యా న్యనుపమస్య పరస్య ధామ్నః" అని అభియుక్తుల చేతనున్ను శ్లాఘించబడిన వసుదేవాపత్యత్వమును బోధించేది అగుటవల్ల పరమ పురుష వాచక మనుటకు సందేహము లేదు. "సర్వత్రాసౌ సమస్తంచ వసత్యత్రేతి వై యతః । తత స్సవాసుదేవేతి విద్వద్భిః పరి పఠ్యతే" అని శ్రీ పరాశరమహర్షి నారాయణ శబ్దవాచ్యమయిన వ్యాప్తినే వాసుదేవ శబ్దమునకు ప్రవృత్తి నిమిత్తముగా చెప్పియున్నారు. "సర్వ మత్ర వసతి సర్వత్రాసౌ వసతీతి వాసుః । వాసుశ్చాసౌ దేవశ్చ వాసుదేవః॥" అని వాసుదేవ వ్యుత్పత్తిని పెద్దలు అనుగ్రహించి ఉన్నారు. దేవశబ్దము కాంత్యర్థకమయిన దివుధాతువువల్ల ఉత్పన్నమై దోషాస్పర్శ రూపమయిన కాంతిని ప్రసాదించును.

ఇదిగాక "వసతీతి వాసుదేవః" అని "వసనివాసే" అని నివాసార్థకమైన వసధాతువు మీద ఔణాదికమయిన ఉదేవఞ్ ప్రత్యయం వచ్చి వాసుదేవశబ్దమునిష్పన్నమయినది, అనిపక్షాంతరము. ఇదిన్ని అభియుక్తులు పరిగ్రహించియున్నారు. ఆ పక్షములోనున్ను వాసుదేవశబ్దము నారాయణ శబ్దోక్తమయిన వ్యాప్తికి బోధకమయినందున నారాయణ పదమే ఈ ప్రకారముగా భగవచ్ఛబ్దమును వాసుదేవ శబ్ద సమానార్థకముగా శ్రీపరాశరమహర్షి సాయించినందునను అట్టి భగవచ్ఛబ్ద దృష్టాంతముచేత బ్రహ్మ శబ్దమును

పరమపురుష పరముగా శ్రీ భాష్యకారులస్వామివారు నిశ్చయించినందునను ఈ దృష్టాంతములచేత అనేక వ్యక్తి సామాన్యముగా ప్రయోగింపబడు గురు శబ్దమున్ను నిర్వచన విశేష లబ్దమయిన అర్థముచేత పరిపూర్ణమైన వ్యక్తి విశేషమునే ముఖ్యముగా చెప్పెను. గనుక శ్రీ శఠకోపాద్యవతార పురుషులే గురుశబ్ద ముఖ్యవాచ్యులు, పూర్వోదాహృత పురాణ వచనస్థమయిన భగవచ్ఛబ్దముయొక్క ప్రవృత్తి నిమిత్తముగా చెప్పబడిన సంభరణమనగా "తమః పరేదేవ ఏకీభవతి" అని తనలో లీనమయిన ప్రకృతిని కార్యయోగ్యముగా చేయుట. భరణమనగా సకల పదార్థములకు అంతర్యామిగానుండి నియమించుట. నేతృత్వమనగా రక్షకత్వము. గమయితృత్వమనగా సంహరించుట. స్రష్టృత్వమనగా కరణకళేబర ప్రదానము చేయుట. త్రివిధా జ్ఞానములలో జ్ఞానానుదయమనగా పదార్థ జ్ఞానమే లేకపోవుట, అన్యథా జ్ఞానమనగా పదార్థ ధర్మములను వ్యత్యాసముగా గ్రహించుట, విపరీత జ్ఞానమనగా పదార్థ స్వరూపమును అన్యథా ప్రతిపత్తి చేయుట. ఇట్టి త్రివిధా జ్ఞానమును తమ ఉపదేశము చేతను, స్వానుష్ఠానముచేతను, సూర్యుడు చీకటివలె పునరుదయము లేకుండా నిరసించినందున గురుశబ్ద ముఖ్యవాచ్యుడైన పురుష శ్రేష్ఠునియందు సకలవిధమయిన పూజ్యతా ప్రతిపత్తి చేయతగియుండును అనిన్ని, అది లేనివారికి సకలవిధ శ్రేయోహాని కలుగుననిన్ని ప్రమాణములు పరశ్శతములుగా ఘోషించుచున్నవి. "గురు రేవ పరంబ్రహ్మ గురు రేవ పరాగతిః। గురురేవ పరావిద్యా గురురేవ పరాయణమ్। గురురేవ పరఃకామో గురురేవ పరంధనం॥ యస్మాత్తదుపదేష్టా సౌతస్మాద్గురుతరో గురుః॥ ఐహికాముష్మికం సర్వం గురురష్టాక్షర ప్రదః। ఉపాయోపేయ భావేన తమేవ శరణం వ్రజేత్॥ యేనైవ గురుణా యస్య న్యాసవిద్యా ప్రదీయతే। తస్య వైకుంఠ దుగ్ధాబ్ధి ద్వారకా స్సర్వఏవ సః॥ మంత్రే తద్దేవతాయాంచ తథా మంత్రప్రదేగురౌ। త్రిషుభక్తి స్సదాకార్యా సాహి ప్రథమ సాధనమ్॥ యస్యదేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ। తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః॥

గురుం ప్రకాశ యేద్ధీమాన్ మంత్రం యత్నేన గోపయేత్ అప్రకాశప్రకాశా భ్యాం క్షీయతే సంపదాయుషీ॥ గురోర్యత్ర పరీవాదో నిందావాపి ప్రవర్తతే। కర్ణౌ పిధాయ గంతవ్యం॥ గురుణా యోభి మన్యేత గురుంవా యోభిమన్య తే। తా వుభౌ పరమాం సిద్ధిం నియమాదుప గచ్ఛతః॥" ఇత్యాదులు వేదాంతములో ముండకోప నిషత్తునందు బ్రహ్మ జ్ఞానోపదేష్టను గురు శబ్దముచేత వ్యవహరించియున్నారు.

"తద్విజ్ఞానార్థం సగురు మేవాభిగచ్ఛేత్ సమిత్పాణి శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం" అని బ్రహ్మజ్ఞాన సంపన్నుడే గురుశబ్దవాచ్యుడు అట్టివాడే స్వోపదేశముచేత శిష్యోత్తారకుడు. ఇందుకు ప్రమాణం "జ్ఞానహీనం గురుం ప్రాప్యకుతోమోక్ష మవాప్నుయాత్। భిన్ననావాశ్రిత స్తబ్ధో యథాపారం నగ చ్ఛతి।" ఈ అర్థమునే శ్రీ పెరియ జీయర్ ఉపదేశ రత్నమాలా ప్రబంధ ములో ఆనతిచ్చియున్నారు. "ఞానమనుట్టానమివై నన్నాకవై యుడైయనాన కురువై యడైందక్కాల్ మానిలత్తీర్ తేనార్‌కమల త్తిరుమామకళ్ కొళునన్ తానే వైకుందం తరుం" అని అర్థపంచక జ్ఞానమున్ను తదనురూపమైన అనుష్ఠానమున్ను కలిగిన గురువును ఆశ్రయించినవారికి మరందస్యంది అయిన తామర పుష్పమందు అవతరించిన పెరియపిరాట్టికి వల్లభుడయిన సర్వేశ్వరుడు వానిని స్వీయునిగా ఆదిరించి శ్రీవైకుంఠమును ఇచ్చును, అని, ఈ పాశురమునకు అర్థము. పక్షులకు రెక్కలు రెండు గమన సాధన మయినట్లు జ్ఞానానుష్ఠానములు రెండున్ను ఆవి కలవారికి ముక్తిని ఇవ్వడ మునకున్ను సాధనములని శ్రీ పాంచరాత్ర వచనము."

"ఉభాభ్యామేవ పక్షాభ్యా మాకాశే పక్షిణాం గతిః।
తథైవ జ్ఞాన కర్మభ్యాం ప్రాప్యతే పురుషోత్తమః॥"

"శేర్వారై పక్షి కళాక్కి జ్ఞానకర్మం గళై చిఱకెన్ఱు గురుసబ్రహ్మచారి పుత్ర శిష్య స్థానత్తిలే పేశుం" అనే ఆచార్య హృదయ శ్రీ సూక్తియందు భగవ ద్విషయమందు ఘటకులైన మహాపురుషులయిన వారియొక్క జ్ఞానాను ష్ఠానములు కలవారిని పక్షిశబ్ద వాచ్యులనుగానున్ను సాయించియున్నారు ఇదియునుగాక "శ్లో॥ పక్షీ చ శాఖానిలయః ప్రహృష్టః పునః పునశ్చోత్తమ

సాంత్వవాదీ। సుస్వాగతాం వాచము దీరయానః పునఃపునశ్చోదయతీవ హృష్టః" అని శ్రీరామాయణ సుందరకాండస్థ శ్లోకమందు పక్షి శబ్దమునకు ఆచార్యపరముగా స్వాపదేశార్థమును పూర్వులు అనుగ్రహించి యున్నారు. కనుక స్వపరమోక్ష సాధనమయిన జ్ఞానానుష్ఠాన సంపన్నులైన మహానుభావులే గురుశబ్ద ముఖ్యవాచ్యులనబడుదురు. అట్టి గురుశబ్దమునకు ముఖ్యవాచ్యులైనవారు లోక సంరక్షణార్థముగా అవతరించిన శ్రియఃపతి యొక్క వ్యూహ విభవార్చావతారములవలె అవతార విశేషమని ఆప్తప్రమాణములు తెలియపరచుచున్నవి.

శ్లో॥ సాక్షాన్నారాయణో దేవః కృత్వా మర్త్యమయీం తనుం।
మగ్నానుద్ధరతే లోకాన్ కారుణ్యాత్ శాస్త్రపాణినా
ఆచార్య బ్రహ్మణో మూర్తిః పితామూర్తిః ప్రజాపతేః।
ఆచార్య స్సహరి స్సాక్షాత్ చరరూపీ న సంశయః॥

పెరియ తిరుమొళి॥ పీతకవాడై పిరానాల్ పరమగురు వాకివందు॥ జ్ఞాన సారము 3వ పా॥ తేనోవల త్తిరుమామకళ్ కోత్తత్తానే కురువాగి త్తన్నరుళాల్। మానిడర్కా విన్నిలత్తిలె తోన్రుదలాల్ యార్కు మవన్ తాళిణైయున్గవలే శాలపుణు॥

గురుశబ్ద ముఖ్యార్థమైన మహానుభావులు భగవదవతారవిశేషము గనుకనే శ్రీ సహస్ర నామాధ్యాయమందు "గురుర్గురు తమః" అని గురు శబ్దము శ్రియః పతిః నామముగా శ్రీ భీష్ములవారు సాయించి యున్నారు. "గురుతమాయ గురవే నమః" అని నామవిన్యాసమును పెరియభట్టరువారు సాయించి "అశేషవిద్యా పరమాచార్యకేణ గురుత్వాత్ గురుతమః" అని గురుత్వమును నిరూపించి మత్స్యావతార విషయముగా ఈ సామ్యమును నిర్వహించియున్నారు. "అశేషవిద్యాచార్యత్వాత్ స్మృతో గురుతరో గురుః గురురధ్యాత్మ విద్యాయా ఉపదేష్టా స్వయం హరిః। గురువర్యో గురుతమో బ్రహ్మాదీనాం చ యో గురుః" అని నిర్వచనద్వయమున్ను ఈ నామము యొక్క అర్థమును తెలియపరచుచున్నది. శ్రీ విష్ణు పురాణ మందున్ను "అగ్ని స్సువర్ణస్య గురుః గవాం సూర్యః పరో గురుః, మహా

ప్యఖిలలోకానాం గురుర్నారాయణో గురుః" అని శ్రియఃపతియొక్క సకల లోక గురుత్వము స్పష్టీకృత మయినది. "త్వమేవ మాతాచ పితా త్వమేవత్వమేవ బంధుశ్చ గురుస్త్వమేవ" అని శ్రియఃపతి అయిన పార్థ సారథి విషయముగా అర్జునుడు గురుత్వమును అనుసంధించినాడు,

ఈ శ్లోకములనే అనుసంధించి శ్రీ రామానుజమునీంద్రులున్ను శరణాగతి గద్యయందు శ్రియఃపతిని గురుశబ్దముచేత అనుసంధించినారు. ఈ విధముగా గురు శబ్దార్థము అభిజ్ఞులచేత అనుసంధించబడినది. పూర్వోక్తమైన ఏకాక్షర నిఘంటు చేత సంహృత మయిన శ్రీ పాంచరాత్ర వచనము ఒత అజ్ఞానాంధకార నిరాసకత్వమే కాకుండా శ్రీ సహస్రనామ సిద్ధమై కృగ్రోరుచ్చేతి ఔణాదిక సూత్ర నిష్పన్న మయిన జ్ఞానోపదేష్టృత్వమున్ను గురుశబ్దమునకు ప్రవృత్తి నిమిత్తము గనుక ఉభయ విధ ప్రవృత్తి నిమిత్త పౌష్కల్యము కలిగినవారే ఈ శబ్దమునకు ముఖ్యార్థము గాబట్టి జ్ఞానోపదేష్టృత్వము తద్ద్వారకమైన అజ్ఞానాంధకార నిరాసకత్వము పరిపూర్ణముగా శ్రీ శఠకోపాదులయందున్నందున వారే గురుశబ్ద వాచ్యులని అస్మదాచార్యోక్తము.



5 శ్రీమన్నారాయణ పారమ్యము

శ్లో॥ ఆచార్యాన్ పరమాచార్యాన్ సకలాంశ్చ గురూత్తమాన్ ।
నత్వా ధ్యాత్వా చ తత్సూక్తీ రేతద్విజ్ఞాప్యతే మయా ॥
శ్లో॥ శ్రీ రామానుజ యోగీన్ద్ర సిద్ధాంత పదవీ మను ।
శ్రీమన్నారాయణస్యైవ పారమ్యం ప్రతిపాద్యతే ॥
"శ్రుతి స్మృతిర్మమైవాజ్ఞా యస్తా ముల్లంఘ్య వర్తతే ।
ఆజ్ఞాచ్ఛేదీ మమద్రోహీ మద్భక్తోపి నవైష్ణవః"

అనెడి ప్రమాణరీతిని శ్రుతిస్మృతులు భగవదాజ్ఞా రూపములనీ, వానినతిక్రమించినవాడు భగవద్ద్రోహి యని, అట్టివాడు భగవద్భక్తుడైనను వానికి వైష్ణవత్వము లేదనిన్నీ. స్పష్టమేగదా! ఈ పై శ్లోకములో వక్కాణించిన శ్రుతులనగా ప్రతిసృష్ట్యాదియందు, పూర్వసృష్టియందు, నియతమయిన వర్ణానుపూర్వి ననుసరించి, భగవన్నిశ్వాస రూపముగా బయలు వెడలి భగవంతునిచేత నిజనాభీకమల సంభవుడయిన చతుర్ముఖ బ్రహ్మకు ఉపదేశింపబడిన, ఉదాత్తా నుదాత్త స్వరిత ప్రచయరూప చతుర్విధ స్వర సహితమయిన శబ్దరాశి "శ్రూయతే నిత్యమితి శ్రుతిః" అని శ్రుతి శబ్ద వ్యుత్పత్తి. సకల కల్పములయందు ఏకరీతి వర్ణానుపూర్విగా వినబడునది అని అర్థము.

ఈ శ్రుతి శబ్ద వాచ్యమయిన శబ్దరాశికే వేదమని, ఆమ్నాయమని, నిగమమని. ఆగమమని ఇత్యాదినామాంతరములు గలవు. శ్లో ॥య ఆత్మనః పరో వేద్యస్తం విష్ణుం వేదయంతి యత్ । తద్వేదానాం హి వేదత్వం యస్తం వేదస వేదవిత్" అని వేదశబ్ద నిరుక్తి మనుస్మృతిలో చెప్పియున్నది. ఈ శ్లోకమునకు అర్థము.

ఏ పురుషుడు జీవాత్మకంటె అన్యుడై జీవాత్మచేత వేద్యుడై, అనగా తెలుసుకోదగిన వాడో అట్టి విష్ణుశబ్ద వాచ్యుడైన నారాయణుని తెలియపరచుట వేదశబ్ద ప్రవృత్తికి నిమిత్తము వేదవేద్యుడైన భగవంతుని వేదాధ్యయన మూలముగా తెలుసుకొన్నవాడే వేదవేత్త అని, ఈలాగుననే ఆమ్నాయాది శబ్దములకున్ను నిర్వచనములు అభియుక్తుల చేత నిరూపింపబడియున్నది. వేదాది శబ్దవాచ్యమయిన వర్ణరాశిని అపౌరుషేయ

మని, నిత్యనిర్దోషమని, వైదిక మతస్థులందఱును చెప్పుదురు. అట్టి అపౌ రుషేయ గ్రంథరాశియైన వేదము, ఋగ్వేదమని, యజుర్వేదమని, సామ వేదమని అథర్వణవేదమని నాలుగు విధములు.

ఇందుకు ప్రమాణములు, కాఠకము తృతీయప్రశ్న అంత్యాను వాకమందు "ఋచాం ప్రాచీమహతి దిగుచ్యతే। దక్షిణామాయుర్యజుషా మపారాం। అథర్వణా మంగిరసాం ప్రతీచీ। సామ్నాముదీచీ మహతీ దిగుచ్యతే ॥"

ఛాందోగ్యోపనిషత్తు సప్తమ ప్రపాఠకమందు, "ఋగ్వేదం భగ వోధ్యేమి యజుర్వేదగ్ం సామవేద మాథర్వణం చతుర్థమితి హాస పురా ణం పంచమం"ముండకోప నిషత్తునందు, "తత్రాపరా ఋగ్వేదో యజు ర్వేద స్సామవేదో థర్వణవేద శ్శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిషం ఇతిహాస, పురాణ, న్యాయ, మీమాంసా ధర్మశాస్త్రాణీతి." బృహదారణ్యము చతుర్థాధ్యామందు "అస్యమహతో భూతస్య నిశ్వసిత మేతతదృగ్వేదో యజుర్వేద స్సామవేదోఽ థర్వాంగీరస ఇతిహాస పురాణ మిత్యాది."

"స్మృతులగా స్మర్యత ఇతి స్మృతిః" అని వ్యుత్పత్తి తపః ప్రభావముచేత, అనధీత వేదములను సాక్షాత్కరించి వాటియర్థమును స్వాధీత వేదార్థములను చేర్చి, మన్వాది మహర్షులచేత రచింపబడిన అష్టాదశ సంఖ్య కలిగిన గ్రంథ విశేషము. ఇందుకు ప్రమాణము "కల్పాంతేంతర్హితాన్ వేదాన్ సేతిహాసాన్ మహర్షయః। లేభిరే తపసా పూర్వం అనుజ్ఞాతా స్స్వయంభువా" స్మృతి శబ్దము మన్వాది స్మృతుల యందు యోగరూఢము గాను. ఇతిహాస పురాణములయందు ఈ వ్యుత్పత్తి చేత కేవల యౌగికముగాను వ్యవహరింపబడును "శ్రుతిస్మృతిర్మమైవాజ్ఞా" అనెడి భగవద్వచనమందున్ను, "శ్రుతిస్మృతీహి విప్రాణాం చక్షు షీ ద్వేవినిర్మితే। ఏకేన హీనః కాణస్తు ద్వాభ్యామంధః ప్రకీర్తితః" అనెడి మనువచన మందున్ను, స్మృతిశబ్దము ఇతిహాస పురాణములకున్ను ఉప లక్షణము.

కావుననే "స్మృతేశ్చ-స్మర్యతేచ" అను బ్రహ్మ సూత్రములకు భాష్యకర్తలందరున్ను ఇతిహాస పురాణవచనములను కూడా విషయముగా ఉదాహరించియున్నారు. శ్రుతి శబ్దము శ్రీపాంచరాత్రమునకు ఉపలక్షణము, నిజనిశ్వాస రూపముగా వేదములను ప్రకాశింప జేసిన నారాయణుడే శ్రీపాంచరాత్రమునకు వక్తయగుటవల్ల. ఇందుకు ప్రమాణము"పాంచరాత్రస్య కృత్స్నస్య వక్తానారాయణః స్స్వయం" అనునది. ఈ శ్రుతి స్మృతీతిహాస పురాణ శ్రీ పాంచరాత్రములే సర్వాతీంద్రియార్థ నిరూపణమందు ప్రమాణమని పరమవైదిక సిద్ధాంతము. అందుకు ఈ కలియుగమందు సకల చేతనోజ్జీవనార్థమై "మన్నియోగా ద్భూతపుర్యాం మహీనామీశ్వరః క్షితౌ। శ్రీరామానుజరూపేణ జనిష్యతి సతాంముదే" నాయొక్క ఆజ్ఞ చేత తిరువనందాళ్వాను ఆస్తికాగ్రేసరులకు సంతోషమును కలుగజేయుటకు భూమియందు శ్రీభూతపురీ క్షేత్రమందు శ్రీరామానుజరూపముగా అవతరించగలరు. ఈప్రమాణ ప్రకారము బాహ్యకుదృష్టి జనులయొక్క దుర్మదాంధకారముచేత లోపించబడిన జ్ఞానదీప ప్రకాశము కలిగిన ఈ కలియుగమందు ఈ అంధకారమును నిరసించి, జ్ఞానదీప ప్రకాశమును కలుగజేయుటకై "ప్రియోహి జ్ఞానినోత్యర్థం, సమహాత్మా సుదుర్లభః। రక్షతే భగవాన్ విష్ణుః భక్తానాత్మ శరీరవత్" ఇత్యాది ప్రమాణరీతిని జ్ఞానులలో ఉత్తములయందు అతిప్రేమ కలిగి. సర్వేశ్వరుడైన పరమపద నాథుడు తమయొక్క అశేషకైంకర్య దురంధరులై."ప్రకృష్ట విజ్ఞాన బలైకధామని" అనేటట్లు దివ్యజ్ఞానబల పరిపూర్ణులై నిజపర్యంక భూతులైన తిరువనంధాళ్వానును నియమించగా, ఆ నియమన ప్రకారం తొండీర మండలమందు శ్రీమన్మహాభూత పురియందు శ్రీమదాసూరి కేశవాచార్య ధర్మపత్నియయిన కాంతిమతీ పురంధ్రియందు అవతరించినారు.

ఈ విధముగా అవతరించి వైదిక మతోద్ధరణముచేత వేదార్థమును బయలుపరచి సకల చేతనోజ్జీవన కర్తలైనటువంటి పూర్వోత్తరాచార్య మోక్షప్రదులై ఆచార్యపద ముఖ్యవాచ్యులైన శ్రీరామానుజ మునీంద్రులవారు పైన చెప్పిన శ్రుతిస్మృతీతిహాస శ్రీ పాంచరాత్రములనే ప్రమా

ణములుగా అంగీకరించి, తదర్థములను చక్కగా పరిశీలించి శ్రీమన్నారా యణుడే పరాత్పరుడయిన జగజ్జన్మాది కారణమని నిర్ణయించి, ఈ శ్రీమన్నారాయణుడే మోక్షోపాయభూతుడని, తచ్చరణారవింద పరిచర్యా రూపమయిన మోక్షమే కైంకర్య శబ్దవాచ్యమైన ఉత్తమ పురుషార్థమనిన్నీ ప్రసాదించియున్నారు.

వారు అనతిచ్చిన వేదార్థ సంగ్రహాంతర్గత శ్లోకము (245 పుట) "వేదవిత్ప్రవర ప్రోక్త వాక్య న్యాయోపబృంహితాః। వేదాస్సాంగా హరిం ప్రాహుర్జగ జ్జన్మాది కారణం" శ్రీమన్నారాయణ పారమ్యమే శ్రీరామానుజమునీంద్రులవారు, వేదాంతదీప, వేదాంతసార, వేదార్థసంగ్రహ, శ్రీభాష్యాదులయందు నిష్కర్షచేసిన సిద్ధాంతము. తమయొక్క ఈ సిద్ధాంతార్థమునే ఈ పూర్వోక్త గ్రంథములయొక్క ఆదియందు గ్రంథ తాత్పర్య సంగ్రాహకమైన మంగళశ్లోక రూపముగా నిబంధించినారు.

వేదాంత దీపమందు మంగళశ్లోకము, "శ్రియః కాంతోనంతో వర గుణగణైకాస్పద వపుః హతా శేషావద్యః పరమఖపదో వాఙ్మనసయోః। అభూమి ర్భూమిర్యో నతజనదృశా మాది పురుషో మనస్త్వత్పాదాబ్జే పరిచరణసక్తం భవతుమే॥" అనగా శ్రియఃపతియు, దేశకాల, వస్తు పరిచ్ఛేదములను త్రివిధ పరిచ్ఛేద రహితుడును, శ్రేష్ఠములైన సౌందర్య సౌకుమార్య లావణ్య యౌవనాద్యఖిల గుణాధారమైన దివ్యమంగళ విగ్రహము కలవాడును, అఖిలహేయ ప్రత్యనీకుడును, పరమాకాశ శబ్దవాచ్యమైన శ్రీవైకుంఠమనెడి దివ్యాప్రాకృత లోకవాసియును, వాఙ్మనసాగోచర వైభవము కలవాడును, ఆశ్రిత సకల మనుజనయన విషయుడును, ఈ విధముగా శ్రుతిస్మృత్యాది ప్రమాణసిద్ధుడును, అయిన జగత్కారణ పురుషునియొక్క శ్రీపాద కమలమందు నా మనస్సు పరిచర్యాత్మకమయిన కైంకర్యాసక్తి కలది అగుగాక!

వేదాంతసార మంగళ శ్లోకము:

శ్లో॥ సమస్త చిదచిద్వస్తు శరీరాయాఖిలాత్మనే:
శ్రీమతే నిర్మలానంతో దన్వతే విష్ణవేనమ॥

బద్ధముక్త నిత్యరూపముగా, త్రివిధులైన చేతనులున్ను, మిశ్ర సత్వ, శుద్ధ సత్వ, సత్వశూన్య రూపముగా త్రివిధములయిన అచేతనములను, శరీరములుగా కలవాడును, పూర్వోక్త సకల చేతనాచేత నాంతర్యామిన్ని, అఖిలహేయ ప్రత్యనీకత్వ కళ్యాణ గుణాకరత్వ రూపోభయలింగ విశిష్టుడును, విష్ణుశబ్దవాచ్యుడును, అయిన శ్రియఃపతి కొఱకు ప్రణామమును చేయుచున్నాము.

వేదార్థ సంగ్రహ మంగళ శ్లోకము :

శ్లో॥ అశేష చిదచిద్వస్తు శేషిణే శేషశాయినే।
నిర్మలానంత కళ్యాణ నిధయే విష్ణవే నమః॥

త్రివిధ చేతనాచేతనాత్మక సకల వస్తు శేషియైన వాడున్ను, సకల కైంకర్య ధురంధరులైన శేషాహియందు శయనించినవాడున్ను, హేయప్రత్యనీకుడై అపరిచ్ఛిన్న స్వరూపుడై సమస్త కళ్యాణ గుణాత్మకత్వేన పరమప్రాప్యుడైన విష్ణు శబ్దవాచ్యుడైన శ్రియఃపతి నారాయణుడే ఉపాయభూతుడని ఈ విధముగానే శ్రీ సుదర్శనాచార్యులవారు వ్యాఖ్యానమును అనుగ్రహించియున్నారు.

శ్రీభాష్య మంగళ శ్లోకము:

శ్లో॥ అఖిలభువన జన్మస్థేమ భంగాది లీలే
వినత వివిధ భూత వ్రాత రక్షైక దీక్షే।
శ్రుతి శిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే
భవతు మమ పరస్మిన్ శేముషీ భక్తిరూపా॥

ఇందుకు అర్థమును విపులముగా శ్రుతప్రకాశిక యందు అనుగ్రహించియున్నారు. దానిననుసరించి సంగ్రహముగా చెప్పబడును.

అనంతకోటి బ్రహ్మాండాంతర్గత సకల పదార్థములయొక్క సృష్టి స్థితి సంహార అంతఃప్రవేశ నియమనములు లీలగా గలవాడును, భక్తిమార్గ ప్రపత్తిమార్గములచేత తననే మోక్షోపాయముగా ఆశ్రయించిన జ్ఞానాధికులగుట వలన భూతశబ్దవాచ్యులయిన మహాత్ములను, వారిని ఆశ్రయించిన వారిని అనిష్ట నివారణ ఇష్టప్రాపణ రూపమయిన రక్షణ చేయుట యందు

ప్రధానదీక్ష కలవాడును, సకల వేదాంత ప్రతిపాద్యుడను, సద్బ్రహ్మ త్మాకాశ ప్రాణజ్యోతిరాది సామాన్య శబ్దవాచ్యుడును, విష్ణు వాసుదేవ నారా యణ శబ్దాభిధేయుడైన ముక్తప్రాప్యుడయిన శ్రియఃపతియందు, తైలధారా వదవిచ్ఛిన్న స్మృతి సంతాన రూపమై, పరభక్త్యాత్మక జ్ఞానవిశేషము నాకు కలుగవలెను అని, ఈ విధములైన అర్థవిశేషములనే వేదాంతశాస్త్ర ప్రతి పాద్యములని, వేదాంతార్థ నిర్ణాయక బ్రహ్మసూత్ర వ్యాఖ్యాన రూపము లైన స్వప్రబంధముల యందు శ్రీ మద్రామానుజ మునీంద్రులవారు సం గ్రహ విస్తర రూపముగా ప్రసాదించినందున శ్రియఃపతియైన నారాయ ణుడే పరాత్పరుడని శ్రీ వేదవ్యాసమతమని సుజ్ఞేయముగా సున్నది. ఋషి యొక్క అభిప్రాయము ఋషికే తెలియవలెను. కనుక బాదరాయణులని ప్రసిద్ధిని పొందిన వ్యాసులవారి యభిప్రాయము నిత్యాపరోక్ష జ్ఞాన సంప న్నులై నిత్యసూర్య గ్రగణ్యులయిన తిరువనంతాళ్వాను యొక్క అపరావ తారులైన శ్రీరామానుజ మునీంద్రులవారికే తెలియ దగియున్నది. ఇట్టి శ్రీరామానుజాచార్యుల వారి సిద్ధాంతము ననుసరించి ఈవ్యాసము వ్రాయ బడును. ఈవ్యాసములో ముఖ్యముగా వ్రాయబడునది శ్రీమన్నారాయణ పారమ్యము.

ఇందుకు సంగ్రాహక శ్లోకములు :

శ్లో॥ సద్బ్రహ్మత్మ పదై స్త్రయీశిరసి యో నారాయణోక్త్వా తథా
వ్యాఖ్యాతో గతిసామ్యలబ్ధ విషయానన్యత్వ బాధోజ్జ్వలైః।
నిస్తుల్యాధిక మద్వితీయ మమృతం తం పుణ్డరీకేక్షణం
ప్రారూఢ శ్రియమాశ్రయే వనగిరేః కుంజోదితం సుందరం॥
పతిం విశ్వస్యాత్మేశ్వర మితి పరంబ్రహ్మ పురుషః
పరంజ్యోతి స్తత్వం పరమితిచ నారాయణ ఇతి।
శ్రుతిర్బ్రహ్మేశాదీన్ తదుదిత విభూతీంస్తు గృణతీ
య మాహ రూఢశ్రీః స్సవనగిరి ధామా విజయతే॥
పృధివ్యాద్యాత్మాంతం నియమయతి యస్తత్వనికరం
తదంతర్యామీ తద్వపుర విదితస్తేన భగవాన్।

షేష స్సైన్యైశ్వర్యం నవిజహద శేషం వనగిరిం
సమధ్యాసీనో నో విశతు హృదయం సుందర భుజః॥

ఇత్యాదిగా ఈశ్లోకములు "అగ్ర్యం యతీంద్ర శిష్యాణామాద్యం వేదాంతవేదినాం" అన్నట్లు శ్రీరామానుజ మునీంద్రులవారికి ప్రధాన శిష్యులైన, వేదాంత వేత్తలలో అగ్రగణ్యులై సర్వనేతృలనే భగవద్గుణాధిపులయొక్క అంశాసంభూతులై శ్రీమత్కూర కులావతంసులైన శ్రీవత్సాంక మిశ్రులనే శ్రీకూరత్తాళ్వాను స్వామిచేత వేదాంత వ్యాఖ్యానముగా అనుగ్రహింపబడిన పంచస్తవములలో ఒకటియైన సుందరబాహు స్తవములోనిది. సుందరబాహు స్తవము కూరత్తాళ్వాను సాయించినారనుటకు నిజ పరసూక్తులే ప్రమాణములు. ఈస్తోత్రాది యందు "శ్రీమంతౌ హరిచరణౌ సమాశ్రితోహం। శ్రీరామావరజ మునీంద్రలబ్ధ బోధః। నిర్భీకస్తత ఇహ సుందరోరు బాహుం। స్తోష్యే తచ్చరణ విలోక నాభిలాషీ" అని గ్రంథకర్త సాధించియున్నారు. ఈ స్తోత్ర వ్యాఖ్యానాంత మందు.

ఇందుం సాధుజనానాం। కందం కూరకుల దేశికవరాణాం।
మందార మాశ్రితానాం, సుందర భుజనుతి కరంగురుం కలయే॥ అని

వ్యాఖ్యాన కర్త ప్రసాదించియున్నారు సర్వజ్ఞులైన శ్రీ వేదవ్యాసుల వారి సిద్ధాంతమును శ్రీరామానుజ మునీంద్రులవారు శ్రీభాష్యాది గ్రంథముల యందు వెల్లడించుటచేతను, శ్రీరామానుజాచార్య శిష్యులై తదుపదేశ సిద్ధ విలక్షణ జ్ఞాన సంపన్నులైన శ్రీ కూరత్తాళ్వాను స్వామివారు తత్సిద్ధాంతాను సారముగానే వేదాంత వ్యాఖ్యాన రూపముగా స్తోత్ర నిర్మాణము చేయుటచేతను, వారు నిర్ణయించినదే తచ్ఛిష్య పరంపరలో చేరినవారికి అందరికి ఉపాదేయతమము. ఆచార్యరుచి పరిగృహీతమయినదే ఉపాదేయమనుటకు "కోధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమోమతః" అనే ప్రశ్న వచనము. "ఏషమే సర్వ ధర్మాణాం ధర్మోధికతమో మతః" అనే శ్రీభీష్మ ప్రతివచనమే ప్రమాణము.

శిష్యాచార్య లక్షణ సీమా భూమియైన ఈ కూరత్తాళ్వాను స్వామి యొక్క జ్ఞాన వైభవమును మన పూర్వాచార్యులు ఈ విధముగా శ్లాఘించి

యున్నారు. ఇందుకు వచనము,
అర్వాంచో యత్పద సరసిజ ద్వంద్వ మాశ్రిత్య పూర్వే
మూర్ధ్నా యస్యాన్వయ ముపగతా దేశికా ముక్తి మాపుః ।
సోయం రామానుజ మునిరపి స్వీయముక్తిం కరస్థాం
యత్సంబంధా దమదుత కథం వర్ణ్యతే కూరనాథః ॥
దీనికి అర్ధము – శ్రీరామానుజ మునీంద్రులకు పూర్వులైన శ్రీమన్నాథ ముని మొదలగు మహాపూర్ణులనే పెరియనంబి పర్యంతమైన ఆచార్యులు శ్రీరామానుజుల వారికి ఆచార్యత్వము చేసిన్ని, ముదలి యాండాన్, ఎంబార్, పెరియభట్టర్ మొదలగు అర్వాచీనులు శ్రీరామానుజులవారికి శిష్య ప్రశిష్య పరంపరలో చేరిన్ని, ఈవిధముగా శ్రీరామానుజ మునీంద్రునితో, శిరఃపాద సంబంధము చేత మోక్షమును పొందిరో, అట్టి శ్రీరామానుజ మునీంద్రులు ఏ కూరత్తాళ్వానుతో కలిగిన శిష్యసంబంధము జేత తమకు మోక్షప్రాప్తి ని నిశ్చయించుకొనిరో, అట్టి జగదాచార్యులకు కూడ ఉత్తారకులయిన శ్రీ కూరత్తాళ్వాను స్వామి ప్రభావము వర్ణించుటకు అశక్యమని ఈకూరత్తాళ్వాను ప్రసాదించిన పై శ్లోకములు శ్రీరామానుజ సిద్ధాంత సంగ్రాహకములు.

ఒకటవ శ్లోకమునకు అర్ధము. గతి సామాన్య న్యాయమును బట్టి సిద్ధించిన కారణ వాక్యగత కారణ వస్తు వాచక శబ్దములయొక్క అర్ధైక్యావశ్యకతచేత ఏకవిష్షయ జ్ఞాపకములైన సత్‌బ్రహ్మ ఆత్మాది శబ్దములచ్చేతనున్ను, విష్ణు వాసుదేవ నారాయణాది విశేష శబ్దములచేతనున్ను, ఎవ్వరు కారణభూతుడని చెప్పబడునో, సమానాధిక రహితుడగుటవల్ల అద్వితీయుడై అమృతమువలె పరమ భోగ్యుడగుటవల్ల పరమ ప్రాప్యుడై "గంభీరాంభస్సముద్భూత సుమృష్టనాళ రవికర వికసిత పుండరీక దళామలాయ తేక్షణః" అను శ్రీరామానుజ శ్రీసూక్తి ప్రకారము పుండరీకాక్షుడని అంతరాదిత్య విద్యోపాస్యుడై మహాలక్ష్మ్యధిగత వక్షస్థలుడై శ్రీమద్వానాచల కుంజకుహరావిర్భూత దివ్యాప్రాకృత విగ్రహ సంపన్నుడైన సుందరబాహుస్వామిని ఆశ్రయించుచున్నాను. ఈశ్లోకము సద్విద్యను, మహోపని

షత్తును శ్వేతాశ్వతరమును అంతరాదిత్య విద్యను పురుష సూక్తమును ప్రధానముగా చేసుకుని అవతరింప చేసినది.

సద్విద్య యనునది సామవేదోపనిషత్తు అయిన ఛాందోగ్యమందు శ్వేతకేతువుకును ఆయన తండ్రియైన ఉద్దాలకునికిన్నీ శిష్యాచార్య సంవాద రూపముగా బయలు వెడలిన షష్ఠప్రపాఠకము. ఈ సద్విద్య ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య,తైత్తరీయ, ఐతరేయ, ఛాందోగ్య బృహదారణ్యక, సుబాలి, మహోపనిషత్, శ్వేతాశ్వతర, జాబాల, శాట్యాయనిక, కౌషీతకీ మొదలగు ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడి బ్రహ్మసూత్ర విషయ వాక్యములుగా భాష్యకారులచేత ఉదహరింపబడి పరబ్రహ్మస్వరూప రూప గుణ విభూతివిగ్రహ విశేష బోధకములయిన ద్వాత్రింశత్ (32) బ్రహ్మవిద్యలలో ప్రధానముగా మతత్రయ భాష్యకర్తలచేత నిశ్చయింపబడినది.

అద్వైతమత కల్పకులైన శ్రీశంకరాచార్యులవారు ఈసద్విద్యలో చేరిన "ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" "తత్వమసి శ్వేతకేతో" "ఐతదాత్మ్యమిదంసర్వం" ఇత్యాది వాక్యములు శుక్తిరజితమువలె ఆపాత ప్రతీతిచే బ్రహ్మ ప్రపంచములకు అభేద బోధకములుగా తోచుచున్నందున స్వమతస్థాపనమునకు ఈవిద్యను ప్రధానముగా నేర్పరుచుకుని మిగిలిన విద్యలునున్నూ దీనికి అనుగుణముగానే నిర్వహించిరి.

శుద్ధ భేదవాదులైన మాధ్వమతస్థులు ఈ విద్యనే స్వీయ సిద్ధాంతాను గుణముగా యోజించిరి. ఇందుకు అభియుక్తులు వాడుకునే శ్లోకము

శ్లో॥ అసినా తత్వమసినా పరజీవ ప్రభేదినా ।
విద్యారణ్య మహారణ్య మక్షోభ్యముని రచ్ఛినత్॥

పరబ్రహ్మను జీవస్వరూపమును భిన్నముగా బోధించెడు తత్వమసి శ్రుతి యనే ఖడ్గముచేత విద్యారణ్యులను మహారణ్యమును అక్షోభ్యముని ఛేదించెను. ఈశ్లోకములో పరజీవ ప్రభేదినా అనే పదము శ్లేషించి శ్రుతిపక్షమందు జీవబ్రహ్మల యొక్క భేదబోధకమనిన్నీ, ఖడ్గపక్షమందు ఇతరులయొక్క ప్రాణమును నశింపచేసేది అనిన్నీ, అర్థము. ఇందుకు ఇతిహ్యా

ము, సర్వతంత్ర స్వతంత్రులైన వేదాంత దేశికులవారు విశిష్టాద్వైత సిద్ధాంతస్థాపనార్థమై అద్వైత మతవిషయమై, ద్వైతమత విషయమై అనేక దూషణములను శతసంఖ్యగా కూర్చి శతదూషణీ అనే వాద గ్రంథమును రచించిన కాలములో మధ్వమత విద్వాంసులైన. అక్షోభ్యమునికిన్నీ, విద్యారణ్యులకున్ను, వేదాంతవాదము ప్రవర్తించగా అక్షోభ్యమునులు వేదాంతదేశికులవారిని ప్రార్థించి శతదూషణీ గ్రంథములో వారు చెప్పిన అద్వైత మత దూషణలను ఉపన్యసించి విద్యారణ్యులను జయించినారనిన్నీ పిమ్మట అక్షోభ్యమునులు ఆగ్రంథమును సాకల్యముగా బోధపరచుకుని స్వమత దూషణములున్ను విశేషముగా ఆగ్రంథములో ఉన్నందున వాటికి తమకు సమాధానము తోచక వేదాంత దేశికులవారిని ప్రార్థించి ద్వైత మత విషయమై ఆగ్రంథములోని దూషణములను తీసివేయించి నారనిన్నీ ఈ ఐతిహ్యము ఇప్పటివరకు వాడుకగా వచ్చుచున్నది.

"నె 235 బోధాయనటంక ద్రమిడ గుహదేవ కపర్ది భారుచి ప్రభృత్యవిగీత శిష్టపరిగృహీత పురాతన వేదవేదాంత వ్యాఖ్యాన సువ్యక్తార్థ శ్రుతి నికర నిదర్శితోయం పంథాః" అనే శ్రీరామానుజ మునీంద్ర దివ్యసూక్తి ప్రకారముగా అనాదిగా మహర్షి ప్రవర నిర్ణీతమై శ్రీశఠకోపనాథ యామునాది స్వాచార్య పరిగృహీతమైన విశిష్టాద్వైత సిద్ధాంతమునకు ఉద్ధారకులైన శ్రీరామానుజ మునీంద్రులు ఈ సద్విద్యనే విశిష్టాద్వైత సిద్ధాంత స్థాపనమునకు ముఖ్య ప్రమాణముగా స్థిరపరచుకొని అభేదబోధకములుగా ఆభాసించెడు ఇతరోపనిషద్వాక్యములను ఇందుకు అనుగుణముగా సమన్వయించిరి ఒక గ్రంథముచేత దాని తాత్పర్యమును నిర్ణయించుటకు ఉపక్రమోప సంహారము 1, అభ్యాసము 2, అపూర్వతా 3, ఫలం 4, అర్థ వాదము 5, ఉప పత్తి 6 అనే ఆరు విధములయిన లింగములు ఉండవలెను

ఈ సద్విద్య వల్ల విశిష్టాద్వైతమును సిద్ధాంత పరచుటకు ఈ షడ్విధ తాత్పర్యలింగములు కలవని వేదార్థ సంగ్రహ వ్యాఖ్యానములో ప్రసాదించినారు. ఈ సద్విద్య షోడశ ఖండాత్మకము. ఇందులో ప్రథమ

ఖండము ఉపోద్ఘాతముగా నుండి బ్రహ్మతత్త్వోపదేశ ప్రశ్నతో సమాప్తమయినది. ద్వితీయఖండములో "సదేవ సోమ్యేదమగ్రఆసీ దేకమేవాஉద్వితీయం" అనే వాక్యముచేత శ్వేతకేతువుకు అప్రజ్ఞాతమైన పరబ్రహ్మకారణత్వమును ఉపదేశింపదలచి సత్ అనే పదముచేత కారణవస్తువైన పరబ్రహ్మను నిర్దేశించి ఏవకారముచేత అసత్కార్యవాదమును నిరసించి ఏకపదముచేత అవిభక్తనామరూపములుకలిగిన చేతనాచేతనములు శరీరములుగాగలిగి "ఏకేయం పురంధ్రీతి" శబ్దమువలె ఒకటియే అనిచెప్పి ఇందువల్ల పరబ్రహ్మమే ఉపాదాన కారణమనిన్ని, అద్వితీయ పదముచేత నిమిత్త కారణమున్ను పరబ్రహ్మమే అనిన్ని లోకవిలక్షణముగా నిమిత్తోపాదానములకు ఐక్యమును చెప్పినందున అందుకు తగినసార్వజ్ఞ్యాది సకల గుణయోగమున్ను పరబ్రహ్మకు అర్థ సిద్ధమని ఉపదేశించి పిమ్మట అసత్కార్యవాదమును పూర్వపక్షముచేసి తన్నిరసన పూర్వకముగా సత్కార్యవాదమునే స్థిరపరచి పృథివ్యప్ తేజ (ఈ భూతత్రయ సృష్టి తైత్తరీయోక్త వాయ్వాకాశ సృష్టికిన్ని ఉపలక్షణము.) సృష్టిరూప కారణత్వ క్రమమును విశదీకరించినారు.

తృతీయ ఖండమందు పంచభూతమయమైన అండజ, జీవజ, ఉద్భిజ్జ, స్వేదజ, సృష్టిని త్రివృత్కరణోప లక్షితమైన పంచీకరణమును, అంతఃప్రవేశమును నామరూప వ్యాకరణమును ఉపదేశించినారు. చతుర్థ పంచమ ఖండములయందు పూర్వఖండోక్తమైన త్రివృత్కరణ ప్రయుక్తమైన త్రిరూపత్వమును అగ్న్యాది భూతత్రయమునందు చూపించి మనః ప్రాణవాక్కులకు భూతత్రయము వలన ఆప్యాయనము చెప్పి తద్విశేషములను తెలిసికొనుటకై తిరిగి శ్వేతకేతుపుచేత ప్రశ్న చేయబడిన ఉద్దాలకుడు షష్ఠ సప్తమ ఖండములచేత పూర్వోక్తమైన ఆప్యాయనమును సదృష్టాంతముగా విస్తరించగా శ్వేతకేతువు తృప్తి పొందెను. "పృథివ్యప్సు ప్రలీయతే" ఇత్యాది "తమఃపరే దేవ ఏకీ భవతి" అనే సుబాలోపనిషత్తునందు చెప్పిన లయ ప్రకరణ రీతిగా అవిభక్త నామరూపములు కలవగుటవలన తనతో పృథక్స్థితి పృథగ్వ్యవహారములకు అనర్హమై అతిసూక్ష్మ

వస్థాపన్నములైన చేతనాచేతనములు శరీరములుగా కలిగి ప్రకృతి యా మందు కేవలాజ్యావాచకమైన అజ్యశబ్దము వికృతియాగమందు పృషదా జ్యవాచకమని సమర్థించిన వృషదాజ్య న్యాయమున నిత్యాసంకుచిత స్వ రూప స్వభావములు కలవాడగుటవల్ల నిష్కృష్ట బ్రహ్మస్వరూప వాచ కముగానున్న సత్ అనేశబ్దము సద్విద్యలోకారణ ప్రకరణస్థ మగుటవలన నున్ను నిష్కృష్ట బ్రహ్మకు కారణత్వమును చెప్పినయెడల కారణత్వ ప్రయుక్త వికారాది దోషములు ఘటాదికారణములైన మృదాదులకువలె తటస్థించుచున్నందున నిర్వికార శ్రుతి స్మృతి విరోధము కలుగుటవల్ల ను, చేతనా చేతనములకు కారణత్వము అనేకానుపపత్తులవ్వత తటస్థిం చదు గనుకను, అతిసూక్ష్మ దశాపన్న చేతనాచేతన శరీరక పరబ్రహ్మమే కారణ వాక్యస్థ సచ్ఛబ్దవాచ్యమని ఉద్దాలక మహర్షి నిశ్చయించి సచ్ఛబ్ద వాచ్య పరబ్రహ్మకే చేతనాచేతనాత్మక జగత్కారణత్వేన సృష్టికి పూర్వ మందు అవస్థానమును "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" అనిచెప్పి యేడు ఖండల వరకు అచేతన కారణత్వమును విస్తరించి అష్టమ ఖండయందు చేతన కారణత్వమును ప్రతిపాదించుటకై చేతనునియొక్క స్వప్నావస్థ యందు ఉత్క్రాంత్యవస్థయందు "సతా సంపన్నో భవతి. తేజః పరస్యాం దేవతాయాం" ఇత్యాది వాక్యములచేత సచ్ఛబ్ద వాచ్య పరబ్రహ్మమందు సంపత్తిని చెప్పి "సన్మూలాః సోమ్యేమా స్సర్వాః ప్రజాః స్సదాయతనాః స్సత్ప్రతిష్ఠాః" అనే వాక్యములో సన్మూలాః అనెపదముచేత సచ్ఛబ్దవాచ్య మునకే లయస్థానత్వమునున్ను, సదాయతనాః అనేపదముచేత సచ్ఛబ్దవా చ్యమునకే స్థితి హేతుత్వమును స్థితిహేతుధారకత్వమునున్ను అందువల్ల ఫలితమైన శరీరిత్వమునున్ను స్పష్టపరచి "ఐతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం" అని పరస్పర భిన్న స్వరూప స్వభావములు కలిగినవని శ్రుత్యంతరములచేత విధింపబడు చేతనాచేతనాత్మక సకల జగత్తు కార్య కారణభావముచేత శరీరశరీరి భావముచేత బ్రహ్మాత్మకమని తెలియపర చి తత్త్వమసి శ్వేతకేతోయని ప్రకృత పరామర్శ అయిన తత్ అనే శబ్ద ముచేత జగత్కారణమై తదను గుణములై సర్వజ్ఞత సర్వశక్త్యాది కళ్యాణ

గుణములకు ఆశ్రయమై జగచ్ఛరీరియైన పరబ్రహ్మను పరామర్శించి త్వం అనే అభిముఖ చేతనవాచకమైన శబ్దముచేత శ్వేతకేతువును సంబోధించి అసి యనే మధ్యమ పురుషాంత తిఙంత శబ్దముచేత తత్త్వం శబ్దార్థములకు ఐక్యము చెప్పినందున ఈ యభేదము ఐతదాత్మ్యం అని చెప్పనరీతిగా విశిష్టైక్యము గాని జీవబ్రహ్మ స్వరూపైక్యము కాదని స్పష్టపడుచున్నందున సద్విద్య విశిష్టాద్వైత ప్రతిపాదక మనుటకు సందేహము లేదు. ఈ విధముగా సద్విద్యయందు జగత్కారణ వస్తువు సత్ అనే పదముచేత చెప్పబడినది. శాఖాంతరమందు "బ్రహ్మవా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" అని జగత్కారణ వస్తువు బ్రహ్మశబ్దము చేత బోధించబడినది. మరియొక శాఖలో "ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" అని ఆత్మశబ్దముచేత కారణవస్తువును చెప్పియున్నది. జగత్కారణ వస్తునానాత్వము "నేహనానాస్తి" అనే శ్రుతిచేత నిషిద్ధము కనుక సత్, బ్రహ్మ, ఆత్మశబ్దములచేత బోధింపబడు కారణవస్తువు ఒకటిగానే ఉండవలెను.

అందుకు సత్తా విశిష్ట వస్తుమాత్ర వాచకమైన సచ్ఛబ్దమునకు కతిపయ వస్తువాచకమైన బ్రహ్మశబ్దమందు పర్యవసానమునున్ను చేతనాచేతన సాధారణమైన బ్రహ్మశబ్దమునకు చెతనవాచకమైన ఆత్మశబ్దమందు పర్యవసానమునున్నూ ఆత్మ పరమాత్మ సాధారణమైన ఆత్మశబ్దమునకు పరమాత్మైక సాధారణ వాచకమైన "ఏకోహవై నారాయణఆసీత్" అని మహోపనిషద్వాక్యగత నారాయణపదమందు పర్యవసాన మేర్పఱచి కారణ వాక్యములచేత నారాయణుడే నిఖిల జగత్కారణుడని శ్రీరామానుజ మునీంద్రులు వేదార్థ సంగ్రహమందు శాఖోపశాఖలుగా ఉపన్యసించినారు. ఆ యర్థమునే తచ్ఛిష్యాగ్రగణ్యులయిన శ్రీకూరత్తాళ్వాన్ పూర్వోక్త ప్రథమశ్లోక పూర్వార్థములో సాయించినారు.

నిస్తుల్యాధికం అనే ఉత్తరార్థ ప్రథమ పదముచేత శ్వేతాశ్వతరమందు "నతస్యకార్యం కరణం చ విద్యతే నతత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే" భగవంతునికి సృష్టికార్యమందు సహాయాపేక్ష లేదనిన్నీ భగవంతునికి సమానుడు అధికుడు లెడు అని ఇందుకు అర్థము. తైత్తరీయము "నైన

మూర్ధ్వం నతిర్యంచం నమధ్యే పరిజగ్రభత్ నతస్యేశే కశ్చన తస్యనామ మహద్యశః" ఈ భగవంతుని ఊర్ధ్వ మధ్యాధః ప్రదేశముల యందు తెలుసుకున్నవాడు లేడు. ఈ భగవంతునికి నియామకుడు ఎవ్వడును లేడు. నిఖిల జగన్నియమన రూపమయిన భగవంతుని యశస్సు వాచామ గోచరమని ప్రసిద్ధము అని అర్థము.

ఈ శ్రుతుల వల్ల సమానాధిక దరిద్రుడున్ను ఈవిధముగా స్వ సమాన వస్త్వంతర రహితుడగుటవలన అద్వితీయుడున్ను "రసోవైసః" "అమృతస్యైష సేతుః" ఇత్యాది ప్రకారము భోగ్యభూతుడున్ను "తస్య యథా కప్యాసం పుండరీక మేవమక్షిణీ" "జితంతే పుండరీకాక్ష" ఇత్యాది ప్రమాణరీతిగా పుండరీకాక్షుడున్ను విష్ణువక్షస్థల, స్థయా పశ్యతాం సర్వదేవానాం యయౌ వక్షస్థలం హరేః" "హ్రీశ్చతే లక్ష్మీశ్చపత్న్యౌ" "శ్రద్ధయా దేవో దేవత్వ మశ్నుతే" ఇత్యాదిరీతిగా శ్రియఃపతియైన సుందరబాహు స్వామిని ఆశ్రయించుచున్నారు, అని పూర్వోక్త శ్రుతులను హృదీకరించి ఈ శ్లోకమును అనుగ్రహిచినారు. పూర్వోక్త శ్రుతులలో "రసోవైసః" అనే శ్రుతికి ఆనందమయమయిన పరబ్రహ్మమే భోగ్యమని అర్థము॥ అమృతమువలె భోగ్యభూతుడైన తనకు తానే ప్రాపకుడని పై శ్రుతికి అర్థము లోతగు జలములో పుట్టి బలిష్ఠ నాళముతో కూడి సూర్యకిరణ వికసితమయిన తామర పుష్ప దళమువంటి నేత్రద్వయము కలవాడని కప్యాస శ్రుతికి అర్థము. శ్రీ భూదేవులిద్దరు నీకు భార్యలు అని పురుష సూక్త వాక్యమునకు అర్థము. "ఋత సత్య నేత్రం" అనే శ్రీ భాగవత స్థిత బ్రహ్మాది స్తోత్రపదములో చేరిన ఋత శబ్దమునకు అసావాదిత్యస్సత్యం అని సూర్యవాచక మయిన సత్యపద సాహచర్యమువల్ల చంద్రవాచకత్వమును అంగీకరించినట్లు మహాలక్ష్మీ దేవి నామమయిన లక్ష్మీ శబ్ద సాహచర్యమువల్ల హ్రీ శబ్దమునకు భూదేవీ వాచకత్వము వైదికులు అంగీకరించినారు. ప్రమాణాంతరముల యందు "వైకుంఠేతుపరే లోకే శ్రీ సహాయో జనార్దనః । ఉభాభ్యాం భూమి నీళాభ్యాం సేవితః పరమేశ్వరః" అని చెప్పియున్నది. "శ్రద్ధయా దేవో దేవత్వముశ్నుతే" అనే తైత్తిరీయ కాఠక

ప్రశస్త వాక్యమునకు ఆశ్రిత జనులకు భగవదాశ్రయణ శ్రద్ధా సంపాదకురాలగుటవల్ల శ్రద్ధా శబ్ద వాచ్యురాలైన లక్ష్మీదేవియొక్క సాహచర్యము చేతనే భగవంతునికి జగత్కారణత్వాది సంపత్సిద్ధి కలుగునని అర్థము.

2వ శ్లోకమునకు అర్థము, ఏ వస్తువును చేతనాచేతన రూపమైన ప్రపంచమునకు శేషి అనిన్నీ, తనకుతానే నియామకుడనిన్ని, అనగా, నిరంకుశ స్వతంత్రుడని, పరబ్రహ్మ యనిన్నీ, పురుషశబ్దవాచ్య డనిన్నీ పరంజ్యోతిః పరతత్త్వనారాయణ శబ్దాభిధేయుడనిన్నీ, బ్రహ్మ రుద్రేంద్రాది దేవతలు తన్నియామ్యులై తదనుగ్రహముచేత లభించబడిన విభూతి కలవారనిన్నీ, నిత్య నిర్దోషమైన శ్రుతి చెప్పుచున్నదో ఈ ప్రకారముగా జగత్ప్రసిద్ధమైన మహైశ్వర్య సంపన్నుడైన శ్రీ వానాచలవాసి భగవంతుడు సర్వాతిశాయిగా నుండును.

ఈ శ్లోకము సహస్ర శీర్షం దేవమిత్యాది నారాయణానువాకమును ప్రధానముగా చేసుకొని అవతరింపజేసినది.

ఈ అనువాకమునకు పూర్వానువాకమందు "యోదేవానాం ప్రదమం పురస్తా ద్విశ్వాధికో రుద్రో మహర్షిః । హిరణ్య గర్భం పశ్యత జాయమానం సనో దేవశ్శుభయా స్మృత్యా సంయునక్తు ।" ఇందుకు అర్థము, స్వరూప స్వభావ వికార రాహిత్యముచేత స్వరూప స్వభావ వికార సహితమైన చేతనాచేతనాత్మక ప్రపంచము కంటె ఉత్కృష్టుడై సంసార రోగ నివర్తకుడై అందుకు అనుగుణమైన సార్వజ్ఞ్య సత్యసంకల్పాది గుణసంపన్నుడగుటవల్ల మహర్షి శబ్దవాచ్యుడైన ఏ దేవుడు బ్రహ్మాది దేవతలలో ప్రధానుడై వ్యష్టిసృష్టికంటె పూర్వమందు ఉత్పన్నుడైన హిరణ్యగర్భ శబ్దవాచ్యుడైన చతుర్ముఖ బ్రహ్మను వ్యష్టిసృష్టికి ఉపయుక్తమైన సకల విధ జ్ఞానశక్తి సంపన్నుడనుగా కటాక్షించినాడో ఆ భగవంతుడు శుభకరమయిన సకల విధ శ్రియఃప్రదమైన పరిశుద్ధమయిన జ్ఞానమును మాకు కలుగజేయుగాక ।

ఈ ఋక్కుచేత చేతనా చేతనోత్కృష్టు డై సంసార నివర్తకుడై సర్వజ్ఞత్వాది గుణసంపన్నుడై "దివ్యో దేవ ఏకో నారాయణః" అనే శ్రుతి

రీతిని నారాయణ శబ్ద సమానాధికరణమైన దేవశబ్దవాచ్యుడైన భగవంతునికి చతుర్ముఖ దారణత్వమును చెప్పి, "యస్మాత్పరం నాపరమస్తి కించిత్, యస్మాన్నాణీయో నజ్యాయోస్తి కశ్చిత్, వృక్ష ఇవస్తబ్ధో దివితిష్ఠ త్యేక స్తేనేదం పూర్ణం పురుషేణ సర్వం॥ ఏ వస్తువు కంటె ఇతరమైన ఉత్కృష్ట వస్తువులేదో ఏ వస్తువు కంటె సూక్ష్మ పరిమాణముగల వస్తువేదో అవాప్త సమస్త కాముడగుటవలన పరిపూర్ణమై నిస్తరంగ సముద్రమువలె నిశ్చలమై పురుషశబ్దవాచ్యమైన అవస్తువు పరమాకాశమనే పరమస్థాన మందున్నది. ఆ వస్తువుచేత సర్వజగత్తు వ్యాపించబడియున్నది. ఈ ఋక్కుచేత చతుర్ముఖ కారణమయిన వానికి నిస్సమాభ్యధికత్వమును అణువయిన జీవుని కంటె అణుత్వమును, పృదివ్యాధులకంటె జ్యాయస్త్వమును, పరమాకాశ వర్తిత్వమును, నిఖిల జగదంతర్యామిత్వమును, ప్రతిపాదించి "నకర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః। పరేణ నాకం నిహితం గుహాయాం విభ్రాజతే యద్యతయో విశంతి" అనే శ్రీపతి విషయ విరక్త చిత్తము కలిగిన యతులు ఏ ప్రాప్య వస్తువును అనుభవించుచున్నా, ఏ ప్రాప్యవస్తువు ఊర్ధ్వలోకమునకు పై భాగమందు పరమాకాశమనే పరమ రహస్యస్థానమందు షాడ్గుణ్య పరిపూర్ణమై సూరిసేవ్యమై ప్రకాశించుచున్నదో ఆ ప్రాప్యవస్తువు కర్మానుష్ఠానముచేత ప్రజా ధనములచేత లభ్యముకాదు. సర్వ ధర్మ పరిత్యాగ పూర్వకమైన, భగవచ్ఛరణవరణమనే త్యాగము చేతనే అనుభవింపదగినది

పైన చెప్పిన భగవంతుడు శరణాగతికి లభ్యుడని చెప్పి ఈఅర్థమునే "వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా స్సన్యాసయోగా ద్యతయ శ్శుద్ధ సత్వాః। తే బ్రహ్మ లోకేతు పరాంతకాలే పరామృతా త్పరిముచ్యంతి సర్వే" పై ఋక్కు చేత వివరించి వేదాంత విజ్ఞానముచేత తత్త్వహిత పురుషార్థములను తెలుసుకున్నవారై సర్వ ధర్మ పరిత్యాగ పూర్వకమైన శరణాగత్యనుష్ఠానము చేత కలిగిన భగవదేకరక్షకత్వ విశ్వాసము కలిగి శుద్ధ హృదయులైనవారు ఆయుష్యాంత కాలమందు భగవల్లోకమైన పరమ పదమందు జన్మ జరా మరణాది వికార రహితుడైన పరవస్తువును పొంది

సంసారబంధ విముక్తులగుదురని ఇందుకు అర్థము.

దహరం విపాప్మం పరవేశ్మభూతం యత్పుండరీకం పురమధ్య సగ్గ్ స్థం। తత్రాపి దహరం గగనం విశోకస్తస్మిన్ యదంత స్తదుపాసి తవ్య మ్॥ ఉపాస్యుడైన భగవంతునికి పురభూతమయిన ఉపాసక శరీరముయొక్క మధ్యస్థితమై అల్పమై నిర్దోషమై సర్వోత్కృష్టుడయిన భగవంతునికి నివాసభూతమయిన ఏ హృదయ పుండరీకము కలదో ఆహృదయ పుండరీకమందు అతిసూక్ష్మమై అపహత పాప్మత్వాది గుణాష్టక విశిష్టమై ఆకాశమువలె అపరిచ్ఛిన్నమయిన బ్రహ్మస్వరూపమున్ను తద్గతమయిన గుణజాతమున్ను ఉపాసన చేయతగినది అనిన్ని ఈ ఋక్కుచేత శరణాగతికి ప్రాప్యుడైన భగవంతుడే అధికారి భేదము చేత హృదయ కమలమందు ఉపాస్యుడని చెప్పి ఈ విధముగా శరణాగతిచేత ఉపాసనచేత సాధ్యమయిననాడు సకల వేద బీజమయిన ఓంకారమనే ప్రణవమునకు ప్రకృతి అయిన అకారమునకు వాచ్యుడయిన మహేశ్వరుడని "యద్వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతేచ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః" అనే ఋక్కుచేత ప్రతిపాదించి అకార వాచ్యుడయిన ఈ మహేశ్వరుడే సహస్ర శీర్షత్వ సహస్రాక్షత్వ సహస్ర చరణత్వాది విశిష్టుడున్ను కారణ వాక్యస్థము లయిన అక్షర బ్రహ్మత్మతత్వ జ్యోతిఃప్రాణాకాశ శంభు శివేంద్రాది శబ్దవాచ్యుడయిన నారాయణుడే అని కారణ వస్తు బోధనాది శబ్దములతో నారాయణ శబ్దమును అవృత్తిగా సమానాధికరణము చేసి వానికే అంతర్బహిర్వ్యాప్తిని సముద్ర శాయిత్వమును హృదయ కమలోపాస్యత్వమ్మును దివ్య మంగళ విగ్రహ యోగమును బహ్మ రుద్రేంద్రాదులకు తద్విభూతి త్వముల ముక్త ప్రాప్యత్వమును ప్రతిపాదించి ఈ పూర్వోక్తార్థ సంగ్రాహకమయిన విష్ణు గాయత్రీ మంత్రముతో నారాయణానువాకము పూర్తికాబడినది.

"యద్వేదాదౌ" అను శ్రుత్యర్థమును వేదార్థ సంగ్రహమందు శ్రీ రామానుజ మునీంద్రులు ప్రసాదించియున్నారు. అయమర్థః। సర్వస్య వేదజాతస్య ప్రకృతిః ప్రణవ యుక్తః ప్రణవస్య చ ప్రకృతి రకార,

ప్రణవ వికారో వేదః స్వ ప్రకృతి భూతే ప్రణవే లీనః తస్య ప్రణవ ప్రకృతి భూతస్య అకారస్య యః పరః వాచ్యః స ఏవ మహేశ్వర ఇతి । సర్వ వాచక జాత ప్రకృతి భూతాకారవాచ్య సర్వవాచ్య జాత ప్రకృతి భూత నారాయణో యః స మహేశ్వర ఇత్యర్థ ఇతి । యథోక్తం భగవతా। "అహంకృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా । మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ । అక్షరాణా మకారోస్మి ॥ అఇతి బ్రహ్మ ఇతి శ్రుతేః అకారోవై సర్వావాక్" ఇతిచ వాచక జాతస్యాకార ప్రకృతిత్వం వాచ్యజాతస్య బ్రహ్మ ప్రకృతితత్వంచ సుస్పష్టం. అతః బ్రహ్మణః అకార వాచ్యతా ప్రతిపాదనాత్ అకారవాచ్యో నారాయణ ఏవ మహేశ్వర ఇతి సిద్ధం" అని —

[పూర్వపక్షము]

ఈ శ్రుతి వాక్యమందు అకారవాచ్యుడు మహేశ్వరుడని చెప్పినందుచేతను, "సర్వైశ్వర్య సంపన్న స్సర్వేశ్వర శ్శంభురాకాశ మధ్యే ధ్యేయః" సకల విధైశ్వర్య సంపన్నుడై సర్వ నియామకుడైన శంభు శబ్ద వాచ్యుడే హృదయాకాశ మధ్యమందు ధ్యేయుడు అని అథర్వణ మందు చెప్పియుండుటచేతను శ్వేతాశ్వతరమందు "యదా తమస్తన్న దివానరాత్రిః నసన్న చాసత్ శివ ఏవ కేవలః" "సర్వాననశిరోగ్రీవ స్సర్వ భూత గుహాశయః । సర్వవ్యాపీచ భగవాన్ తస్మాత్సర్వ గతశ్శివః" ఏకాలమందు తమస్సుగాని దివారాత్రములుగాని సదసత్తులుగాని లేవో ఆ కాలమందు శివుడు మాత్రమే ఉన్నాడు. సహస్రముఖుడు సహస్రశీర్షుడు, సహస్ర కంఠుడు సర్వ భూత హృదయస్థుడు సర్వవ్యాపకుడు అయిన భగవంతుడు శివుడని చెప్పుట చేతను, శివ శంభు మహేశ్వరాది శబ్దములు అమర కోశాదుల యందు పార్వతీపతి అయిన రుద్రునికి సమాఖ్యగా ఉండుట చేతనున్ను, అకార వాచ్యుడైన మహేశ్వరుడు పార్వతీపతి త్రిపుర సంహారి, సర్వజ్ఞుడున్ను అయిన రుద్రుడే అని కొందరు అభిప్రాయపడుదురు. ఆ అభిప్రాయము – నారాయణునినే పరమ కారణత్వమును బ్రహ్మ రుద్రాదులకు నారాయణాదుత్పత్తిని కర్మ వశ్యత్వము మొదలగు పరత్వ విధిరో

ధర్మములను బోధించెను. శ్రుతులకు తదుప బృంహణములైన స్మృతీ హాస పురాణములకు మిక్కిలి విరుద్ధము. అది ఎట్లనిన;

మహార్థమును చెప్పుటవలన మహోపనిషత్ అని ప్రసిద్ధమహా నారాయణోప నిషత్తునందు "ఏకోహవై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానో నేమేద్యావా పృధివీత్యాది, స ఏకాకీ నరమేత" అనే గ్రంథముచేత సకల వ్యష్టి సమష్టి పదార్థ శూన్యమైన సంహార కాలమందు నారాయణుడు ఒక్కడే యున్నాడని చెప్పియుండుట చేతనున్ను, సుబాలోప నిషత్తునందు "అపహత పాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" అని అపహత పాప్మత్వాది గుణాష్టక విశిష్టుండై దివ్యస్థాన వర్తియైన నారాయణునికే దేవశబ్ద వాచ్యత్వమును చెప్పి "తమః పరేదేవ ఏకీభవతి" అని నామరూప విభాగా నర్హ సూక్ష్మవ స్థాపన్న చేతనాచేతన సమష్టికి ఆ దేవునియందు లయమును చెప్పినందు చేతనున్ను, నారాయణోప నిషత్తునందు అథ పురుషోహవై నారాయణోఽ కామయ తేత్యాది, సవిష్ణురేవ భవతీత్యంత గ్రంథముచేత" శ్రు॥ పూర్వమేవా హమిహా సమితి తత్పురుషస్య పురుషత్వం" సకల పదార్థముల కంటె పూర్వమందు ఉన్నవాడు గనుక పురుషుడు అని చెప్పిన అరుణశ్రుతి రీతిగా పురుష శబ్ద వాచ్యుడైన నారాయణుని వల్లనే సకల దేవతాది పదార్థ సృష్టిని వానికే లయస్థానత్వమును చెప్పియుండుట చేతనున్ను, మనుస్మృతి ప్రథమాధ్యాయమందు మహర్షుల చేత వర్ణాశ్రమ ధర్మములను తెలుసుకొనుటకు ప్రశ్న చేయబడిన అప్రాగ్రగణ్యుడయిన మనుమహర్షి పై గ్రంథములచేత వర్ణాశ్రమ ధర్మ స్వరూపములను విశేషముగా బోధింపదలచి ధర్మములచేత ఆరాధ్యమైన భగవత్స్వరూపమును ముందుగా తెలియ పరచుటలో "ఆసీదిదం తమో భూతం అప్రజ్ఞాత మలక్షణం। అప్రతర్క్య మవిజ్ఞేయం ప్రసుప్త మివ సర్వతః" ఇత్యాది సప్త శ్లోకిలో ఈ ప్రథమ శ్లోకముచేత సంహారావస్థను ప్రస్తావించి స్థూలమై చేతనా చేతనాత్మకమైన జగత్తుకు తమశ్శబ్ద వాచ్యమైన సూక్ష్మావస్థాపత్తి రూప లయమును చెప్పి "తతస్స్వయం భూర్భగవాన్ అవ్యక్తో వ్యంజయ

న్నిదం। మహా భూతాది వృత్తౌజాః ప్రాదురాసీత్తమోనుదః యో సా వతీం ద్రియ గ్రాహ్య స్సూక్ష్మోఽ వ్యక్త స్సనాతనః। సర్వ భూతమయోఽచింత్య స్స ఏష స్స్వయముద్బభౌ," "సోభిధ్యాయశరీరాత్స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అపఏవ ససర్జాదౌ తాసు బీజ మపాసృజత్। తదండ మభవ ద్ధైమం సహస్రాంశు సమప్రభం। తస్మిన్ జజ్ఞే స్వయం బ్రహ్మ సర్వలోక పితామహః। ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపోవై నరసూనవః। తా యదస్యా యనం పూర్వం తేన నారాయణస్స్మృతః॥"

అవిభక్త తమశ్శరీరకుడై సర్వజ్ఞత్వ సర్వ శక్తిత్వాది గుణ సంప న్నుడై ఏకాకియైన పరమపురుషుడు స్వ శరీరమైన సూక్ష్మ తమస్సునువ్య క్తముగా చేయదలచి అనగా మహాభూతములు మొదలగు ఏకవింశతి తత్వములుగా వికరింప జేయదలచి అవిభక్తమైన తమస్సును తానే ప్రే రణ చేసెను.

నిత్యుడై సూక్ష్మ తమశ్శరీరకుడై ఇంద్రియ గోచరుడు కాని వాడెవడో వాడే వ్యక్తప్రకృతి శరీరకుడై సర్వ భూత మయుడై స్వయ ముగా బయలువెడలెను. అట్టి పరమ పురుషుడు వ్యష్టి సృష్టిని చేయ దలచినవాడై చేతన గర్భమై స్వశరీరమైన వ్యక్త ప్రకృతి వల్ల పంచ భూత ములను సృష్టించి వానియందు పరస్పర సమ్మేళనము వలన ఒక సామర్థ్యము కలిగించెను. పిమ్మట పరస్పర మిళితములైన పంచ భూత ముల వలన అండమును సృష్టించి ఈ అండమందు దేవ మనుష్యాది వ్యష్టి సృష్టి కర్తయై రజోగుణ ప్రధానుడైన చతుర్ముఖ శరీరకుడుగా ఆవి ర్భవించెను. పూర్వోక్తములైన సమష్టి వ్యష్టి పదార్థములనే నారములకు కారణమయినవాడు గనుక నారాయణుడు అని కారణవస్తువుగ చెప్పబడి నాడు. ఈ శ్లోకముల చేత చతుర్ముఖ సృష్టికి కారణమయినవాడు నారా యణుడు అని చెప్పిఉండుట చేతనున్ను, ఈ స్మృతియందే అంతమందు "ప్రశాసితారం సర్వేషాం అణీయాంస మణీయసాం। రుక్మాభం స్వప్నధీ గమ్యం విద్యాత్తు పురుషం పరం॥" సకల భూతములకు అంతః ప్రవేశము చేత నియామకుడున్ను, సకలాఽ చేతనులయందు వ్యాపించియుండుట చేత

సూక్ష్మములైన చేతనులయందు వ్యాపించుటచేత వానికంటె సూక్ష్ముడున్ను, ఆదిత్యవర్ణుడున్ను విశదతమ ప్రత్యక్షతాపన్నమైన అనుధ్యానమునకు గోచరుడైన పరమ పురుషుని ధ్యానించవలెను, అని చెప్పి "ఏనమేకే వదం త్యగ్నిం మరుతోన్యే ప్రజాపతిం। ఇంద్రమేకే పరేప్రాణ మపరే బ్రహ్మ శాశ్వతం" అని నారాయణ శబ్దవాచ్యుడై సర్వాంతర్యామిత్వముచేత సర్వ నియామకుడై అప్రాకృత దివ్య విగ్రహ విశిష్టుడై భక్తిలభ్యుడయిన పరమ పురుషుడు వేద శాఖాభేదములచేత అగ్ని, మరుత్, ప్రజాపతి, ఇంద్ర, ప్రాణ, బ్రహ్మ శబ్దములచేత ప్రతిపాదింపబడుచున్నాడని చెప్పి స బ్రహ్మ సశివస్సేంద్ర ఇత్యాది నారాయణాను వాకార్థము ఉపబృంహ ణము చేయబడినది. ఈ మనుస్మృతికి అనుగుణముగానే ఇతర స్మృ తులకు అర్థనిర్ణయము చేయవలెనుగదా! "మన్వర్థ విపరీతాతు యాస్మృతి స్సానశస్యతే" అనే ప్రమాణమున్ను, స్మృతి ప్రమాణములున్ను, కారణ వస్తువు నారాయణుడే అని చెప్పెను.

ఇతిహాసముల యందు "సృష్ట్వాపారం తోయ మంతస్థితోహం యేన స్యాన్మేనామ నారాయణేతినారాయణో జగన్మూర్తిః — ధ్యేయో నారాయ ణస్సదా॥ భారతమందును, జగత్సృష్టి చేసి, జగదంతర్యామియై జగచ్ఛరీ రియై సర్వశాస్త్రవేద్యుడయిన నారాయణుడే ధ్యేయవస్తువు అని చెప్పి యున్నది. శ్రీ రామాయణమందు—యో బ్రహ్మాణాం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై। యన్నాభీ పద్మాద భవ న్మహాత్మా ప్రజాపతి ర్విశ్వసృద్విశ్వరూపః । అజస్యనాభా వధ్యేకమర్పితం యస్మి న్నిదం విశ్వం భువన మధిశ్రితం। సప్రజాపతిరేకః పుష్కరపర్ణే సమ భవత్॥ ఇత్యాది శ్రుతులకు ఉపబృంహణమైన "సంక్షిప్య హి పురా లో కాన్ మాయయా స్వయమేవతు। మహార్ణవే శయానోప్సు మాం త్వం పూ ర్వవేజీజనః। పద్మే దివ్యేర్క సంకాశేనాభ్యా ముత్పాద్యమామపి। ప్రాజా పత్యం త్వయాకర్మ మయి సర్వం నివేశితం" అనెడి ప్రమాణములచేత నారాయణావతారమయిన శ్రీరాముల వారికే జగత్సంహారకత్వమును, జగ త్సృష్టికి కర్తృత్వమును చెప్పి ఉండుటచేతను, అట్టి నాభికమలమందు

సృష్టుడైన చతుర్ముఖ బ్రహ్మ యుద్ధకాండలో "భవన్నారాయణోదేవః" అని రాములవారినే నారాయణుడు అని స్తవారంభములో చెప్పుచేటతను, బాలకాండలో – "అధ నారాయణోదేవో నియుక్తస్సుర సత్తమైః" అయోధ్యకాండలో, సహిదేవైరుదీర్ణస్య రావణస్య వధార్థిభిః । అర్థితో మానుషే లోకే జజ్ఞే విష్ణు స్సనాతనః" అనిన్నీ, శ్రీరాములవారు నారాయణావ తారమని చెప్పుట చేతనున్ను, జగత్కారణ వస్తువు నారాయణ శబ్ద వాచ్యమసుటకు సందేహము లేదు అకారమున్నూ "అఇతి భగవతో నారాయణస్య ప్రథమా భిధానం, అకారో విష్ణు వాచకః, అ ఇతి బ్రహ్మ" ఇత్యాది ప్రమాణములచేత అకార వాచ్యుడు నారాయణ శబ్దవాచ్యుడు ఒకడేనని స్పష్టమగుచున్నందున అకార వాచ్యుడు మహేశ్వరుడు అని చెప్పిన "యః పర స్స మహేశ్వరః" అనే వాక్యమందు మహేశ్వర శబ్దము "తమీశ్వరాణాం పరమం మహేశ్వరం – పరః పరాణాం పరమః – పరః పరాణాం సకలానః యత్ర క్లేశాదయ స్సంతి పరావరేశే–పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః । విష్ణు నామా స వేదేషు వేదాంతేషు చ గీయతే। " ఇత్యాది ప్రమాణాను గుణముగా యోగశక్తి చేత షడ్గుణైశ్వర్య సంపన్నుడయిన నారాయణునినే చెప్పును.

ఈ యర్థమును స్పష్టము చేయుటకే "సహస్రశీర్ష" మిత్యాది పై అనువాకము అరబ్ధమైనది. "రూఢిర్యోగ మప హరతి" అను న్యాయము చేత రూఢి శక్తి యోగశక్తి కంటె బలిష్ఠమయినను పార్వతీపతి యైన రుద్రునికి కర్మ వశ్యత్వ. తన్మూలక జనిమత్వ, బ్రహ్మ శిరశ్ఛేతృత్వ మూల పాతకాశ్రయత్వాదికము చేత జగత్కారణత్వమునకు నిరూపకమైన రూఢిశక్తి స్నుహి వృక్షమందు మహా వృక్షశబ్దము బాధితశక్తి కలదైనట్లు బాధితము. ఇందుకు అభియుక్త వచనము "మహావృక్ష సమాఖ్యావత్ బలవన్మాన బాధితా । మహేశ్వర మహేంద్రాది సమాఖ్యాప్యత్ర నిష్ఫలా॥" అని. కావున నిఘంటు ప్రమాణముచేత శ్రుతిగతమయినమహేశ్వర శబ్దమునకు పార్వతీపతి యని అర్థము చెప్పకూడదు. పూర్వోదాహృత ప్రమాణములచేత షడ్గుణైశ్వర్య సంపన్నుడున్ను, సర్వనియామకుడున్ను

హృదయ పుండరీక ఆకాశమందు ఉపాస్యుడు నారాయణుడే. అని స్పష్ట మైనందున అధర్వణ శ్రుతివాక్యగతమైన "సకల ఫల ప్రదోహి విష్ణుః" అని సకల ఫల ప్రదత్వ బోధక విష్ణు ధర్మోత్తర సచివమైన "శంభవత్యస్మాదితిశంభుః" అనే వ్యుత్పత్తి సిద్ధమై "స్వయం భూ శ్శంభు రాదిత్యః" అని శ్రీ విష్ణు సహస్ర నామాధ్యాయ పఠితమైన శంభు శబ్దమున్ను, కారణ వాక్యైక కంఠ్యము చేత నారాయణ బోధకమే. ఈ శ్రుతి వాక్యమునకు పూర్వ వాక్యమందు "బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాస్తే సర్వేసంప్ర సూయంతే" అని బ్రహ్మరుద్రులకు ఉత్పత్తి చెప్పియున్నది. బ్రహ్మ రుద్రోత్పాదకునికే కారణత్వమున్ను, ధ్యేయత్వమున్ను, సకారణము. "కారణంతుధ్యేయః" అని చెప్పినందునన్ను శంభుశబ్దము నారాయణ బోధకమే. పూర్వ వాక్యమందు విష్ణు సృష్టి చెప్పినను ఆసృష్టి "అజాయమానో బహుధా విజాయతే – బహు నిమేవ్యతాతీని" ఇత్యాది శ్రుతి స్మృతి వాక్యాంతర సాహాయ్యముచేత స్వేచ్ఛాధీనమై లోక రక్షణార్థమైన విష్ణ్వాద్యవతార రూపమని అభిజ్ఞులు నిర్ణయిచినారు. ఇందుకు శ్రీరామాయణ ప్రమాణము. శ్లో॥ తతస్త్వమసి దుర్ధర్షస్తస్మా ద్భావాత్సనాతనాత్। రక్షార్థం సర్వ లోకానాం విష్ణుత్వముప జగ్మివాన్। అదిత్యాం వీర్యవాన్ పుత్రః భ్రాతౄణాం వీర్యవర్ధనః। సముత్పన్నేషు భూతేషు తేషాం సాహ్యాయ కల్ప్యసే। సత్వముజ్జస్యమానాసు ప్రజాసు జగతాం వర। రావణస్య వధా కాంక్షీ మానుషీషు మనోదధాః॥" చతుర్ముఖుడనే నన్ను సృష్టించి సర్వ నియంతవైన నీవే నీయొక్క అప్రాకృత దివ్య విగ్రహమును దేవాదుత్పన్న ప్రదీపమువలె విష్ణు వామన రామ రూపముగా అవిర్భవింప చేసినావని ఈ ప్రమాణములకు అర్థము.

శ్రీ విష్ణు పురాణమందున్ను, "సృష్టి స్థిత్యంత కరణీం బ్రహ్మ విష్ణు శివాత్మకాం। ససంజ్ఞాం యాతి భగవాన్ ఏక ఏవ జనార్దనః" అని జనార్దన శబ్ద వాచ్యుడైన నారాయణుడే స్థితియనే రక్షణార్థమై విష్ణు సంజ్ఞను పొందునని చెప్పియున్నది. "శ్లో॥ బ్రహ్మేశ మధ్యగణనా గణనార్క పజ్క్తా వింద్రానుజత్వ మదితేస్త నయత్వ యోగాత్। ఇక్ష్వాకువంశ

యదువంశ జనిశ్చ హంత శ్లాఘ్యాన్యమ్యూ నుపమన్య సరస్య ధామ్న॥" అని శ్రీ కూరకుల నాధులును, "మధ్యే విరించి గిరిశం ప్రధమావ తారః" అని తత్పుత్రులైన పెరియ భట్టరు వారున్ను విష్ణ్వవ తారము రక్షణార్ధ ముగా బ్రహ్మ రుద్ర సహ పఠితమని సాయించియున్నారు. కనుక విష్ణు త్పత్తి స్వేచ్ఛావతార రూపమేగాని బ్రహ్మదుల యుత్పత్తి వలె కర్మ కృతము బ్రహ్మదుల యొక్క ఉత్పత్తి బహు ప్రమా ణములచేత సిద్ధము. బ్రహ్మోత్పత్తికి శ్రుతి ప్రమాణములు కొన్ని కనపరచడమైనది. రుద్రోత్పత్తికిన్ని "నారాయణాద్రుద్రో జాయతే.-విరూ పాక్షాయ బ్రహ్మణః పుత్రాయ – బుద్బుద్యా క్షక శ్యాలపాణిః పురుషో జాయత – రుద్రయత్తే జనిమచారు చిత్రం - తవ శ్రియేమరుతో మార్జ యంత – పదం యద్విష్ణోరుప మాన్యధాయి దివ్యంనామపాసి గోనాం" అని ఋగ్వేద వచనము. ఓ రుద్రుడా! నీయొక్క పాపక్షయార్ధమై దేవ తలు ఊర్ధ్వలోకమందు జాపబడిన శ్రీపాదమును క్షాళన చేసినారు. నీవు న్ను మంత్ర రహస్యమైన రామతారక మంత్రమును స్వాను సంధానము చేత పరోపదేశముచేత కాపాడుచున్నావు. అందువల్ల నీ జన్మ సుంద రము, చిత్రము. మరియు "యుగకోటి సహస్రాణి విష్ణు మారాధ్య పద్మభూః పునస్త్రైలోక్య ధాతృత్వం ప్రాప్తరానితి శుశ్రుమః। ఏతా దేవౌ విబుధ శ్రేష్ఠౌ ప్రసాద క్రోధ జాన్మతౌ। తదాదర్శిత పంధానౌ సృష్టి సం హార కారకౌ" "మహాదేవ స్సర్వమేధే మహాత్మా హుత్వాత్మానం దేవదేవో బభూవ" ఇత్యాది బహుప్రమాణములు బ్రహ్మరుద్రాదులకు సకల విధై శ్వర్యములను ఇచ్చినవారు నారాయణుడే గనుక శంభు శబ్దమున్ను ఈ పూర్వోక్త అర్ధ విశేషమును బట్టి నారాయణునికే బోధకము.

ఇదిగాక "శంభూ బ్రహ్మ త్రిలోచనౌ" అనే నిఘంటు వాక్యముల చేత శంభు శబ్దము చతుర్ముఖ వాచకముగానున్ను ఉన్నందున సాధా రణము గనుక శ్రుతిస్థమైన శంభుశబ్దము రుద్రునికే వాచకమనుటకు శక్యము కాదు. బ్రహ్మవాచకమని చెప్పేఎడల కారణబ్రహ్మ నారాయ ణుడేగాని చతుర్ముఖుడు కాడుగదా. "శ్లో॥ యత్తత్పద్మ మభూత్పూర్వం

తత్ర బ్రహ్మవ్యజాయత। బ్రహ్మణశ్చాపి సంభూతశ్శివ ఇత్యవధార్యతాం" అనే ఉపబృంహణ వచనముచేతనున్ను, ఏతదుప బృంహ్యములైన పూర్వోక్త శ్రుతివచనముల చేతనున్ను శివునికిన్ని కల్పభేదముచేత నారాయణాదుత్పన్నీ చతుర్ముఖాదుత్పత్తిన్ని చెప్పి యున్నందున శ్వేతాశ్వతర శ్రుతిస్థమైన శివశబ్దమున్ను పార్వతీపతిని చెప్పదు. "శ్లో" పవిత్రాణాం పవిత్రం యో మంగళానాంచ మంగళం। మమాసు మాంగళ్య వివృద్ధయే హరిః" ఇత్యాది ప్రమాణముల చేత మంగళ స్వరూపుడున్ను సర్వ మంగళావహుడైనందున శివశబ్ద వాచ్యుడైన నారాయణునికే వాచకము.

నిఘంటువులో శివం భద్రం అని మంగళ శబ్ద పర్యాయముగా ప్రయోగింపబడుట చేతను పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ యుక్తమైన శివ శబ్దము "శివాస్తే సంతు పంథానః – శివస్సాలీ స్త్రియాంశివా – శివం కర్మాస్తు" అని సాధారణముగా వ్యవహరింప బడుట చేతను, "మహాన్ ప్రభుర్వై పురుష స్సత్వ స్యైష్య ప్రవర్తః -తేనేదం పూర్ణం పురుషేణసర్వం" అని ఈప్రకరణమందు శివశబ్దమునకు పురుషశబ్ద సాహచర్యముచేతనున్ను పురుషశబ్దము "సహస్రశీర్షా పురుషః – అవ్యక్తాత్పురుషః – పురుషాన్నపరం కించిత్ – పురిశయం పురుష మాకతే – విద్యుతః పురుషాధి" ఇత్యాది స్థలముల యందు భగవద్వాచకముగా నుండుటచేతనున్ను "శ్లో॥ భగవానితి శబ్దోయం తథాపురుష ఇత్యపి। నిరుపాధీ చ వర్తేతే వాసుదేవే సనాతనే" అని మహర్షి వచనము పురుష శబ్దమునకు వాసుదేవ వాచకముగా నిశ్చయించుట చేతనున్ను, "శివ ఏవ కేవలః" అనే శివశబ్దము స్వప్రకరణపఠితమైన పురుషశబ్దమునకు వాచ్యమైన నారాయణునికే వాచకము. "సర్వగత శ్శివః" అనే వాక్యమందు శివశబ్దము సహస్రాక్షత్వాది ధర్మ విశిష్టుడైన భగవంతుడు సర్వవ్యాప్తుడైనను భగవంతునికి సర్వవ్యాప్తివల్ల తద్గత దోష స్పర్శ లేదు, అని చెప్పును గాని శివ కారణత్వము చెప్పదు. ఈ యర్థము చెప్పినయెడల "సర్వవ్యాపీ సర్వగతః అనే శబ్దములకు పునరుక్తి దోషము ఉండదు ఈ విధముగానె శివకారణత్వమును ఆభాసింప జేసె శ్రుత్యాది వాక్యములకు అర్థ నిర్ణయము చేయతగి యుండును. కాబట్టి మహేశ్వర

శంభు శివ శబ్దములు అకారవాచ్యుడైన నారాయణునికే వాచకములు గనుక శ్రీ రామానుజ మునీంద్రులు ఇట్టి యర్థమును హృదీకరించుకొని "అకార వాచ్యో మహేశ్వర ఏవ నారాయణః" అని నిర్ణయించినారు. కనుక ఈ విషయమై సంశయ విపర్యయములను పొందకూడదు.

ఈ విధముగా "యద్వేదాదౌ" అనే శ్రుతివాక్యముచేత అకార వాచ్యుడుగా చెప్పబడిన మహేశ్వరుడైన నారాయణుని పారమ్యమును బోధించుటకై "సహస్రశీర్షం" ఇత్యాది విష్ణుగాయత్ర్యంతమైన అనువాకము అవతరించినది. ఈ యనువాకము బ్రహ్మసూత్రము తృతీయాధ్యాయ తృతీయ పాదస్థమైన లింగ భూయస్త్వాధి కరణమునకు విషయవాక్యముగా శ్రీ రామానుజ మునీంద్రుల చేత ఉదహరింప బడినది. ఈ యనువాక మందు సర్వబ్రహ్మ విద్యలయందు ఉపాస్యమైన పర దేవతకు వాచక ముగా నున్న అక్షర–శివ–శంభు–పరబ్రహ్మ–పరంజ్యోతిః–పరతత్వ–పర మాత్మాది శబ్దములతో నారాయణశబ్దమును సమానాధికరణముచేసి "అక్ష రం పరమం ప్రభుం–శాశ్వతం శివమచ్యుతం – సముద్రేన్తం విశ్వ శంభు వం–నారాయణ పరంబ్రహ్మ–నారాయణ పరోజ్యోతిః ఆత్మా నారాయణః పరః–అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః–తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః - స బ్రహ్మ స శివ స్సేంద్ర స్సోక్షరః పరమ స్స్వరాట్" అని అక్షర శివాది శబ్దవాచ్యునికి నారాయణత్వమును విధించి ఈ నారాయణుడే సకల చేతనాచేతనముల యందు లోపల వెలు పల వ్యాపించి యున్నాడనిన్నీ, సముద్ర శాయిగా ఉన్నాడనిన్నీ, జగద్వ లక్షణుడనిన్నీ, పాప నివర్తకుడనిన్నీ; బ్రహ్మ రుద్రాదులు విభూతిగా కల వాడు గనుక వారికి నియామకుడనిన్నీ, హృదయార వింద కుహర నివాసి యనిన్నీ, మయూర కంఠ సదృశ దివ్యకాంతి కలిగిన నిత్యా ప్రాకృత దివ్య మంగళ విగ్రహము కలవాడనిన్నీ, జగ చ్ఛరీరకుడనిన్నీ, సర్వజ్ఞత్వాది గుణా కరుడనిన్నీ ప్రతి పాదించిన మహోప నిషత్తు ను, సుబాలోపనిషత్తును సహాయముగా ఉంచుకొని ఈ నారాయణాను వాకముచేతను, బోధాయనాది మహర్షులు పర వస్తువును నిర్ణయించి

నందున శ్రీ రామానుజ మునీంద్రులున్ను వారి మార్గమునే అవలంబించి నారాయణుడే పరదేవతయని స్థాపించినారు.

శ్రీ రామానుజ మునీంద్రులు శ్రీ భాష్యారంభమందు "భగవద్బోధాయన కృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్ర వృత్తిం పూర్వాచార్యాస్సం చిక్షిపుః। తన్మతాను సారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాంస్యంతే" అని వ్రాయించి నందున శ్రీ రామానుజ మునీంద్ర సిద్ధాంతము మహర్షి నిర్ణీతముకాని స్వబుద్ధి కల్పితము కాదు.

వీరి శిష్యాగ్రగణ్యులైన శ్రీ కూరకులనాథులు శ్రీ వైకుంఠ స్తవములో "శ్లో॥ యన్మూలకారణ మబుధ్యత సృష్టి వాక్యైః బ్రహ్మేతివా సదితివాత్మగిరాథవా తత్। నారాయణ స్త్వితి మహోపనిషద్బవీతి సౌబాలకీ ప్రభృత యో ప్యను జగ్మురేనాం"" అని కారణ వాక్యములందు సత్, బ్రహ్మ ఆత్మాది శబ్దములచేత ఏవస్తువు జగత్తులకు మూలకారణముగా చెప్ప బడినదో ఆ వస్తువు నారాయణుడే అని మహోపనిషత్తు చెప్పినది. సుబాల శ్రుతిన్నీ ఈ ఉపనిషత్తునే అనుసరించినది అని వ్రాయించియున్నారు.

శ్లో॥ పృథివ్యాద్యాత్మాంతం నియమయతి య స్తత్త్వ నికరం
తదంతర్యామీ తద్వపుర విదిత స్తేన భగవాన్।
స ఏవ స్వైశ్వర్యం నవిజయ హదశేషం వనగిరిం
సమధ్యాసీనో నో విశతు హృదయం సుందర భుజః॥

ఎవరు భూమి మొదలు ఆత్మ పర్యంతమైన తత్త్వ సముదాయమునకు అంతర్యామియై ఆసముదాయము శరీరముగా కలవాడై ఆవస్తువులచేత తెలియబడనివాడై ఈ పదార్థములను నియమించుచున్నాడో ఆ ఈ భగవంతుడు సకలమైన తన ఐశ్వర్యమును విడువనివాడై వనాచలమును అధిష్ఠించి యున్నాడు. అట్టివాడు మా హృదయమందు ప్రవేశించుగాక యని అర్థము. ఈ శ్లోకము బృహదారణ్యకమైన అంతర్యామి బ్రాహ్మణమను సుబాలోపనిషత్తును ప్రధానముగా చేసి అవతరింపబడినది.

బృహదారణ్యకమందు పంచమాధ్యాయ సప్తమ బ్రాహ్మణమందు " యాజ్ఞవల్క్యాంతర్యామిణం మే బ్రూహి" అని యాజ్ఞవల్క్యుని

గూర్చి ఉద్దాలక ప్రశ్నను ఉపక్రమించి అందుకుత్తరముగా "యః పృథి వ్యాం తిష్ఠన్ పృథివ్యా అంతరో యం పృథివీనవేద — యస్య పృథివీ శరీ రం యః పృథివీ మంతరోయమ యతి ఏష త ఆత్మాంతర్యామ్య మృతః యోప్సుతిష్ఠన్, యోగ్నౌతిష్ఠన్, యోంతరిక్షేతిష్ఠన్, యోవాయౌతిష్ఠన్, యోదివి తిష్ఠన్, యో ఆదిత్యే తిష్ఠన్, యోదిక్షు తిష్ఠన్, యశ్చం ద్రతారకే తిష్ఠన్, య ఆకాశే తిష్ఠన్, యస్తమసి తిష్ఠన్, యస్తేజసి తిష్ఠన్, యస్సర్వేషు భూతేషు తిష్ఠన్, యః ప్రాణేతిష్ఠన్, యో వాచి తిష్ఠన్, య శ్చక్షుషి తిష్ఠన్, యశ్శ్రోత్రే తిష్ఠన్, యో మనసి తిష్ఠన్, యస్త్వచి తిష్ఠన్ యో విజ్ఞానే తిష్ఠన్. (మాధ్యందిన పాఠమందు) య ఆత్మని తిష్ఠన్, యో రేతసి తిష్ఠన్, రేతసోంతరో యం రేతో నవేద యస్య రేతశ్శరీరం యో రేతోం తరో యమ యత్యేషతఆత్మాంతర్యామ్యమృతః" అని ఇరవైఒక్క పర్యాయ ములందు పృథివ్యాది సకల తత్త్వాంతర్యామియైన వాడే నీకు అంతర్యా మిగా నిరుపాధికమైన అమృతత్వము కలవాడని ఉత్తరపూర్తిచేయబడినది.

జీవాత్మయున్ను, జరా మరణాది వికార శూన్యుండగుట వలన అమృత శబ్ద వాచ్యుడైనను, వానికి సర్వాంతర్యామిత్వము సంభవింపదు గనుకనున్ను, వానిఅమృతత్వము భగవనిరుపాధికము గనుక నిరుపాధికమైన అమృతత్వము కలవాడు పరమాత్మయని చెప్పదగినది ఇతర శ్రుతుల యందున్ను, "యత్తచ్ఛాంత మజర మమృత మభయం బ్రహ్మేతి - అ మృత స్యైష సేతుః" ఇత్యాదిగా పరబ్రహ్మను అమృత శబ్దము చెప్పి యున్నది.

సుబాలోపనిషత్తునందు ఏడవ ఖండమందు, బృహదారణ్య కాంతర్యామి బ్రాహ్మణముయొక్క అర్థమునే "అంతశ్శరీరే నిహితో గుహా యా భుజ ఏకోనిత్యోయస్య పృథివీ శరీరం — యః పృథివీ మంతరే సంచ రన్, యం పృథివీ నవేద — యస్యాపశ్శరీరం -యస్య తేజశ్శరీరం—యస్య వాయుశ్శరీరం - యస్యాకాశశ్శరీరం—యస్య మన శ్శరీరం — యస్య బుద్ధి శ్శరీరం, యస్యాహం కార శ్శరీరం — యస్యచిత్తం శరీరం, యస్యావ్యక్తం శరీరం, యస్యాక్షరం శరీరం, యస్యమృత్యు శ్శరీరం, యో మృత్యుమంతరే

సంచరన్ – యం మృత్యుర్న వేద – స ఏష స్సర్వ భూతాంతరాత్మా అప హత పాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః " అని శబ్దాంతరముల చేత చెప్పి పృథివ్యాది మృత్యుపర్యంత తత్వాంతర్యామి పరమాకాశ శబ్దవాచ్యమైన శ్రీ వైకుంఠలోక వాసియై అద్వితీయుడై జగత్సృష్టిస్థితి సంహారలీలా విహారి యైన నారాయణుడే అని చెప్పియున్నది ఈ ఉపనిషత్తునందే షష్ఠఖండ మందు, "నైవేహ కించనాగ్ర ఆసీదమూల మనాధారా ఇమాః ప్రజాయంతే దివ్యోదేవ ఏకో నారాయణః – చక్షుశ్చద్రష్ట వ్యంచ నారాయణః" ఇత్యాది ధాతా విధాతా కర్తా వికర్తా దివ్యోదేవ ఏకో నారాయణః – మాతా పితా భ్రా తానివాసశ్శరణం సుహృద్గతి ర్నారాయణః" అని సర్వ వస్తువులు నారాయ ణాత్మకములని చెప్పి ఈ నారాయణుడే పురుషుడు విష్ణువు అని చెప్పి "తద్విష్ణోః పరమం పద" మిత్యాది విష్ణు సూక్తాంతిమవాక్యద్వయముతో ఖం డను సమాప్తి చేసినారు. ఈ శ్రుతుల యొక్క అర్థమును పురాణేతిహా సోప బృంహణ సాహాయ్యముచేత పరిశీలించి నారాయణుడే పరతత్వమనీ శ్రీ రామానుజ మునీంద్ర సిద్ధాంతము.

ఈ సిద్ధాంతమును హృదీకరించుకుని శ్రీ కూరకులనాధులు పైన ఉదహరించిన శ్లోకత్రయముచేత నారాయణ పారమ్యమును బాల బోధార్థ మైన స్తోత్రములలో విస్తరించి అట్టి నారాయణుడు పరవ్యూహ విభవాంత ర్యామ్యర్చా రూపములలో పరవ్యూహములు దేశదూరములై విభవములు కాలదూరములై అంతర్యామికరణదూరమై యుండుటచేత అశ్రిత జనదర్శన యోగ్యములు కానందున అందు నిమిత్తమై తనయొక్క అప్రాకృత దివ్య మంగళ విగ్రహమును శ్రీ వనాచలమందు అర్చారూపముగా ప్రకాశించు నట్టివాడు నా హృదయ పుండరీకమందు నివసించుగాక, అని వ్రాయించి నారు.

శ్రీ రామానుజ మునీంద్రులవారికి పరమాచార్యులై

శ్లో॥ ఆశైలాదద్రి కన్యా చరణ కిసలయ న్యాస ధన్యోప కంఠా
దారక్షోనీత సీతా ముఖ కమల సముల్లాస హేతోశ్చ సేతోః ।

ఆచప్రాచ్య ప్రతీచ్య క్షితిధర యుగళాదర్క సోమావతం సాత్
మీమాంసా శాస్త్రయుగ్మ శ్రమవిమల మనామృగ్యతాం మాదృశోన్యః ॥

ఆసేతు శీతాచల మధ్యమున, పూర్వ పశ్చిమ సముద్ర మధ్యమున నావంటి మీమాంసా శాస్త్రద్వయ పండితుడు వెదుక బడుగాక, అనే ప్రకారము మహాపండితులని ప్రసిద్ధులైన శ్రీ యామునాచార్యులవారున్ను, సకల వేదాంత సారార్థ నిర్ణాయకమైన స్తోత్రరత్నమందు,

శ్లో॥ స్వాభావికాన వధికాతి శయే శతృత్వం
నారాయణ! త్వయి నమృష్యతి వైదికః కః?
బ్రహ్మ శివ శ్శత మఖ పరమస్వరాడి
త్యేతేపి యస్య మహిమార్ణవ విప్రుషస్తే॥" అనేశ్లోకముచేత నారాయణుడే స్వతస్సిద్ధమై నిరవధికమైన ఈశ్వరత్వము కలవాడనిన్ని, అట్టివాని ఐశ్వర్యమును అవైదికుడుగాని, పురుష సూక్తాది వేదవాక్యములను అధ్యయనముచేసినవాడు సహించక పోడనిన్ని బ్రహ్మ, శివుడు, ఇంద్రుడు, పరమస్వరాట్ అనే ముక్తుడు వీరందరు నారాయణుని మహిమా సముద్రములో బిందు భూతులనిన్ని—

శ్లో॥ "కశ్శ్రీ శ్శ్రియః పరమ సత్వ సమాశ్రయః కః?
కః పుండరీక నయనః పురుషోత్తమః కః?।
కస్యాయుతాయుత శతైక కలాంశ కాంశే
విశ్వం విచిత్ర చిద చిత్ప్ర విభాగ వృత్తమ్॥ అనే శ్లోకము చేత సకలమైనవారికి సకల విధ శ్రీ ప్రదురాలైన మహాలక్ష్మికిన్ని అట్టి సంపత్తును ఇచ్చిన వాడున్ను, పరిశుద్ధ సత్యమూర్తియైన వాడున్ను, పుండరీకాక్షుడును, పురుషోత్తముడైన వాడున్ను, తనయొక్క శక్తి లేశాంశముచేత చేతనా చేతన రూపమైన సకల జగన్నిర్వాహకుడున్ను నారాయణుడే అనిన్ని,

శ్లో॥ వేదాపహార గురుపాతక దైత్య పీడా
ద్యాప ద్విమోచన మహిష్ఠ ఫల ప్రదానైః।
కోన్యః ప్రజా పశుపతీ పరి పాతి కస్య
పాదోదకేన స శివ స్స్వ శిరోధృతేన ॥ అనే శ్లోకముచేత చతు

ర్ముఖుని యొక్క వేదాపహారము మొదలగు ఆపదలనున్ను; రుద్రుని యొక్క పితృ శిరచ్ఛేదనము, భస్మాసురాద్యసుర పీడాదులవలన వచ్చిన ఆపదలనున్నూ, విడిపించి వారికి అభిమతములైన ఫలములను ఇవ్వడము చేతను, వారలను పరిపాలించిన వాడున్ను, తనయొక్క పాదోదకమైన గంగాజలధారణచేత శివునియొక్క అమంగళత్వమును నిరసించి మంగళత్వము కలిగించి శివశబ్దవాచ్యునిగా చేసిన వాడున్ను నారాయణుడే అనిన్ని,

శ్లో॥ "కష్యోదరే హరవిరించి ముఖః ప్రపంచః
కోరక్షతీ మమజనిష్టచ కస్య నాభేః ।
క్రాంత్వా నిగీర్య పునరుద్గిరతి త్వదన్యః
కః కేన వైష పరవానితి శక్య శంకః ॥"

అనే శ్లోకము చేత బ్రహ్మ రుద్రాది సకల ప్రపంచమును గర్భమున ఉంచుకొన్న వాడును, సృష్టి కాలమందు ఈ జగత్తును సృష్టించిన వాడున్ను, త్రివిక్రమావతారమందు లోకములను కొలిచినవాడును, నిరంకుశ స్వతంత్రుడై అనన్యాధీనైశ్వర్యము కలవాడున్ను నారాయణుడే అని ప్రసాదించి యున్నారు.

బ్రహ్మ రుద్రుల యొక్క అపరత్వమున్ను, శ్రీమన్నారాయణుని పరత్వమున్నూ, వేదోప బృంహణములైన శ్రీ మద్రామాయణ, భారత, శ్రీ భాగవతాది గ్రంథముల యందు అగ్రేసరులయిన శ్రీ వాల్మీకి వ్యాస శుకాది మహర్షులు విస్తరించియున్నారు. కనుక ఆయా కుదృష్టి మత చవముల వల్ల భ్రాంతిని పొంది అన్యదేవతా శ్రయణము చేత స్వరూపము నశించేసుకొనక సంధ్యావందనాది సకలకర్మారాధ్యుడై, సకల దేవతాంతర్యామియై, సకల ఫలప్రదుడైన శ్రీమన్నారాయణుని మహిమను తద్వైభవ బోధకమైన శృతి స్మృతీతిహాస పురాణాదుల వలన తెలుసుకొని శ్రీమన్నారాయణుని చరణారవింద యుగళమునే సదాచార్యో పదిష్టశరణాగతి మంత్రాను సంధాన పూర్వకముగా ఉపాయత్వేన ఆశ్రయించి సకల మనుజులున్ను, స్వాభీష్టములైన సకల శ్రేయస్సులను పొందుదురుగాక అని ఈ వ్యాసము అనతి విస్తరముగా అనతి సంగ్రహముగా వ్రాయబడినది.

శ్లో॥ నాహం వేదోత్తమాంగానాం । తదంగానాం చ తత్వ విత్ ।
తథాప్యాచార్య కృపయా । వ్యాసోయం రచితోమయా ॥



శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్
ఆజానుబాహు మరవింద దళాయ తాక్షం
రామం నిశాచరవినాశకరం నమామి ॥

శ్రీమతేరామానుజాయనమః

శ్రీరామాయణము - ప్రపత్తి ప్రతిపాదకము.

"శ్లో॥ రామాయణం భగవతా మునినా ప్రణీతం। వాల్మీకినా శ్రుతిశిరోర్ధవిజృంభణాయ। నారాయణస్య శరణత్వము పేయతామ। ప్యామూలచూడ మభిధత్త ఇతిప్రసిద్ధం॥" వేదశిరస్సులైన వేదాంతములను విపులము జేయుకొఱకు పూజ్యుడైన వాల్మీకిమహర్షి రామాయణ మను నితిహాసగ్రంథ మొకదానిని రచించెను. అందు శ్రీమన్నారాయణుడే ఉపాయము, ఉపేయము నని సంపూర్ణముగా జెప్పెను.

శ్రియఃపతి యగు నారాయణుఁడు భోగమోక్షములను సిద్ధింప జేయుటకు చేతనులను సృజించెను. కాన వారు శాస్త్రబద్ధులై శాస్త్రోత్తమమగు వేదమందభి యర్థమును బాగుగా విచారించి, వారి వారికిష్టములైన పురుషార్థములను దెలిసికొని వానికి ననుగుణంబులగు సాధనంబుల ననుష్ఠించి పురుషార్థములనుబొంది భగవత్సంకల్పమును నెరవేర్చుట పరమధర్మము గదా.

"అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత। తమధ్యాపయేత్ బ్రాహ్మణేన నిష్కారణేన షడంగో వేదో ధ్యేయో జ్ఞేయశ్చ। స్వాధ్యాయోఽధ్యేతవ్యః। తస్మా దభిజనవిద్యా సముదేతగ్ం సమాహితగ్ం నగ్స్కర్తార మీప్సేత్। శ్లో॥ ఉపనీయతు యశ్శిష్యం వేద మధ్యాపయే ద్ద్విజః। సకల్పం సరహస్యంచ తమాచార్యం ప్రచక్షతే। శ్రావణ్యాం ప్రౌష్ఠపద్యాంవా ఉపాకృత్య యధావిధి। యుక్త శ్ఛందాం స్యధీయీత మాసాన్విప్రోర్ధపంచమాన్" ఈ ప్రమాణముల వలన భగవన్నిశ్శ్వాసరూపముగా నవతరించి భగవదాజ్ఞారూపమైన వేదమును, ఉపనయనోపాకర్మ సంస్కార పూర్వకముగా గురుకుల వాసముజేసి అచార్యుని ఉచ్చారణానుచ్చారణరూపమై అక్షరరాశి గ్రహణాత్మకమైన యధ్యయనము చేత కంఠపాఠముగా గ్రహించి శ్లో॥ యదధీత మవిజ్ఞాతం నిగదేనైవ శబ్ద్యతే। అనగ్నా వివ శుష్కేధో నతజ్జ్వలతి కర్హిచిత్" అగ్ని లేనిచోటనెండు

పుల్లల నుంచినను మండి ప్రజ్వరిల్లనట్లు కేవలము బద్ధమాత్రమును పఠించుట ప్రయోజనముకలది కాదు. గనుక వేదార్థపరిజ్ఞానార్థముగా శిక్షావ్యాకరణాది షడంగములను, మీమాంసా ద్యుపాంగచతుష్టయ మును గురుసన్నిధిని సార్థముగా పఠించి భాగద్వయాత్మకమైన వేద ముయొక్క యర్థమును విచారించువారికి స్మృతీతిహాస పురాణ సహా యము అవశ్యాపేక్షితమని శాస్త్రజ్ఞులమతము. ప్రాయేణ పూర్వభాగా ర్థపూరణం ధర్మశాస్త్రతః। ఇతిహాసపురాణాభ్యాం వేదాంతార్థః ప్రకాశ్యతే। ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్। బిభేత్యల్పశ్రుతా ద్వేదో మామయం ప్రతరిష్యతి" వేదపూర్వభాగమగు కర్మకాండమును ధర్మశాస్త్రములును, ఉత్తరభాగమగు జ్ఞానకాండమును ఇతిహాసపురాణ ములును విశదీకరించుచున్నవి. వేదము ఇతిహాసపురాణంబుల నెరుగని పండితుడు తనను వంచించునని భయపడుచుండును.

అగ్నీంద్రాది దేవతాంతర్యామియగు భగవంతుని యారా ధన రూపమును బ్రాహ్మణాదివర్ణములకును బ్రహ్మచర్యాద్యాశ్రమములకును అనురూపములగు నిత్యనైమిత్తిక కామ్యప్రాయశ్చిత్తాత్మిక కర్మభేద ములనుబోధించెడి వేదముయొక్క పూర్వభాగార్థవిచారమునకు, మన్వాది మహర్షిప్రణీతములై స్మృతులనబడుమానవాది ధర్మశాస్త్రముల సహాయ మావశ్యకము.

నారాయణ వాసుదేవ విష్ణు హిరణ్యగర్భ శంభు శివ ఇంద్ర ప్రజా పతి ప్రాణాకాశ సద్బ్రహ్మాత్మ జ్యోతిరాది సామాన్య విశేష శబ్దవాచ్యుం డై, సకలజకదేకకారణభూతుడై, పరమ మహాపురుష శబ్దవాచ్యుడైన భగవంతునియొక్క స్వరూపరూప గుణవిభూత్యాదులను ప్రతిపాదిం చెడి వేదోత్తర భాగార్థవిచారమునకు, చతుర్ముఖ వసిష్ఠ పులస్త్య వర ప్రదానలబ్ధ పరదేవతాపారమార్థ్యజ్ఞానము కలిగి కరతలామలకమువలె సాక్షాత్కృత భగవద్దివ్యవైభవముకలిగిన వ్యాస వాల్మీకి పరాశరాద్యాప్త మహర్షి వర్యులచేత, స్వాభిమత శిష్యులైన మనులవ మైత్రేయాదుల కుపదేశింపబడిన ఇతిహాసపరాణ ప్రమాణసహాయము అవశ్యకము.

"రాజాధిరాజ స్సర్వేషాం విష్ణు ర్బ్రహ్మమహో మహాన్ ఈశ్వరం తం విజానీమ స్సఇంద్ర స్సప్రజాపతిః" అను భారత ప్రమాణమువలన

వేదము రాజాధిరాజైన భగవంతుని యాజ్ఞారూపమై ప్రభుసమ్మితమై అతిగంభీరార్థప్రతిపాదకమగునటుల రాజాజ్ఞావచనతాత్పర్యము మంత్రి మొదలగు అధికారిక పురుషులవలన బయలు వెడలినట్లు వేదోపబృంహణములగుటవలన మంత్ర్యాదిస్థానీయములైన స్మృతీతిహాసపురాణములె ప్రభుసమ్మితమైన వేదవాక్యార్థమును వెల్లడించదగినవి.

మహర్షులైనవారు చిరకాలానుష్ఠిత తపోబలముచేతను విలక్షణ దేవతానుగ్రహముచేతను అనధీతశాఖార్థములను సాక్షాత్కరించి అధీత శాఖార్థములతో నైకకంఠ్యముచేసి స్మృతీతిహాసపురాణములద్వారా వెల్లడించిన వేదార్థము స్వకీయబుద్ధిబలముచే వేదార్థనిరూపణమును చేయ నిచ్ఛగించి వేదమును అల్పకాలములో నల్పముగానధ్యయనముచేసి యల్పజ్ఞానమును సంపాదించిన స్వల్పవేదవేత్తకు దుర్జ్ఞేయమనుటకు యములేదు.

నిత్యనైమిత్తిక కామ్య ప్రాయశ్చిత్తాత్మక కర్మస్వరూపమును బోధించెడు వేదపూర్వభాగోపబృంహణములైన స్మృతులయందు బ్రహ్మ స్వరూపాదులను ప్రతిపాదించుట, కర్మలన్నియును భగవదారాధనా రూపములైనవని తెలియపరచుటయై యున్నది. ఇందుకు "వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరః పుమాన్। విష్ణు రారాధ్యతే పంథా నాన్య స్తత్తోషకారకః" అని శ్రీవిష్ణుపురాణ తృతీయాంశమందు వర్ణాశ్రమాచార ప్రతిపాదక ప్రకరణమందు శ్రీపరాశరమహర్షి శ్రీమైత్రేయులవారికి జెప్పిన వచనము ప్రమాణము.

స్మృతులని పేరుబడిన ప్రధాన స్మృతులు పదునెనిమిది. వీనిలో మనుస్మృతి ప్రధానము. "వేదేషు పౌరుషంసూక్తం ధర్మశాస్త్రేషు మానవం। భారతే భగవద్గీతా పురాణేషుచ వైష్ణవం." వేదములయందు పురుషసూక్తమును, ధర్మశాస్త్రములయందు మనుస్మృతియు, భారతమునందు భగవద్గీతయు, పురాణములందు విష్ణుపురాణమును ముఖ్యములనుటయే ఇందుకుప్రమాణము. మనుస్మృతియొక్క ప్రాధాన్యమును వేదమును స్మృత్యంతరమును అంగీకరించినవి. యద్వైకించ మను రవదత్తద్భేషజంభేషజమేవాస్మైకరోతి" "మన్వర్థవిపరీతాతు యాస్మృతి స్సానశస్యతె" మనువుచెప్పినది శ్రేష్ఠమైన మందువలె నుపకరించు

చున్నది. మనుస్మృతియందలి ధర్మములకంటె విపరీతధర్మములను బోధించుస్మృతులు ప్రశస్తములుకావు. "కృతేతుమానవధర్మాః త్రేతాయాం గౌతమాస్మృతాః।ద్వాపరే శంఖలిఖితాః కలౌపారశరా స్మృతాః" అను వచనము ఆచారవ్యవస్థ విషయమైగాని తత్వవిషయమైకాదు. మనుస్మృతి విరుద్ధముగా స్మృత్యంతరములో చేయబడు తత్వనిరూపణము అప్రామాణికము. కావుననే ఉత్తరమీమాంసయందు స్మృత్యధికరణములో కపిలస్మృతిచే తత్వస్వరూపమును పూర్వపక్షీకరించి కపిలస్మృతి వేదవిరుద్ధతత్వ ప్రతిపాదకమగుటవలన వేదావిరుద్ధ తత్వప్రతిపాదకమగు మన్వాది స్మృతులచేతనే వ్యాసాచార్యులవారు తత్వనిశ్చయమును అనుగ్రహించినారు. ఇందుచేతనే మనుస్మృతికి శ్రేష్ఠత్వము. మనుస్మృతియందు వేదలక్షణ ప్రతిపాదక శ్లోకమందు "యఆత్మనః పరోవేద్యస్తంవిష్ణుం వేదయంతి యత్।తద్వేదానాంహి వేదత్వంయస్తం వేద సవేదవిత్" ఆత్మవస్తువుకంటె వేరైనవాడు విష్ణువని వేదములు ప్రతిపాదించుటచే వేదములకు వేదత్వము కలిగినది. వానిని తెలుసుకొనినవాఁడే వేదవేత్తయనబడుచున్నాడు. అనివిష్ణుపర్వతమును ఉపక్రమించి. "ఆపోనారా ఇతిప్రోక్తాః" ఇత్యాదులచేత నారాయణ శబ్దార్థమును వివరించి "ఆసీదిదం తమోభూతం" అని మొదలిడి "సోభిధ్యాయ శరీరాత్స్వాత్ సిసృక్షు ర్వివిధాః ప్రజాఃఅపఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్" బ్రహ్మాండమంతయు తమోభూతమైయుండగా పరమాత్మ తనశరీరమునుండి పెక్కువిధములగు ప్రజలను సృజింపనెంచి ముందుగా నుదకమును సృజించి వాటియందు వీర్యమును పుట్టించును. ఈ మొదలగువాటిచేత విష్ణునారాయణ శబ్దవాచ్యునకే జగత్కారణత్వమును ప్రతిపాదించి అంతమందు "ఏన మేకేవదంత్యగ్నిం మరుతోన్యే ప్రజాపతిం। ఇంద్రమేకే పరేప్రాణం అపరే బ్రహ్మశాశ్వతం" నారాయణశబ్దవాచ్యుఁడగు వీనినే కొందరు అగ్నిగను, మరికొందరు ప్రజాపతిగను, ఇంకొకరు ఇంద్రునిగను, వేరొకరు ప్రాణముగను, ఇంకొకరు శాశ్వత బ్రహ్మముగను చెప్పుచుండిరి. అనెడి వచనముచే ఆనారాయణునికే సర్వదేవతాంతర్యామిత్వముచేత శర్వసబ్దవాచ్యత్వమును జెప్పి "ప్రశాసితారం సర్వేషాం అణీయాంస మణీయసాం।రుక్మాభం స్వప్నధీగమ్యం విద్యాత్తు పురుషం పరం" సర్వమును శిక్షించువానిని, అణువుకంటె యణుపైన వానిని, బంగారు కాంతివంటి కాంతిగలవానిని, స్వప్న

జ్ఞానముచే తెలయదగిన వానిని పరమపురుషునిగా తెలుసుకొనదగినది అని దివ్యమందళ విగ్రసాహిత్యముచేత ఉపాస్యత్వమును ప్రతిపాదించారు.

"సర్వే వేదాయత్పద మామనంతి" సర్వవేదములును యెవని యొక్క స్థానమును జెప్పుచున్నవో "వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః" సర్వవేదములచేతను చెప్పదగినవాడను నేనే అని యున్నందున వేద తాత్పర్యమున్నూ ఇదియేగదా ! అయినను మనుస్మృతికి వర్ణాశ్రమా చారములను ప్రతిపాదించుటయందే ముఖ్యాభిప్రాయము. ఆవిషయమై శ్రీ పెరియభట్టరువారికిందివిధముగా సాదించియున్నారు. "ఆదౌ వేదాః ప్రమాణం స్మృతిరుపకురుతె సేతిహాసైః పురాణైః। న్యాయై స్సార్ధం త్వదర్చావిధి ముపరి పరిక్షీయతె పూర్వభాగః। ఊర్ధ్వోభాగ స్తదీహాగుణ విభవపరిజ్ఞాపనై స్త్వత్పదాప్తౌ। వేద్యో వేదై శ్చసర్వై రహమితి భగవాన్ స్వేనచ వ్యాచకర్ధ" వేదములు ముఖ్యప్రమాణ ములు. అవి రెండుభాగములుగా భాగింపబడినవి. అందు మొదటి భాగము కర్మప్రతిపాదకము. రెండవది జ్ఞానప్రతిపాదకము. కర్మ ప్రతిపాదకమగు పూర్వభాగమును ఇతిహాసపురాణముల యొక్కయు పూర్వమీమాంసా న్యాయములయొక్కయు సహాయమున స్మృతులు భగవదారాధనాపరములగుటను విశదీకరించుచున్నవి. (అన్య దేవతా రాధనపరముగా జెప్పబడిన పూర్వభాగము భగవదారాధనాపర మెట్లగు నని శంకింపకుడు. సర్వదేవతాంతర్యామియై భగవంతుని యొక్క ఆరాధనము గూర్చియే యవన్నియు పర్యవసానమును పొందును) రెండవదియగు జ్ఞానప్రతిపాదక భాగము భగవంతుని సృష్టివ్యాపా రమును జ్ఞానశక్త్యాదులనున్నూ విభూత్యాదులనున్నూ ప్రతిపాదించు నదగుటచేత భగవంతుని పాదపద్మములను బొందుటయందే పర్యవ సించుచున్నది. నేనేవేదవేద్యుండనని భగవంతుండుస్పష్టయము గా జెప్పెను "వేదే కర్త్రాద్యభావా ద్బలవతిహి నయై స్త్వన్ముఖె నీయమానె। తన్మూలత్వేనమానం తదితర దఖిలం జాయతె రంగధామన్" ఓరంగ రాజా ! వేదము స్వయంభువు అగుటచేత బలవత్తరమై మీమాంసా న్యాయములచేతను నీవేపరాత్పరుండవగుటను ప్రతిపాదించుచున్నది. వేదముకంటె వివరములగుగ్రంథములన్నియు వేదప్రమాణముల నను

సరించుటచే ప్రమాణములగుచున్నవి.

ఈ విధముగానే వేదోత్తరభాగోపబృంహణములైన ఇతిహాస పురాణములలో పురాణములు పదునెనిమిది విధములు. ఈ భేదము పాద్మ, వైష్ణవ, వారాహ, వామన, గారుడ, భాగవతపురాణములు సాత్వికములు. మిగిలినవానిలో నారుపురాణములు రాజసములు నారుపురాణములు తామసములునై యున్నవి. "మహాన్ ప్రభుర్వై పురుష స్సత్వస్యైషః ప్రవర్తకః। యోహిఖలువా అన్యసాత్వీకోంశ స్సోసౌ బ్రహ్మచారిణో యోయం విష్ణుః" ఇత్యాది శ్రుతిప్రమాణోక్తరీత్యాశుద్ధసత్వస్వరూపుఁడైన శ్రీమన్నారాయణుని పరత్వాదివైభవ ప్రతిపాదక పురాణములు, సాత్వికపురాణములు, రజస్తమోగుణప్రధానులైన బ్రహ్మరుద్రాగ్ని మహిమాప్రతిపాదక పురాణములు రాజసతామసములు. అని మత్స్యపురాణమందు ప్రతిపాదితమైయున్నది. కాని ప్రతిపురాణమునందును సాత్విక రాజస తామస విభాములు లేకపోలేదు. వానిలో సాత్వికభాగములే తత్వనిశ్చయమందు ప్రమాణములని శ్రీ మద్రామానుజాచార్యులవారు వేదార్థసంగ్రహమందు నిర్ణయించి పురాణప్రామాణ్యముమ శ్రీభాష్యంబున జిజ్ఞాసాధికరణంబునందు విపులముగా సమర్థించియున్నారు.

"సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ! వంశానుచరితం చైవ లక్షణానాంతు పంచకమ్" అని పురాణలక్షణము. ఇట్టి లక్షణయుక్తములైన పురాణములు వేదాంతార్థనిరూపణపూర్వకముగా భగవత్పతత్వమును తదుపాసనమును భగత్ప్రాప్తిరూపమైన యుత్తమ పురుషార్థమును. ప్రసంగవశమున నితరాధికారుల కపేక్షితములైన యితర పురుషార్థములను తదుపాయములను ప్రతిపాదించుచున్నవి. ఇట్టిపురాణములకంటె వేదాంతార్థనిరూపణమందు ఇతిహాసములే ముఖ్యసహాయభూతములు- ఈకారణముచేతనే "ఇతిహాసపురాణంపంచమం" "ఇతిహాసపురాణాభ్యాం" అనే శ్రుతిస్మృతి వాక్యములలో సమస్తమైన ఇతిహాసపురాణపదమందు ఇతిహాసశబ్దము పూర్వనిపాతముగా ప్రయోగించబడినది. ద్వంద్వసమాసమునందు "అల్పాచ్తరం అభ్యర్హితం పూర్వమ్" అనెడి సూత్రవార్తికములచేత అల్పాచ్కశబ్దముగాని పూజ్యార్థవాచకశబ్దముగాని పూర్వనిపాతయోగ్యమని చెప్పబడియుం

డగా అల్పాచ్కముగాని ఇతిహాసశబ్దమును పూర్వమున నిపతించుట అభ్యర్హితత్వమునుబట్టిగదా ఈయభ్యర్హితత్వము ఇతిహాసశబ్దమునకు అర్థప్రతిపాదనమూలమున చెప్పదగియున్నది. అర్థప్రాశస్త్యాదులను బట్టి శ్రీ పెరియబట్టరువారు శ్రీసహస్రనామ భాష్యముయొక్క యుపోద్ఘాతమందు సయుక్తికముగా నితిహాసప్రాబల్యమును ప్రసాదించి యున్నారు.

అర్థప్రాశస్త్యము పురాణాదులయందున్నను, పరిగ్రహాతిశయము మాధ్యస్థ్యము, కర్త్రాప్తతమత్వము ననునది ఇతిహాసముల యందుమాత్ర ముండుటవలన ఇతిహాసమే ప్రబలమైనదని ఆచార్యాభిమతమైయున్నది. ఇతిహాసములైన శ్రీరామాయణమునకును భారతమునకును పరిగ్రహాతిశయము కలదు. ఇందుకు ప్రమాణము "వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజె। వేదః ప్రాచేతసా దాసీత్సాక్షాద్రామాయణాత్మనా" వేదవేద్యుడగు పరమపురుషుడు దశరథునకు పుత్రుడై పుట్టగా వేదము వాల్మీకిమహర్షివలన రామాయణముగా నయ్యెను. "మతిమంథాన మావిధ్య యేనాసౌ శ్రుతిసాగరాత్। జగద్ధితాయ జనిలో మహాభారతచంద్రమాః" శ్రీవేదవ్యాసులు వేదములనెడి సముద్రమును బుద్ధియనెడి కవ్వముచే తరచుటవలన లోకహితము కొఱకు భారతమనెడి చంద్రుడు పుట్టెను. "బిభేతి గహనా చ్ఛాస్త్రాత్ నరస్తీవ్రాదివౌషధాత్। భారతశ్శాస్త్ర సారోయ మతః కావ్యాత్మనా కృతః" తీవ్రమగు నౌషధమువలె దుర్జ్ఞేయమైన శాస్త్రమునకు భయపడెడు నరునకు శాస్త్రసారమైన భారతమును శ్రీవేదవ్యాసులు కావ్యరూపముగా రచించెను, "వ్యాసవాక్యజలౌఘేన కుధర్మతరుహారిణా। వేదశైలావతీర్ణేన నీరజస్కా మహీకృతా" పర్వతమునబుట్టిన నదీజలము భూమిని పరాగశూన్యముగా జేయునటుల వేదార్థప్రతిపాదకమైన శ్రీ వేదవ్యాసులయొక్క వాక్ప్రపంచ మధర్మమును పోగొట్టి భూమిని పవిత్రమైనదానినిగాజేసెను. "విష్ణౌవేదేషు విద్వత్సు గురుషు బ్రాహ్మణేషుచ। భక్తిర్భవతి కళ్యాణీ భారతాదేవ ధీమతాం" ఓమంగళకరులారా! బుద్ధిమంతులగువారలు భారతమను గ్రంథమును జదువుటవలన విష్ణుమూర్తియందును వేదముల యందును విద్వాంసుల యందును ఆచార్యులయందును బ్రాహ్మణులయందును భక్తిగలవారలగుదురు.

మధ్యస్థతయనగా పక్షపాతరాహిత్యము. పక్షపాతమనగా! రజస్తమోగుణోద్రేకమూలకమైన మనఃకాలుష్యముచే పురాణకర్తయగువానికి స్వగుణానుగుణముగ దేవతావైభవ ప్రతిపాదనమందు గలిగిన అభినివేశాతిశయము. అట్టి పక్షపాతము ఇతిహాసకర్తలగు వ్యాస వాల్మీకిమునులయందు లేదు. ఇందుకు ప్రమాణము వారు గ్రంథారంభమునందు "లౌకికవైదిక సకలార్థనిర్ణయార్థం" లౌకిక వైదికములైన సకలవిషయము లను నిర్ణయించుటకు నీగ్రంథము రచింపబడుచున్నదని చెప్పిరి. "తౌతు మేధావినౌ దృష్ట్వా వేదేషు పరినిష్ఠితౌ। వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః" వేదవేదాంగవేత్తలైన వ్యాసవాల్మీకులను వేదార్థములను వెల్లడిజేయుటకు భగవంతుండనుగ్రహించెను. "స్త్రీశూద్రద్విజబంధూనాం త్రయీ నశ్రుతిగోచరా। ఇతిభారతమాఖ్యానం కృపయా మునినాకృతం" వేదత్రయము స్త్రీశూద్రాదులు వినకూడనిదగుటచే వ్యాసులు దయగలవారై భారతమను నితిహాసము ను రచించెను. ఇట్టిప్రమాణములు పెక్కులుగలవు.

కర్తురాప్తతమత్వమనగా:— ఇతిహాసకర్తలు బ్రహ్మానుగ్రహపాత్రులై భగవంతుని యావేశావతారరూపమునుపొంది తమకు సాక్షాత్కరించిన విషయములను నావిధముగనే చెప్పుటచే నాప్త్యతిశయము కలుగుట ఇందుకు ప్రమాణములు. "శ్లో॥ మచ్ఛందాదేవ తే బ్రహ్మః ప్రవృత్తేయం సరస్వతీ। కురురామకథాం పుణ్యాం శ్లోకబద్ధాం మనోరమాం" బ్రహ్మవేత్తవగు నోవాల్మీకుడా నాయనుగ్రహము వలన నీవాక్కునుండి ఛందోబద్ధమగు సరస్వతి యవతరించినది పవిత్రమగు రామకథను ఛందోబద్ధమై మనోహరముగా నుండునటుల రచింపుము. "శ్లో॥ కృష్ణద్వైపాయనం వ్యాసం విద్ధి నారాయణప్రభుం। కో హ్యన్యో భువి మైత్రేయ మహాభారతకృద్భవేత్ ఏవంవిధం భారతంతు ప్రోక్తం యేనమహాత్మనా। సోయంనారాయణస్సాక్షాత్ వ్యాసరూపీ మహామునిః॥" ఓమైత్రేయుడా! కృష్ణద్వైపాయనుండగు వ్యాసుండు విష్ణ్వంశాసంభూతుండుగాని వేరుకాదు కనుకనే యీ భారతమును రచింపగలిగెను శ్రీ మహావిష్ణువు వ్యాసులగానవతరించి భారతమును రచించెను. ఇట్టి ప్రబల ప్రమాణములుకలిగి యితిహాసములనంబడు శ్రీమద్రామాయణ మహాభారతములలో శ్రీమద్రామాయణము శ్రేష్ఠమని

మనయాచార్యు లనుగ్రహించినారు. శ్రీవచనభూషణమందు శ్రీమద్రా మాయణమును ఇతిహాసశ్రేష్ఠమని లోకాచార్యులవారు సాయించినారు గదా! తద్వ్యాఖ్యానమందు శ్రీమణవాళమహామునులవారు "శ్రీరామా యణవత్ మహాభారతం శరణం" (రామాయణమువలెనే భారతము కూడ నుపాదేయమే) అని మహాభారతమునకు శ్రీరామాయణమును దృష్టాంతరీకరించుటచే రామాయణము శ్రేష్ఠమైనదనెడి యర్థము సిద్ధించుచున్నది. శ్రీరామాయణమునకు శ్రేష్ఠత్వము వక్తృవైలక్షణ్య ముచేతను ప్రతిపాద్యార్థవైలక్షణ్యముచేతను ప్రతిపాదించినారు. సాక్షా న్నారాయణాంశసంభూతులై "సహోవాచ వ్యాసః" అని వేదబోధితమైన ఆప్తతమత్వము కలిగి వేదార్థవిశదీకరణార్థము భారతమును నిర్మించిన వ్యాసులవారికంటె వాల్మీకిమహర్షికి వైలక్షణ్యమెట్టిదనగా! వేదార్థోప బృంహణద్వారా నారాయణ కథాప్రచారణార్థమై భారత నిర్మాణము నుద్యోగించి అసద్వృత్తాంతకీర్తనముచేత పరితప్తచిత్తులైన వ్యాసుల వారు నారదోపదేశమువలన శ్రీభాగవత పురాణమును నిర్మించి చిత్త శాంతినిపొంది, తత్త్వార్థబోధకమగు నీపురాణమునే తన పుత్రుడును శిష్యుడునునగు శ్రీశుకమహర్షికి నుపదేశించుటచేతనున్ను, అట్లుగాకుండా శ్రీవాల్మీకమహర్షి స్వానుష్ఠిత తపోబలముచేత జాతిదోషము నివర్తించి నారదోపదేశమ వలన పరతత్త్వవిజ్ఞానమును గలిగి "సర్వ భూత దయాళువై భగవద్ధ్యాననిష్ఠుండైయుండగా లోకానుగ్రహపరుడైన చతు ర్ముఖబ్రహ్మ యీమహర్షివలన గ్రంథమూలముగా వేదాంతార్థము చెప్పింపదలచి వాల్మీకి యాశ్రమమునకేవచ్చి వాల్మీకినను గ్రహించి తనయెదుట వారిని ఆసనారూఢునిగా జేసి శ్రీరామాయణమును జేయ ననుజ్ఞయిచ్చి "హసితం భాషితం యచ్చ గతిర్యా యచ్చ చేష్టితం। తత్సర్వం ధర్మవీర్యేణ యథావత్ సంప్రపశ్యతి" అని భూతభవిష్యత్క థాసర్వస్వసాక్షాత్కారానుగ్రహ పాత్రుండగుటచేత వేదావతారరూప మైన శ్రీరామాయణమును నావిర్భవింప జేసినందుననున్ను వ్యాసుల వారికంటె శ్రీవాల్మీకిమహర్షికి వైలక్షణ్యము సిద్ధమని చెప్పుటకు సంది యము లేదు.

ఈయర్థమునే శ్రీవచనభూషణ వ్యాఖ్యానటీకయందు శ్రీవాధూల వీరరాఘవాచార్య స్వామిచేత నీవిధముగా నుపపాదించబడినది. అర్థ

వైలక్షణ్యమూలమైన శ్రేష్ఠత యీవిధము. యెటులన! వేదాంతార్థ ప్రతిపాదనవలన వచ్చిన వైలక్షణ్యము భారత రామాయణములకు సమానమైనను "ఋచో యజూంషి సామాని తథైవాథర్వణానిచ। సర్వమష్టాక్షరాంతస్థం యచ్చాన్యదపి వాఙ్మయం। సర్వార్థా వేదగర్భస్థా వేవా శ్చాప్యక్షరే స్థితాః" ఇత్యాది ప్రమాణరీతిని సర్వ వేదాంతసారతమ మంత్రరహస్యమైన అష్టాక్షర మహామంత్రముచేతను. పంచమ వేదస్థానీయ మహాభారతసారభూత గీతోపనిషత్సారతమమైన చరమ శ్లోకముచేతను, ప్రతిపాదింపబడిన భగవదేక ప్రాప్యత్వప్రాపకత్వములను వాక్యద్వయముచే వివరించినందున ద్వయమని పేరుకలిగి "ద్వయేన మంత్రరత్నేన" అని ప్రసిద్ధమైన శరణాగతి మంత్రవాచ్యమై "నేతృత్వం నిత్యయోగం" ఇత్యాదిగా అభియుక్తుల వలన సంగ్రహింపబడిన అర్థదశకమును క్రమముగా కాండసప్తకమునందు ప్రతిపాదించుటచేతను, ద్వయమంత్ర ప్రతిపాద్యమైన శరణాగతినే ఆమూలాగ్రముగా అధికారిదాభేనుగుణముగా చెప్పుటచేత నున్నూ, శరణాగతిని ఫలప్రదముజేయు పురుషకారభూతురాలైన మహాలక్ష్మి యొక్క దోషగుణహాని నిరీక్షణమూలకాపేక్షా రాహిత్యములలో దోషగుణ హీనులనే అంగీకారహేతువుగాజేయు వైభవము విశేషముగా ప్రతిపాదించుటచేతను, యీకారణముననే రామాయణమను పేరుకలిగిన యీ ప్రబంధమును "సీతాయా శ్చరితం మహత్" అని సీతాచరిత్ర ప్రతిపాదకముగా మహర్షి ప్రతిపాదించుటచేతనున్ను, వేదమాత గాయత్రీ మంత్రార్థబోధకమై తద్వశదీకరణార్థమై ప్రతిసహస్రాదియందు గాయత్రీవర్ణబద్ధమై యవతరించుటచేతనున్ను, ఈ శ్రీరామాయణము ఇతిహాసోత్తమమని పరమవైదిక శిఖామణులు సిద్ధాంతీకరించినారు.

అదియెటులన :— బాలకాండమునందు అశ్వమేధఘట్టమున దేవశరణాగతి. విశ్వామిత్రచరిత్ర వర్ణమునందు త్రిశంకుశరణాగతి శునశ్శేఫశరణాగతి. అయోధ్యాకాండమునందు అయోధ్యాజనశరణాగతి. లక్ష్మణశరణాగతి. భరతశరణాగతి. అరణ్యకాండమునందు మునిజనశరణాగతి. కిష్కింధాకాండమునందు సుగ్రీవశరణాగతి. సుందరకాండమునందు రాక్షసశరణాగతి. యుద్ధకాండమునందు విభీషణ శరణాగతి. సముద్రశరణాగతి. వానరశరణాగతి. ఈ విధముగా

షట్కాండములందు శరణాగతి మంత్రార్థమైన శరణాగతిని వివరించి, శరణాగతికి ముఖ్యబలమైన చరాచరమోక్షదానమును ఉత్తర కాండము నందు చెప్పినందునను్నూ, బాలకాండమునందు సీతావతార తద్వివాహవృత్తాంతములచేత, శ్రీశబ్దార్థ మతుప్ప్రత్యయార్థములున్నూ, అయోధ్యకాండమునందు శ్రీరామగుణవర్ణనముచే ఆశ్రయణసౌకర్యాపాదక ఆశ్రిత కార్యాపాదకములైన వాత్సల్యాది గుణాష్టకమును బోధించెడు నారాయణ శబ్దార్థమున్నూ, అరణ్యకాండమునందు "రూపసంహననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతాం। దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినః॥ తరుణౌ రూపసంపన్నౌ" ఇత్యాదికముచేత చరణశబ్దార్థమున్నూ. కిష్కింధకాండమునందు సుగ్రీవశరణాగతి వృత్తాంతముచే శరణశబ్దార్థమున్నూ, సుందరకాండమునందు సీతాదేవి స్వరక్షణోద్యోగమును వదలి రామైకరక్షణత్వాధ్యవసాయమునే పొందియున్నారనిచెప్పిన "శరైస్తు సంకులాం కృత్వా లంకాంపరబలార్దనః। మాంనయేద్యది కాకుత్స్థః తత్తస్య సదృశంభవేత్॥ రామస్య వ్యవసాయజ్ఞా లక్ష్మణస్య చధీమతః। నాత్యర్థంక్షుభ్యతే దేవి గంగేవ జలదాగమే" ఇత్యాది శ్లోకములచే "ప్రపద్యే" అనే క్రియాపదము యొక్క యర్థమున్నూ, యుద్ధకాండమునందు సీతారామ సంశ్లేషవృత్తాంతముచే ఉత్తరవాక్యగత శ్రీమచ్ఛబ్దార్థమైన మిథునప్రాప్యత్వమున్నూ బ్రహ్మాదిస్తోత్రముచే కైంకర్యోపయుక్త శేషిత్వవాచక నారాయణశబ్దార్థమున్నూ, ఉత్తరకాండమునందు లక్ష్మణభరతాది పరిచర్యావృత్తాంతముచే కైంకర్యప్రార్థనాబోధక చతుర్థ్యర్థమున్నూ, లవణశంబూకాది నిరసనవృత్తాంతముచే కైంకర్యవిరోధులైన అహంకారాదివృత్తిని ప్రతిపాదించు నమశ్శబ్దార్థమున్నూ, వివరింపడినందున శ్రీరామాయణము ఆమూలాగ్రముగా శరణాగతిమంత్రార్థ వాచకమనుటకు యేమియు సంశయములేదు.

ఇదియునుగాక వేదమాతయైన గాయంత్రీ మంత్రమునకును శరణాగతి మంత్రమునకును అర్థైక్యముకలదు. సవితుః, దేవస్య అనే పదములకున్నూ, శ్రీమన్నారాయణ పదమునకున్నూ - తద్వరేణ్యం, భర్గః, అనేపదములకున్నూ. చరణౌ అనే పదమునకున్నూ - ధీమహి అనే పదమునకున్నూ, శరణంప్రపద్యే అనే పదమునకున్నూ - ధియో

యోనః ప్రచోదయాత్ అనే పదములకున్నూ, ఉత్తరవాక్యమునకున్నూ - ఏకార్ధబోధకత్వమని చిరోపాసితసద్వృద్ధులు వక్కాణించుచున్నారు. అది యుపదేశగమ్యముగనుక దెలుప కూడదని వివరించ లేదు. గాయత్ర్యక్షరబద్ధమైన శ్రీరామాయణము గాయత్ర్యర్థప్రతిపాదకమవ్వనూ, శరణాగతిమంత్రార్ధ ప్రతిపాదకమనుట సిద్ధమే.

కావున చేతనోజ్జీవనయోగ్యమైన యర్థదశకమును ప్రతిపాదించుచూ పూర్వోత్తరరహస్యమధ్యమముగా శిష్టాగ్రగణ్యులచే ననుసంధింపబడుచుండెడి మంత్రరత్నమని పేరొందిన ద్వయమనెడు శరణాగతి మంత్రార్ధమును సకలాస్తికజనులకును తమ పరమకారుణ్యముచే చతుర్ముఖాజ్ఞాప్రేరితులైన భగవద్వాల్మీకి మహర్షి విశదీకరించిన శ్రీరామాయణమను వేదోపబృంహణమగు నితిహాపశ్రేష్ఠమును ఆచార్యముఖముగా నుపదేశమునుపొంది తదర్థజ్ఞాన సంపూర్ణులై తదుక్తశరణాగతిని అనుష్ఠించి సకలఫలప్రదుండగు శ్రియఃపతి కటాక్షపాత్రులై "నల్ల పదత్తాల్ మనై వాళ్వర్ కొండ పెండిర్మక్కళే" అనెడు శ్రీనమ్మాళ్వారు సాయించిన దివ్యసూక్తిననుసరించి ఐహికాముష్మికసకలసంపత్సమృద్ధి కలగియుందురుగాక.

శ్రీరామాయణము నిత్యమనుసంధింపదగినది యనుటకు
నమ్మాళ్వారు శ్రీసూక్తి.

[తిరువాయిమొళి-ప్రథమశతక-షష్ఠదశకం-సప్తమగాథా]
నీళ్ కడల్ శూళిలంగైక్కోన్ తోళ్కళ్ తలై తుణిశెయ్తాన్
తాళ్ కళ్ తలైయిల్ వణంగి నాళ్ కడలైక్కళిమినే॥

మహాసముద్ర పరివేష్టితమైన లంకాపురికి ప్రభువగు రావణుని భుజములను శిరస్సులను ఖండించిన చక్రవర్తి త్తిరుమగనారుయొక్క శ్రీపాదములయందు శిరస్సునుంచి సేవించి సంసార సముద్రమును దాటండి.

శ్రీరామాయము సదా అనుసంధేయమనుటకు యీ పాశురము ప్రమాణమని శ్రీభట్టువారు ప్రసాదించిరని తమ సంప్రదాయమని శ్రీవానమామలై శ్రీమధురకవి రామానుజజీయర్స్వామివారు అనుగ్రహించినారని అస్మదాచార్యోక్తము.

7 అర్చిరాదిమార్గ విశదీకరణము.

శ్లో॥ శేషో యః పరమే పదే భగవతః పర్యంకభావం గతః
త్రేతాయా ముదభూత్ స లక్ష్మణతయా కృష్ణాగ్రజో ద్వాపరే।
తిష్యేఽముత్ర యుగే జగద్ధితకృతే శ్రీమన్మహాభూత పూ-
రిత్యాఖ్యో త్తమ ధామ్ని భూయ ఉదభూత్ రామానుజార్యోముని॥

శ్లో॥ చార్వాకాదిమవేదబాహ్య వచనైః ప్రచ్ఛన్నబౌద్ధైః శ్రుతేః
మార్గే కంటకితే కృతే మునివరో రామానుజార్యాహ్వయః।
శ్రీమద్యామున వర్య వీక్షణ మహా సిద్ధాంజనోన్మీలిత-
ప్రజ్ఞాచక్షు రయం వ్యశోధయ దిమం మార్గం సుగమ్యం సదా॥

ముముక్షువులైనవారు ముక్తిఫలానుభవస్థానమైన పరమపదము నకు పోపు మార్గమునకు అర్చిరాది మార్గము అని నామధేయము.

ఈమార్గము ఋగ్వేదోపనిషత్తయిన కౌషీతకియొక్క ప్రథమాధ్యాయమునందును, యజుర్వేదోపనిషత్తయిన బృహదారణ్యకముయొక్క అష్టమాధ్యాయము నందును సామవేదోపనిషత్తయిన ఛాందోగ్యము యొక్క పంచమ ప్రపాఠకము నందును శ్రీ భగవద్గీత అష్టమాధ్యాయమునందును, తిరువాయ్ మొళి చరమ శతక నవమదశక మందున్ను దివ్య ప్రబంధ వ్యాఖ్యానముల యందున్ను, పూర్వాచార్య రహస్య గ్రన్థముల యందున్ను, వెల్లడించబడి యున్నది. కౌషీతకీ ప్రథమాధ్యాయము నందు :

"స ఏతం దేవయానం పంథాన మాసాద్య అగ్నిలోక మాదిత్య లోకం ప్రజాపతిలోకం సబ్రహ్మలోక మిత్యాది" గ్రంథముచేత అర్చిరాది మార్గమును శోధించి విరజానదీ ప్రాప్తిపూర్వకముగా "తం పంచాశతా న్యప్సరసా ప్రతిధావంతి, శతం మాలా హస్తాః, శతం భూషణ హస్తాః, శతం చూర్ణహస్తాః శతం వాసోహస్తాః, శత మంజన హస్తాః, తం బ్రహ్మాలంకారేణ అలంకుర్వన్తి. స బ్రహ్మాలంకారేణాలంకృతో బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవ అభిప్రైతి, స ఆగచ్ఛతై్యరంమదం సరః, తన్మనసాత్యేతి, తత్సుకృత దుష్కృతే విధూనుతే" ఇత్యాది గ్రంథము చేత ముక్తపురుషునికి "బ్రహ్మాలంకారము, ఐరంమద హ్రదస్నానము,

పుణ్యపాపవిముక్తి బ్రహ్మగ్రంథప్రాప్తి, మణిమంటప ప్రవేశము, శేష పీఠాధిరోహణము, పరిపూర్ణ పరబ్రహ్మానుభవము" చెప్పబడిఉన్నది

బృహదారణ్యకాష్టమాధ్యాయమునందు పంచాగ్ని విద్యను పద్నాలుగు వాక్యములచేత విస్తరించి, పదిహేనవ వాక్యమునందు పంచాగ్ని విద్యానిష్ఠులకున్ను, తదితరులైన బ్రహ్మవిద్యానిష్ఠులకున్ను, అర్చిరాది మార్గ గమనమును పునరావృత్తి శూన్యతను చెప్పిఉన్నారు.

"య ఏవ మేత ద్విదుః। యే చేమేఽరణ్యే శ్రద్ధాగ్ం సత్యముపాసతే। తేర్చిషమభిసంభవంతి। అర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్ష మాపూర్యమాణ పక్షాద్యాన్ షణ్మాసానుదఙ్ఙాదిత్య ఏతి మాసాన్మాసేభ్యో దేవలోకం, దేవలోకా దాదిత్యం, ఆదిత్యా ద్వైద్యుతం, తాన్ వైద్యుతా త్పురుషోఽమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి, తే షు బ్రహ్మలోకేషు పరాః పరావత్ వసంతి తేషాం న పునరావృత్తిః" అని

ఈ వాక్యమునకు రంగరామానుజీయము— యఏవం = అనేన ప్రకారేణ, ద్యు, పర్జన్య, పృథివీ, పురుష, యోషిత్, రూపేషు పంచ స్వగ్నిషు శ్రద్ధా సోమ వృష్ట్యన్న రేతోఽనుషక్తతయా సంచరంతం ప్రత్యగాత్మానః బ్రహ్మాత్మకత్వేన యే ఉపాసతే, తేచ, యేచామీ పురుషాః అరణ్యే స్థిత్వా శ్రద్ధాం పురస్కృత్య సత్యశబ్దితం పరమాత్మానం ప్రత్యగాత్మాత్మకం ఉపాసతే, ఏతే ఉభయే అపి అర్చిరభిమానినీం దేవతాం సంగతాః భవన్తి, తదనంతరం అహరభిమాని దేవతాం తతః శుక్లపక్షాభిమానినీం దేవతాం, అనంతరం ఆదిత్యం, ఆదిత్యాత్ వైద్యుతం ప్రాప్నువన్తి, పశ్చా దమానవ పురుష నిర్దేశేన బ్రహ్మలోక ప్రాప్తిరితి.

ఈ శ్రుతివాక్యమునందు దేవలోక శబ్దముచేత, వాయులోకము చెప్పబడును. కౌషీతకిలో అగ్నిలోకానంతరము వాయులోకము చెప్పబడిఉన్నది. అందువలన దేవలోకమనగా వాయులోకమని అర్థము.

ఛాందోగ్యము పంచమ ప్రపాఠకములో తృతీయ ఖండము మొదలు ఆరుఖండములచేత పంచాగ్ని విద్యను వివరించి, దశమ ఖండాదియందు "తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే,

తేఽర్చిష మభిసంభవన్తి, అర్చిషోఽహః అహ్న ఆపూర్యమాణపక్షం, ఆపూర్యమాణపక్షా ద్యాన్ షడుదేతి మాసాంస్తాన్, మాసేభ్యః సంవత్స రం, సంవత్సరా దాదిత్యం, ఆదిత్యాత్ చంద్రమసం, చంద్రమసో విద్యుతం, తత్పురుషోఽమానవః స ఏవాన్ బ్రహ్మ గమయత్యేష దేవ యానః పంథా:" అనే వాక్యద్వయముచేత అర్చిరాది మార్గము ఉపదే శింపబడినది. ఈ శ్రుతులలో అర్చిః అహః ఇత్యాదిశబ్దములు వాటికి అభిమానిగా ఉండే దేవతలను చెప్పునని భాష్యము.

ఈ ఛాందోగ్యశ్రుతిలో అర్చిస్సుకు పైన ఉత్తరాయణ మాసము లకు ముందు అహస్సు శుక్లపక్షమున్ను. మాసములకు పైన సంవత్స రము సంవత్సరమునకు పైన సూర్యుడు, సూర్యానంతరం చంద్రుడు, అతనికిపైన విద్యుత్తు చెప్పబడి ఉన్నవి. వరుణేంద్ర ప్రజాపతులు బృహదారణ్యకములో గాని ఛాందోగ్యములోగాని చెప్పబడి ఉండలేదు. ఛాందోగ్యములో దేవలోక శబ్దము గాని వాయులోక శబ్దముగాని లేదు. అర్చిరాదిమార్గమున ఆతివాహిక పురుషులు ద్వాదశ సంఖ్య కలవారు. అర్చిరభిమాని దేవత మొదటివాడు. ఇంద్ర ప్రజాపతులు 11; 12 వ వారు. ఈ మూడు ఉపనిషత్తులలో ఒకదానిలో చెప్పినవి మరోదానిలో లేవు. అందుచే ఈ శ్రుతులను సమన్వయముచేసి పూర్వాచార్యులు అను సంధించియున్నారు. శ్లోకద్వయము బ్రహ్మసూత్రము 4-3 లో "అర్చి రాదినా తత్ప్రథితేః" అను సూత్రముచేత బ్రహ్మవేత్తలకు అర్చిరాది మార్గ గమనం చెప్పి "వాయుమబ్దా ద విశేష విశేషాభ్యాం" అనే సూత్ర ముచేత సంవత్సరానంతరం వాయువుకు నివేశమున్ను, "తటితోఽధి వరుణ స్సంబంధాత్" అనే సూత్రముచేత విద్యుత్తుకు అనంతరం వరుణ నకు నివేశమున్ను, చెప్పి ఉన్నది. బృహదారణ్యకమునందు "దేవ లోకా దాదిత్యం, ఆదిత్యాచ్చంద్రమసం, చంద్రమసో విద్యుతం" అని చెప్పి ఉన్నది.

దేవలోకమనగా వాయులోకము కౌషీతకిలో వరుణలోకానంతరం చెప్పిన ఆదిత్యునికి వాయువు తరువాత నివేశము చెప్పినందున అర్చి రహ శ్శుక్ల పక్షోత్తరాయణ మాస సంవత్సర వాయు సూర్య చంద్ర విద్యు ద్వరుణేంద్ర ప్రజాపతి క్రమంగా ఆతివాహిక వ్యవస్థ కల్పించ వలెను.

ఈ అర్చిరాదులు మార్గ చిహ్నభూతములా లేక భోగములా, అని శంకించి "ఆతివాహికా స్తల్లింగాత్" అను సూత్రముచేత అర్చిరాదులు అర్చిరాద్యభిమాని దేవతా విశేషములని సూత్రకారులు వక్కాణించినారు.

"విదుషా మతివహనే పరమపురుషేణ నియుక్తాః ఆతివాహికాః దేవతావిశేషాః ఏవైతే—తల్లింగాత్—అతివహన లింగాత్ అతివహనం హి గంతౄణాం గమయితృత్వమ్, "ఏతేన పథా గచ్ఛధ్వ" మితి తన్మార్గేణ గమనానుమతి దానరూపం" అని భాష్యము.

"తత్పురుషోఽమానవః, స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని వైద్యుత పురుషునికి బ్రహ్మగమయితృత్వమనే ఆతివాహికత్వము కంఠతః శ్రుతము కనుక పూర్వులయిన అర్చిరాదులకున్ను, ఆతివాహికత్వమును భాష్యములో సాయించి ఉన్నారు. వైద్యుత పురుషానంతరం వరుణేంద్ర ప్రజాపతులకు ఆతివాహికత్వము లేదు, వారు అనుగ్రాహకులుగా ఉందురు. వైద్యుత మానవుడే తర్వాత బ్రహ్మలోక పర్యంతం ఆతివాహకుడని "వైద్యుతేన తత స్తచ్ఛ్రుతేః" అనే సూత్రముచేత నిశ్చయింపబడి ఉన్నది. ఇది ఆతివాహికలోక క్రమము. ఈ విధముగా ఆతివాహికులైన అర్చిరాద్యభిమాని పురుషులచేత అలంకరింపబడిన మార్గము అర్చిరాది మార్గము.

భగవద్గీత అష్టమాధ్యాయమునందు "యత్ర కాలేత్వనావృత్తిం" "అగ్నిర్జ్యోతి రహశ్శుక్ల" ఇత్యాది శ్లోకద్వయమందు అర్చిరాది మార్గము చెప్పబడియున్నది. ఈ శ్లోక భాష్యావతారికలో "ఆత్మయాథాత్మ్యవిదః పరమపురుషనిష్ఠస్య చ, సాధారణీం అర్చిరాదికాం గతిమాహ" అని ఉపక్రమించి పంచాగ్ని విద్యానిష్ఠులకు కేవల బ్రహ్మవిద్యా నిష్ఠులకు ఈ అర్చిరాదిగతి సమానమని శ్రీరామానుజాచార్యులవారు ప్రసాదించి యున్నారు.

తిరువాయ్‌మొళి పదియవపది తొమ్మిదవ తిరువాయ్‌మొళియందు 3వ పాశురము మొదలు 5 పాశురములలో ముక్తపురుషులకు అర్చిరాది మార్గస్థులయిన ఆతివాహిక పురుషులచేత జరుపబడు సన్మానము విశదముగా నమ్మాళ్వార్ సాయించియున్నారు.

ఈ అర్చిరాదిమార్గమును సర్వసులభముగా తెయపరచుటకై శ్రీపిళ్లైలోకాచార్యులవారు ప్రత్యేకముగా "అర్చిరాది గతి" అనే రహస్య ప్రబంధమును ప్రసాదించినారు. ప్రమేయశేఖరములోను అర్చిరాది గతి విషయమై సంగ్రహముగా సాయించి ఉన్నారు. ఇంతియేగాక- "అప్రతీకాలంబనా న్నయతీతి బాదరాయణః ఉభయథా చ దోషాత్త త్క్రతుశ్చ" అనే చతుర్థాధ్యాయ తృతీయపాద చతుర్దశ సూత్రమందు అప్రతీకాలంబనులకు అర్చిరాదిగతిని శ్రీబాదరాయణులవారు అనుగ్రహించినారు.

ఈ సూత్రమునకు శ్రీ భాష్యము ....అప్రతీకాలంబనాన్= ప్రతీకాలంబన వ్యతిరిక్తాన్ నయత్యర్చిరాది రాతివాహికో గణః" ఇతి భగవాన్ బాదరాయణో మన్యతే, ఏతదుక్తం భవతి - కార్య ముపాసీనాన్నయతీతి నాఽయం పక్షః సంభవతి। పరమేవోపాసీనా నిత్యయమపి నియమో నాస్తి। నచ ప్రతీకాలంబనా నపి నయతి, అపితు యే పరంబ్రహ్మోపాసతే, యేచాత్మానం ప్రకృతి వియుక్తాత్మ బ్రహ్మాత్మకం ఉపాసతే, తా నుభయవిధా న్నయతి। యేతు బ్రహ్మకార్యాంతర్భూతం నామాదికం వస్తు దేవదత్తాదిషు సింహాది దృష్టివత్ బ్రహ్మ దృష్ట్యా కేవలం వా తద్వస్తూపాసతే, న తాన్నయతి। అతఃపరంబ్రహ్మోపాసీనాన్, ఆత్మానం ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకం ఉపాసీనాన్ నయతీతి; కుతః?— ఉభయథాచ దోషాత్. కార్యముపాసీనానితి పక్షే "పరం జ్యోతి రుప సంపద్య" త్యాదికాః శ్రుతయః ప్రకుప్యేయుః పర మేవ ఉపాసీనా నితి నియమే" తద్య ఇత్థం విదుః;

యేచేరమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేర్చిష మభిసంభవంతీతి పంచాగ్ని విదోఽర్చిరాదిర్గణో నయతీతి శ్రుతిః ప్రకుప్యేత. అతః ఉభయస్మిన్ పక్షే దోషః స్యాత్। తస్మాదుభయవిధాన్నయతీతి తదేతదాహత త్క్రతుశ్చేతి. తత్క్రతుః=తథోపాసీనః తథైవప్రాప్నోతీత్యర్థః। యథాక్రతు రస్మిన్ లోకే పురుషో భవతి తథా ఇతః ప్రేత్య భవతి। తం యథాయథా ఉపాసతే ఇతి న్యాయాత్, పంచాగ్ని విదోఽపి అర్చిరాదినా గతిశ్రవణాత్ - అర్చిరాదినా గతస్య బ్రహ్మప్రాప్త్య పునరావృత్తి శ్రవణాచ్చ। అతఏవ తత్క్రతున్యాయాత్ ప్రకృతివియుక్త బ్రహ్మాత్మక - ఆత్మానుసంధానం సిద్ధమ్.

నామాది ప్రాణపర్యన్త ప్రతీకాలంబనానాం తు ఉభయవిధ శ్రుతిసిద్ధ-ఉపాసనాఽభావాత్-అచిన్మిశ్ర-ఉపాసనే తత్క్రతున్యాయాచ్చ, అర్చిరాదినా గతిః బ్రహ్మప్రాప్తిశ్చ నవిద్యతే," ఇతి

నామాది ప్రాణపర్యన్త ప్రేతీకాలం బనానాం తు ఉభయవిధ శ్రుతిసిద్ధ-ఉపాసనాఽభావాత్ – ఆచిన్మిశ్రఉపాసనే తత్క్రతున్యాయాచ్చ, అర్చిరాదినా గతిః బ్రహ్మప్రాప్తిశ్చ న విద్యతే," ఇతి.

శ్రుతప్రకాశికలో పంచాగ్ని విద్యానిష్ఠుడు బ్రహ్మోపాసకుడే యనిన్నీ, బ్రహ్మాత్మక స్వాత్మోపాసకునకు, స్వాత్మవిశిష్ట బ్రహ్మోపాసకునకు అర్చిరాదిగతి కలదని సాయించి ఉన్నారు.

ఈ అధికారియే కైవల్య కాముడనబడును. ఇతడున్ను పర బ్రహ్మవిద్యా నిష్ఠులతోపాటు అర్చిరాది మార్గమునకు వెళ్ళి విరజాస్నానం చేత సూక్ష్మశరీర విమోచనం కలవాడై అమానవుని యనుజ్ఞచేత విరజా పరమపద మధ్యస్థమయిన కైవల్యమనే స్థానమునుచేరి, తాను చేసిన ఉపాసనానుసారముగా బ్రహ్మాత్మక స్వాత్మానుభవమునే పురుషార్థముగా యావత్కాలము అనుభవించుచు, ప్రాకృతాఽప్రాకృత శరీర విరహితుడై, యావదాత్మభావిగా ఆ స్థానమందే ఉండునని పూర్వాచార్యులు సాయించినారు.

కైవల్యమును పొందినవారికిన్ని, పునరావృత్తి లేదని భగవద్గీత (అ - 20 - 21) శ్లోకములలో శ్రీకృష్ణ భగవాన్ సాయించినారు. "కైవల్యం ప్రాప్తానామపి పునరావృత్తిర్న విద్యతే – ఇత్యాహ" అని శ్రీరామనుజార్య భాష్యములో ఇందుకు అవతారిక – "విరజా పరమవ్యోమ్నోరంతరం కేవలం స్మృతం" అనే పద్మపురాణ పచన ప్రకారంగా, కైవల్యస్థానము అనగా బ్రహాత్మకాత్మానుభవ స్థానము – శుద్ధసత్త్వమై పరమపదైక కోణమందు ఉన్నదని సంప్రదాయము.

ఈ స్థానము బ్రహ్మాండాంతర్భూత మని, కైవల్య స్థానమును చేరినవారు అక్కడ మరల భగవదుపాసన చేసి పదమపదము చేరి భగవదనుభవం చేయుదురని కొందరి సంప్రదాయము. ఈ విషయ

విచారము బహుగ్రంథసాధ్యమున్ను, చిరకాలమునుంచీ వివాద గ్రస్తము అయినది.

ఈ అర్చిరాదిమార్గమున పరమపదమునకు చేరినవారి అపేక్షను సారముగా ఆత్మానుభవమును బ్రహ్మానుభవమును చేసే అధికారికి చరమ శరీర వియోగ కాలమందు హార్ద పురుషానుగ్రహముచేత హృదయ పుండరీక మార్గము ప్రకాశించి మూర్ధన్యనాడీ మార్గముగా నిష్క్రమణము కలుగునని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి.

"శతం చైకాచ" "తదో కోఽగ్రజ్వలనం"

హృదయస్య ప్రధానా నాడ్యః శతం చైకాచ సన్తి। తాసాం మధ్యే సుషుమ్నాఖ్యా బ్రహ్మనాడీ మూర్ధాన మభినిస్సృతా। తయా నాడ్యా ఊర్ధ్వం బ్రహ్మలోకం గచ్ఛన్ దేశవిశేష ప్రాప్తి పూర్వక స్వ స్వరూపావిర్భావరూపాం ముక్తిం ప్రాప్నోతి. అన్యాస్తు నాడ్యః విష్వజ్ ఉత్క్రమణే నానావిధ సంసారమార్గ - ఉత్క్రమణాయ ఉపయుజ్యన్తే।" అని శ్రుతివాక్యమునకు అర్థము—

విద్యా సామర్థ్యాత్ విద్యా శేషభూత గత్యను చింతనయోగాచ్చ ఉత్క్రాంత్యున్ముఖస్య ముముక్షోః స్థానభూతం హృదయం అగ్రేజ్వలనం ప్రకాశవ ద్భవతి। ఇదం విద్వ ద విద్వత్తుల్యం। విద్వాంస్తు శతాధికయా సుషుమ్నాఖ్యయా నాడ్యా గచ్ఛతి। అని సూత్రార్థము.

ముముక్షువైన పరబ్రహ్మోపాసకునికి రాదగిన ఫలపరంపరను "సత్సంగాత్" ఇత్యాది శ్లోకద్వయముచేత వరద గురుస్వాములవారు సాయించి యున్నారు.

శ్లో॥ సత్సంగా ద్భవ నిస్పృహో గురుముఖాత్ శ్రీశం ప్రపద్యాత్మవాన్
ప్రారబ్ధం పరిభుజ్య కర్మ శకలం ప్రక్షీణ కర్మాన్తరః।
న్యాసాదేవ నిరంకుశేశ్వర దయా నిర్లూన మాయాన్వయః
హార్దాఽనుగ్రహ లబ్ధ మధ్య ధమని ద్వారా ద్బహి ర్నిర్గతః॥

శ్లో॥ ముక్తోఽర్చిర్దిన పూర్వపక్ష షడుదఙ్మాసాఽబ్ద వాతాంఽశుమ
ద్గ్లౌ విద్యు ద్వరుణేంద్ర ధాతృ మహితః సీమాన్త సింధ్వాప్లుతః।
శ్రీవైకుంఠ ముపేత్య నిత్య మజడం తస్మిన్ పరబ్రహ్మణః
సాయుజ్యం సమవాప్య నన్దతి సమం తే నైవ ధన్యః పుమాన్॥

అజ్ఞాత సుకృత మూలకమైన భగవత్సంకల్ప విశేషముచేత ఈ చేతనునకు భాగవత సహవాస మేర్పడి తద్ద్వారా సంసారమున వైరాగ్యము కలుగును. అంతట సదాచార్య సమాశ్రయణము జేసి శ్రియఃపతి పాదారవిందములయందు ప్రపత్తి గావించును. ఆపైన ప్రారబ్ధ కర్మశేషమును అనుభవించి పూర్వోత్తరాఘములును క్షయింపగా నిరంకుశ స్వతంత్రుడైన సర్వేశ్వరుని అనుగ్రహముచే ప్రకృతిబన్ధము నశింప శరీరావసాన సమయమున హృదయ గుహాన్తర్వర్తియైన జనార్దనుని కరుణాకటాక్ష వీక్షణములచేత మోక్షమార్గ ద్వారమైన సుషుమ్నా నాడి ద్వారము జాజ్వల్యమానమై ప్రకాశింపగా అందు ప్రవేశించి దాని ద్వారా శరీరమునుండిబయలువెడలి అర్చిస్సుదినముశుక్లపక్షము ఉత్తరాయణము సంవత్సరము వాయువు సూర్యుడు చంద్రుడు విద్యుత్తు వరుణుడు ఇంద్రుడు ప్రజాపతి అను అతివాహిక పురుషులచే ఆయా లోకములలో సన్మానితుడై ప్రకృతి మండలమును అతిక్రమించి అప్రాకృత దివ్యదేశమునుచేరి విరజానదీస్నాన మొనర్చి పరమపదనాథుని సన్నిధిని అప్రాకృత దివ్యభోగములను అనుభవించుచు భాగ్యశాలియైన ఈ చేతనుడు ఆనన్దించును. ఇదియే మోక్షము

భగవన్తుండు మనకు కర చరణా ద్యవయవములతో గూడిన ఈ శరీరము నిచ్చినది. ఈమోక్ష పురుషార్థమును సాధించుటకొఱకే. కావున ప్రతియొక్కరు సదాచార్యుని ద్వారా శ్రియఃపతి పాదారవిన్దముల యందు ప్రపత్తి గావించి అతని అనుగ్రహమునకు పాత్రులై యిట్టి విలక్షణమైన మోక్షపురుషార్థమును పొంది ఆనన్దింతురుగాక.

శ్రీమతేరామానుజాయ నమః

8 ఉభయలింగాధికరణ సారము

శ్లో॥ అశేషహేయప్రత్యర్థి కల్యాణ గుణ సాగరః
పాతు నో భయ లింగాధికరణేధ్యః పరః పుమాన్ ॥

వేదాంతార్థ నిరూపణార్థముగా ఆవిర్భవించిన శ్రీ భగవద్బాదరాయణ మహర్షి సకల వేదాంత తాత్పర్యార్థ నిర్ణాయకమైన "శారీరక మీమాంస" అనే సూత్రరాశిరూపమైన గ్రంథమును అథాతో బ్రహ్మజిజ్ఞాసా అనే సూత్రము మొదలుకొని "అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్" అనే సూత్రపర్యంతముగా అనుగ్రహించినారని ప్రసిద్ధమేకదా.

ఈ శారీరక మీమాంసాగ్రంథము నాలుగధ్యాయములు గాను, ప్రతి అధ్యాయము నాలుగు పాదములుగాను, 545 సూత్రములుగాను, 156 అధికరణములుగాను గ్రంథకర్తచేత విభజించబడినది.

ఇందు నాలుగధ్యాయములచేతనూ నాలుగు అర్థములు ప్రధాన ప్రతిపాద్యములని పెద్దలు ఒకశ్లోకముచేత సంగ్రహించినారు.

శ్లో॥ కారణత్వ మబాధ్యత్వం ఉపాయత్వ ముపేయతా ।
బ్రవీతి బ్రహ్మమీమాంసా లక్షైః బ్రహ్మణః క్రమాత్ ॥

ఈ శ్లోకార్థమునే కాంతాచతుశ్లోకీ వ్యాఖ్యాన ఉపోద్ఘాతమునందు పెరియవాచ్చాంపిళ్ళైగారు ఇట్లు సాయించియున్నారు.

అశేషాశేషార్థో నిరవధిక నిర్బాధ మహిమా
ఫలానాం దాతా యః ఫలమితిచ శారీరకమితః ।
శ్రియం తత్సధ్రీచీం తదుపసదన త్రాసజయనీం
అభిష్టౌతి స్తుత్యా మవితథ మతి ర్యామున మునిః ॥అని॥

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా" ఇత్యాదిగ, "ఏతేన సర్వే వ్యాఖ్యాతాః" ఇత్యంతమైన ప్రథమాధ్యాయము చేత, పరబ్రహ్మమునకు

కారణత్వమును నిరూపించి, "స్మృత్యనవకాశ దోషప్రసంగ ఇతిచే న్నాన్య స్మృత్యనవకాశ దోషప్రసంగా" దిత్యాదిగ, "వైశేష్యాత్తు తద్వాద స్తద్వాదః" ఇత్యంతమైన ద్వితీయాధ్యాయముచేత సాంఖ్యాదిమత నిరాకరణపూర్వకముగ పూర్వోక్తమైన బ్రహ్మకారణత్వమునకు అబాధ్యత్వమును స్థిరపరచి, "తదంతర ప్రతిపత్తౌరంహతి సంపరిష్వక్తః ప్రశ్న నిరూపణాభ్యాం" ఇత్యాదిగ "ఏవం ముక్తిఫలానియమ స్తదవస్థావధృతే స్తదవస్థావధృతేః" ఇత్యంతమైన తృతీయాధ్యాయముచేత, పరబ్రహ్మకే ఉపాయత్వమునున్ను సమర్థించినారు.

అందులో తృతీయాధ్యాయ ప్రథమపాదమునందున్ను, ద్వితీయాధ్యాయముయొక్క ఆద్యాధికరణమునందును, జ్ఞానానంద స్వరూపుడై అపహతపాప్మత్వాది ప్రజాపతి వాక్యోక్త గుణాష్టక విశిష్టుడై, నిత్య నిర్మలుడై పరమపురుషునకు శ్రీకౌస్తుభ స్థానీయుడై పరమభోగ్యుడైన జీవాత్మకు అనాది కర్మమూలకమైన ప్రాకృత శరీరప్రవేశముచేత, జాగ్రత్ స్వప్న సుషుప్త్యాద్యవస్థలయందు సంభవించే దేహాత్మాభిమానాది దోషాలున్ను, ఆ దోష కార్యములైన సుఖదుఃఖా ద్యనుభవాలున్ను సంసార వైరాగ్య జననము కొరకు విస్తరముగాప్రతిపాదించి, చతుర్థాధ్యాయమునందు ఉపేయముగా ప్రతిపాదింపబడు పరబ్రహ్మ విషయముగ ప్రావృత్యుత్పాదనార్థముగా అఖిలహేయ ప్రత్యనీకత్వ కల్యాణ గుణైకతానత్వములను ప్రతిపాదించుటకై తృతీయాధ్యాయ తృతీయపాద ద్వితీయాధికరణము అవతరింపజేయబడినది.

ఈ అధికరణము పంచదశసూత్రాత్మకము. ఇందు ప్రథమ సూత్రమున "స్థానతోఽపి పరస్యోభయలింగం సర్వత్ర హి" అనునది జాగ్రత్ స్వప్న సుషుప్తి అవస్థలయందు, జీవాత్మకు ఆయా స్థాన సంబంధ ప్రయుక్తములైన దోషములు సంబంధించినట్లు "యః పృథివ్యాం తిష్ఠన్" "య ఆత్మని తిష్ఠన్" ఇత్యాది శ్రుతులచేత సర్వాంతరస్థుడుగా చెప్పబడిన పరబ్రహ్మకు ఆ దోష సంబంధము అనివార్యముకదా అని పూర్వపక్షముచేసి, పృథివ్యాది స్థానావస్థితుడైన పరబ్రహ్మమునకు స్థానప్రయుక్తమైన దోష సంబంధములేదు. సమస్త స్మృతిశ్రుతులయందు నిరస్త సమస్త దోషత్వము, కల్యాణ గుణాకరత్వము అనే ఉభయ లింగ విశిష్టముగా పరమాత్మ చెప్పబడినది

కదా। "అపహత పాప్మా" "సమస్త కల్యాణ గుణాత్మకోఽసౌ" "తేజోబలైశ్వర్య మహావబోధ" "సమస్త హేయరహితం" ఇత్యాది ప్రమాణము,

పరస్య బ్రహ్మణః స్థానతోఽపి౼పృథివ్యాది స్థానస్థితే రపి న౼త త్సంబంధమూలక దోష సంబంధో న, యతః శ్రుతి స్మృతిషు సర్వత్ర పరబ్రహ్మ ఉభయలింగం = హేయప్రత్యనీకత్వ కల్యాణైకతానత్వ రూపోభయలక్షణ విశిష్టం ఇతి ప్రసిద్ధం—అని సూత్రార్థము.

ద్వితీయ సూత్రము "భేదా దితిచేన్న ప్రత్యేక మతద్వచనాత్" స్వతః పరిశుద్ధుడైన జీవాత్మకు దేవాది దేహ సంయోగరూపమైన అవస్థా భేదమువల్ల అపురుషార్థ సంబంధము కలిగినట్లు ఉభయ లింగవిశిష్టమైన పరబ్రహ్మమునకున్ను దేవాది శరీరాంతరస్థితివల్ల దోష సంబంధము తప్పదని పూర్వపక్షము చేసి, — పరబ్రహ్మమునకు సర్వాంతర్యామిత్వము చెప్పిన అంతర్యామి బ్రాహ్మణమునందు "యః పృథివ్యాం తిష్ఠన్" ఇత్యాదిగ "య ఆత్మని తిష్ఠన్" ఇత్యంతమైన ప్రతిపర్యాయమునందున్ను "స త ఆత్మాంతర్యా మ్యమృతః" అని దోషరాహిత్యం చెప్పినందున సకలాంతర్యామి అయిన పరబ్రహ్మమునకు అంతర్యామిత్వ ప్రయుక్తమైన దోషసంబంధములేదని సిద్ధాంతముచేసినారు.

జీవాత్మకు దేహప్రవేశము కర్మఫలానుభవార్థముగా పరబ్రహ్మ నియమముచేత వచ్చినది గనుక దేహసంబంధమూలక దోషములు జీవాత్మకు తటస్థించును. పరబ్రహ్మ సకల పదార్థ నియమ నార్థముగా స్వేచ్ఛ చేత దేహమున ప్రవేశించినవాడు గనుక తన్మూలకమైన దోష సంబంధము పరమాత్మకు లేదని సూత్ర భావము.

జీవునియొక్క పరిశుద్ధ స్వరూపము దేహసంబంధముచేత ఆచ్ఛాదింపబడినది. "పరాభిధ్యానా త్తుతిరోహితం" "దేహయోగాద్వా సోఽపి" అనే సూత్రద్వయముచేత ఇదివరలోనే చెప్పిఉన్నారు. అయితే పరబ్రహ్మము స్వేచ్ఛచేతనే దేవాది దేహప్రవిష్టుడై తన్నియమనము చేసినాడు. జీవాత్మయొక్క దేహప్రవేశము కర్మఫలానుభవార్థముగా పరబ్రహ్మ నియమనంచేత వచ్చినది గనుక దేహసంబంధము పరబ్ర

హ్మమునకు లేదని సూత్రభావము.

అయితే పరబ్రహ్మము స్వేచ్ఛచేతనే దేవాది దేహ ప్రవిష్టుడై తన్నియమనం చేసిననూ ఆయాదేహములు స్వతః హేయములు గనుక హేయ సంబంధమూలకమైన హేయస్పర్శ పరబ్రహ్మమునకు రాదా? అని తలవకూడదు.

దేవాది దేహాత్మకమైన అచిత్పదార్థము స్వతః అపురుషార్థము కాదు. సకల పదార్థములకు భగవదాత్మకత్వముచేత ఆనుకూల్యమే స్వాభావికము, ప్రాతికూల్యము కర్మమూలక మైనది. కర్మవశ్యుడైన జీవాత్మకు వాటియందు ప్రాతికూల్య బుద్ధి గాని, హేయబుద్ధి గాని కర్మమూలకము. కర్మ నియామకుడై స్వతంత్రుడైన పరబ్రహ్మకు అది స్వవిభూతి రూపము గనుక ఉపాదేయమే.

సర్వపదార్థములు ఒకసమయమందు త్యాజ్యములు గాను మరియొక సమయమునందు గ్రాహ్యములు గాను ఉండుట కర్మమూలకమేగాని పదార్థ స్వభావ సిద్ధము కాదు.

ఈ అర్థమును శ్రీ పరాశరమహర్షి శ్రీవిష్ణు పురాణమున

శ్లో॥ వస్త్వేక మేవ దుఃఖాయ సుఖాయేర్ష్యాగమాయ చ ।
కోపాయ చ యత స్తస్మాత్ వస్తు వస్త్వాత్మకం కుతః ॥

శ్లో॥ తదేవ ప్రీతయే భూత్వా పునః దుఃఖాయ జాయతే ।
తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే ॥

తస్మా ద్దుఃఖాత్మకం నాస్తి నచ కించి త్సుఖాత్మకమ్ ॥

అని తెలిపినారు.

ఈ విధముగా చెప్పినందున జీవుడు కర్మవశ్యుడగుటవలన కర్మానుగుణ్యముచేత తత్తాదృశ సంబంధము అపురుషార్థముగా ఉండును. నిరంకుశ స్వతంత్రుడైన పరబ్రహ్మమునకు సకల వస్తు సంబంధము

విచిత్రి జగన్నియమన రూపమైన లీలారసమునే కలుగజేయును అని పరబ్రహ్మయొక్క నిర్దోషత్వమును సాయించినారు.

3వ సూత్రము "అపిచైవ మేకే"

అపిచ = కించ, ఏకేశాఖినః - కొందరు వేదశాఖాధ్యేతలు ఒక దేహములో నివసించెడు జీవాత్మ పరమాత్మలలో జీవాత్మకు కర్మఫలానుభవమునున్నూ, పరమాత్మకు కర్మఫలానుభవ నిషేధ పూర్వకముగా తన్నియమన ప్రయుక్తమైన నిరంకుశ ప్రకాశ యోగమునున్ను చెప్పియున్నారు. కనుక దేహాంతర స్థితివల్ల పరబ్రహ్మమును దోష గంధము కూడా స్పృశించదని సూత్ర తాత్పర్యము.

ఈ అర్థమును చెప్పిన శ్రుతి -
ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వ జాతే।
తయో రేకం పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యః అభిచాకశీతి ॥

సయుజా సఖాయా ద్వాసుపర్ణా అనుచోట ఆత్వము ఛాందసము. సుపర్ణా = శోభన విగ్రహౌ, శోభన జ్ఞానౌవా, సయుజా = సాయుజ్య భోగభాజౌ అతఏవ సకాయౌ = పరస్పరంతుల్యౌ, ద్వాసుపర్ణా=జీవాత్మ పరమాత్మానౌ సమానం ఏకం వృక్షం = శరీరరూపం, పరిషస్వజాతే = అశ్లిష్యతః। తయో రన్యః = జీవః। స్వాదు = స్వ భోగ్యభూతం, పిప్పలం = కర్మఫలం, అత్తి = అనుభవతి, అన్యః = పరమాత్మా, అనశ్నన్ = కర్మఫల మననుభవన్నేవ, అభిచాకశీతి=నియామకత్వేన దోషరాహిత్యేన చ ప్రకాశతే - అని శ్రుత్యర్థము.

4 అరూపవ దేవ హి తత్

ప్రధానత్వాత్తత్=ఆ పరబ్రహ్మము, అరూపవ దేవ హి=దేవాది దేహానుప్రవేశము చేత, తద్రూప యుక్తమైననూ, పరబ్రహ్మ రూప రహిత తుల్యమే, అనగా జీవునివలె శరీరిత్వనిబంధమైన కర్మవశ్య త్వము పరబ్రహ్మమునకు లేదని అర్థము.

నిర్వాహకత్వేన ప్రధానుడుగనుక "ఆకాశోహవై నామరూపయోః నిర్వహితా" తే య దంతరా తద్బ్రహ్మ అను ఛాందోగ్య శ్రుతియందు ఆకాశ శబ్దవాచ్యుడైన పరబ్రహ్మకు నామ రూప నిర్వహణమున్ను,

స్వయముగా నామ రూప స్పర్శ రాహిత్యమున్ను, చెప్పి ఉన్నందున శరీర ప్రవేశ మూలకమైన శరీరిత్వము పరబ్రహ్మకు ఏర్పడకూడదు. స్వతః నామరూప రహితుడైన జీవాత్మకు కర్మ ఫలమైన సుఖదుఃఖాను భవాద్యర్థమై శరీర ప్రవేశముచేత నామ రూప వత్త్వములైనట్లు నామ రూప నిర్వహణార్థముగా శరీరమున ప్రవేశించి ఉన్న పరబ్రహ్మకున్ను, నామరూప సంబంధము లేదు. గనుక అంతర్యామిగా ఉన్నను పరబ్రహ్మ నిరస్త సమస్తదోషత్వ కల్యాణ గుణాకరత్వ రూపమైన ఉభయలింగ విశిష్టమనుటకు విరోధ మేమియు లేదు.

5 ప్రకాశవచ్చా౽వై యర్థ్యాత్ ॥

ప్రకాశవచ్చ = సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మేత్యాది వాక్యములచేత ప్రతిపాదింపబడిన స్వయంప్రకాశత్వము వలె "అపహత పాప్మా" "యః సర్వజ్ఞః ససర్వవిత్" ఇత్యాది వాక్య ప్రతిపాదితమైన హేయప్రత్యనీకత్వ కల్యాణైకతానత్వ రూప ఉభయలింగ వైశిష్ఠమున్ను పరబ్రహ్మకు చెప్పదగియున్నది. శ్రుతి వాక్యావైయర్థ్య పరిహారార్థమై స్వయంప్రకాశత్వమున్ను పూర్వోక్తమైన ఉభయ లింగవైశిష్ట్యమున్ను పరబ్రహ్మమునకు అంగీకరించవలెనని సూత్రార్థము.

6 ఆహ చ తన్మాత్రమ్

సత్యం జ్ఞానం అనే శ్రుతి పరబ్రహ్మమునకు స్వయంప్రకాశత్వ మాత్రమునే చెప్పినది గాని, "యస్సర్వజ్ఞః" ఇత్యాది శ్రుత్యంతరోక్తమైన కల్యాణ గుణాకరత్వమును నిషేదించ లేదు.

2 దర్శయతి చా౽థో అపి స్మర్యతే

పరబ్రహ్మముయొక్క కల్యాణ గుణాకరత్వమును నిరస్తసమస్త దోషత్వమును శ్రుతి స్మృతులు ప్రతిపాదిస్తూనే ఉన్నవి. "త మీశ్వ రాణాం" "స కారణం" "న తస్య కార్యం" "యః సర్వజ్ఞః స సర్వవిత్" "భీషాస్మాత్" "యతో వాచో నివర్తంతే" "నిష్కలం నిష్క్రియం శాంతం" "యో మా మజ మనాదించ" "మయాధ్యక్షేణ" "ఉత్తమః పురుషస్త్వన్యః" "నిద్రా తంద్రా భయ క్రోధ కామా దిభి రసంయుతః" "నిరవద్యః" ఇత్యాది.

కనుక సర్వత్రావస్థిమైన పరబ్రహ్మము ఉభయలింగ విశిష్టమే కనుక ఆ స్థానప్రయుక్తములైన దోషములు పరబ్రహ్మమును స్పృశించవని సూత్ర తాత్పర్యము.

7 అతఏవచోపమా సూర్యకాదివత్

అతఏవ=సర్వస్థానావస్థితుడైన పరబ్రహ్మమునకు స్థానప్రయుక్త దోషసంపర్కము లేనందున సూర్యకాదివత్ ఉపమా సూర్యకాదులు దృష్టాంతముగా చెప్పబడియున్నవి.

"ఆకాశ మేకం హి యధా ఘటాదిషు పృథగ్భవేత్
తథాత్మైకో హ్యనేకస్థో జలాధారే ష్వివాంశుమాన్"
"ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః"
"ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్"

అనే ప్రమాణములు జలాదులయందు ప్రతిబింబించిన ఆకాశాదులకు జలాదులయొక్క దోషసంబంధము లేనట్లు, సర్వాంతర్యామి అయిన పరబ్రహ్మమునకు సర్వ వస్తుగత దోషస్పర్శ లేదని శ్లోక తార్పర్యము.

సూ॥ 8 అంబువదగ్రహణాత్తు న తథాత్వం।

అంబునీవ=అంబువత్ – అని వ్యుత్పత్తి। అంబు శబ్దము దర్పణాదులకును ఉపలక్షకము। ఉదక దర్పణాదులయందు సూర్య ముఖాదులు ప్రతిబింబించినట్లు కాకుండగ "యః పృథివ్యాం తిష్ఠన్ని"త్యాది ప్రకారము పరబ్రహ్మ సర్వ వస్తువులయందు అవస్థితుడై ఉండగా, జల సూర్యదృష్టాన్తం చెప్పకూడదు. జల దర్పణాదులయందు "లేని సూర్యాదులు ఉన్నట్టు" భ్రాంతిచేత కనపడుతున్నారు. కాని పరబ్రహ్మము సర్వత్ర వ్యాపించియున్నాడు. కావున సర్వ వస్తుగత దోషసంబంధము పరబ్రహ్మకు తప్పదు అని ఈ పూర్వపక్ష సూత్రార్థము

"వృద్ధిహ్రాస భాక్త్వ మంతర్భవా దుభయ సామంజస్యాదేవం దర్శనాచ్చ"

పృథివ్యాది స్థానములయందుఉండే పరమాత్మకు స్థానగతమైన వృద్ధిహ్రాసాది దోష, భాక్త్వము మాత్రమే, ఈ సూర్యాది దృష్టాంతములచేత నివర్తింపబడుచున్నది. ఉభయ దృష్టాన్త సామంజస్యమునుబట్టి ఈ అర్థమే నిశ్చితము ఎట్లనగా :—

''ఆకాశ మేకం హి యథా జలాధరే ష్వివాంశుమాన్''

అని దోషయుక్తములైన అనేక వస్తువులయందు, స్థితమైన ఆకాశము, వస్తుతః లేకపోయినను ఉన్నట్లుతోచే సూర్యుడు, ఈ ఉభయులను దృష్టాంతముగా గ్రహించినందున, పరమాత్మకు పృథివ్యాది దోషభాక్తముయొక్క నివర్తనమందే తాత్పర్యము, వృద్ధిహ్రాసాదులు కలిగిన వస్తువులలో కలిసిన ఆకాశమునకు వృద్ధిహ్రాసాది సంబంధము లేనట్లు, నానాకారములైన పృథివ్యాది అచేతనములయందు, చేతనులయందు, స్థితుడైన వరమాత్మ తద్గత దోషాసంస్పృడై, సర్వత్ర వర్తమానుడైనా, ఏకాకారుడై, అస్పృష్ట దోషగంధుడై, కల్యాణగుణాకరుడగుచున్నాడు. దర్శనాచ్చ-లోకమునందు సర్వాత్మనా సామ్యము లేకపోయినా వివక్షత ధర్మమాత్ర సామ్యంచేత దృష్టాంతకథనం ప్రసిద్ధమే కదా ''సింహో మాణవకః'' ఇత్యాది స్థలములయందు

"ప్రకృతైతావత్త్వంహి ప్రతిషేధతి తతోబ్రవీతిచ భూయః"

బృహదారణ్యకము అధ్యాయములో, "ద్వే వావ బ్రహ్మణోరూపే మూర్తం చామూర్త మేవ చ" ఇత్యాదికముచేత, స్థూల సూక్ష్మ రూపమనుటవలన మూర్తా మూర్త శబ్ద వాచ్యమై చిదచిదాత్మకమైన ప్రపంచమును, పరబ్రహ్మమునకు రూపముగా ప్రస్తావించి, అనంతరము ''తస్య హ వా ఏతస్య పురుషస్య యథా మహారజనం వాసః'' ఇత్యాదికముచేత ఆకార విశేషమునున్నూ ప్రతిపాదించి, పై వాక్యములో ''అథాత ఆదేశో నేతి నేతి నహ్యేతస్మా దితి – నేత్యన్యత్ పరమస్తి'' ఇతి, ''అను శబ్దముచేత పూర్వప్రకృతమైన జగద్రూపమును, విశేషరూపమునున్ను, పరామర్శించి, దానిని నిషేధించుటవల్ల, పరబ్రహ్మ మాత్రమే సత్యము మిగిలిన ప్రపంచాదికము స్వస్వరూపం తెలియని పరబ్రహ్మచేత కల్పితము కాబట్టి ఉభయ లింగత్వము బ్రహ్మమునకు కూడదు – ''అని పూర్వపక్షమును ఆశంకించి అవతరింపచేసిన ఈ

సూత్రము. దీని అర్థము ప్రకృతస్య=ద్వే వావ బ్రహ్మణో రూపే'' "తస్య హవా ఏతస్య పురుషస్య రూపం'' ఇత్యాదికముచేత ప్రస్తుతమైన విశేషముయొక్క - ఏతావత్త్వం=పరిచ్ఛేదమును ప్రతిషేధతి= నిషేధించుచున్నది (నేతివాక్యము) ఇంతియేగాని పూర్వోక్త విశేషమును నిషేధించునది కాదు. అటులైన యెడల నిత్యాపౌరుషేయమైన శ్రుతి వాక్యము భ్రాంతిజల్పితప్రాయ మగును. అతీంద్రియమైన పరబ్రహ్మమునకు ప్రమాణాంతరముచేత ప్రాప్తము కాని విశేషమును అసత్యమైనదానిని ముందు చెప్పుటయు, తరువాత నిషేధించడము అప్తమైన వేదమునకు ఉచితము కాదు.

అయినచో " నేతినేతి '' యనే వాక్యతాత్పర్య మేమనగా ''అధాత ఆదేశో నేతి నేతి'' " న హ్యేతస్మాదితి నేత్యన్య త్పరమస్తి" అధ శబ్దమునకు ఆరంభము అర్థము. అతః=పరబ్రహ్మము మూర్తామూర్త రూపము కలది అగుటవలన, ఆదేశః=ఉపదేశః, తద్విషయకమైన ఉపదేశము చేయబడుతూఉన్నది. ఇతి న = ఈవిధముగా "పరబ్రహ్మ" సర్వప్రకార విశిష్టమే కాదు అపరిచ్ఛిన్న స్వరూపము కలదికూడాను. బ్రహ్మ స్వరూపము, తద్విభూతి, తద్విగ్రహాదులు సర్వము అపరిచ్ఛిన్నము అని భావము. ఇతి నేత్యస్మా దన్యత్పరం ఉత్కృష్టం నాస్తీతి - ఏ వస్తువైననూ బ్రహ్మకు దృష్టాంతముగా చెప్పదగినది లేదు అని భావము.

తతో బ్రవీతి చ భూయః, అధ నామధేయం, సత్యస్య సత్యమితి, ప్రాణా వై సత్యం, తేషా మేత త్సత్యం - అని పూర్వోక్త విశేషముల కంటె అధికమైన జీవాంతర్యామిత్వాది విశేషములను చెప్పియున్నది. కనుక నేతి నేతి అనే నిషేధవాక్యము, పరబ్రహ్మయొక్క స్వరూపాదుల యొక్క పరిచ్ఛేదమునకు నిషేధకము, కాని, — " యః సర్వజ్ఞః " "పరాస్య శక్తిః" ''అపహతపాప్మా'' ''నిరంజనం'' ఇత్యాది శ్రుత్యంతరోక్తములైన ఉభయలింగత్వమునకు నిషేధము కాదు.

12 తదవ్యక్తమాహ హి

''శ్రుతి ప్రమాణమునకు తప్ప ఇతర ప్రమాణములకు గోచరము కాని పరబ్రహ్మమందు ప్రమాణాంతర ప్రాప్తములు కాని గుణ విభూ

త్యాదులను ఉపదేశించుట వాటినే తిరిగి నిషేధించుట కూడదు" - అని ఉపపాదించి "బ్రహ్మము ప్రమాణాంతర గోచరము కాదు"అని చెప్పుటకు ఈ సూత్రారంభము.

సూ:-తదవ్యక్తమాహ హి; తత్ = బ్రహ్మస్వరూపము, అవ్యక్తం= ప్రమాణాంతరములచేత తెలుకోదగినది కాదు అని, ఆహ హి=శాస్త్రము చెప్పుచున్నదిగదా.

న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా గృహ్యతే ఇత్యాదిగా

13 అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం ।

పరబ్రహ్మముయొక్క స్వరూప రూపాధికము సంరాధనే = ఉపాసనే కృతే సాక్షాత్క్రియతే । శ్రుతి స్మృతిభ్యాం ఏవం అవగమ్యతే । శ్రుతిస్మృతులు ఇలాగే చెప్పును.

"నాయమాత్మా" - "జ్ఞానప్రసాదేన" - "నాహం వేదైః"

భక్తిరూపాపన్నమైన ఉపాసనమే సంరాధన మనబడును.

14 ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్ ।

పరబ్రహ్మము మూర్తామూర్తాది విశిష్ట మని, పూర్వ సూత్రార్థమును దృఢపరచుటకే ఈ సూత్రము.

సాక్షాత్కృత పరబ్రహ్మ స్వరూపులైనవారు దేవాదులయొక్క సాక్షాత్కారమునందు జ్ఞానానంద స్వరూపము ప్రకాశించునట్లు మూర్తామూర్తాది ప్రపంచమున్ను సాక్షాత్కరించినందున పరబ్రహ్మతోపాటు మూర్తామూర్తాదులును సత్యమే ।

అట్టి సాక్షాత్కారము ధ్యానరూపమైన కర్మయందు అభ్యాసాతిశయమువలన కలుగును.

" తద్ధైతత్ ఋషిః పశ్యన్ " ఇత్యాదికము ప్రమాణము.

15 అతోఽనంతేన తథాహి లింగం

అతః = ఈ చెప్పిన హేతుసముదాయము వలన, అనంతేన = అపరిమిత కల్యాణ గుణగణములతో వైశిష్ట్యము సిద్ధము. తథాహి ఈ విధమైన ఉపపాదనముచేతనే గదా.

పరబ్రహ్మము అఖిలహేయ ప్రత్యనీకత్వ కల్యాణ గుణైకతానత్వ రూపమైన ఉభయలింగ విశిష్ట మని సిద్ధాంతము.

శ్రీమతేరామానుజాయ నమః

9 పరగత స్వీకార వైభవము

సృష్ట్యాదియందు భగవన్నిశ్వాస రూపముగా బయలువెడలి, భగవన్నాభీకమల సముద్భవుడై సమష్టి పురుషుడై హిరణ్యగర్భ శబ్దవాచ్యుడైన చతుర్ముఖ బ్రహ్మకు సృష్ట్యాది కార్య పరిజ్ఞానార్థమై భగవంతునిచే నుపదేశించబడిన ఋగ్యజుస్సామాథర్వరూప వేదాఖ్యాక్షర సముదాయమే సకల ప్రమేయార్థ పరిజ్ఞానమందు ప్రధాన ప్రమాణముగా మన పూర్వులు నిశ్చయించియున్నారు. "వేదోఽఖిలో ధర్మమూలం" (వేదము లన్నియు ధర్మముల కాధారములు), "ధర్మజ్ఞ సమయః ప్రమాణం వేదాశ్చ" (పెద్దల యాచారము వేదములు ప్రమాణములు).

ప్రమేయ మనగా ప్రమాణ గోచరమైనది. ప్రమాణ మనగా "ప్రమాకరణం ప్రమాణం" అను న్యాయ సూత్రముచేత వస్తు స్వరూప స్వభావ యాథాత్మ్యజ్ఞాన మనెడి ప్రమకు అసాధారణ కారణము. ఇట్టి ప్రమాణములు అష్టవిధములని తత్తన్మత ప్రవర్తకులు చెప్పియున్నను, వైదిక సిద్ధాంత నిర్వాహకులు ప్రత్యక్షము, అనుమానము, ఆగమము అని ప్రమాణమును త్రివిధముగా నిరూపించి, శేషించిన పంచకమును ఈ త్రికములో నంతర్భవింపజేసి; ఇంద్రియ గోచర వస్తుపరిజ్ఞాన విషయమై ప్రత్యక్షానుమానములను, అతీంద్రియ వస్తుబోధన విషయమై ఆగమ మనెడి వేదరాశిని, ప్రమాణముగా నిష్కర్షచేసియున్నారు. "ఆదౌ వేదాః ప్రమాణం స్మృతి రుపకురుతే సేతిహాసైః పురాణైః" (వేదములు ప్రబల ప్రమాణములు. స్మృతీతిహాస పురాణంబులును ప్రమాణములు) అని పెరియభట్టరువారు ప్రసాదించియున్నారు. విధి మంత్రార్థవాదాత్మకమై, అశేష జగద్ధితానుశాసనార్థమై, భగవన్ముఖోద్గీతమైన యీ వేదరాశి స్వతఃప్రమాణ మని మీమాంసకులు నిర్ణయించియున్నారు. కర్మ బ్రహ్మరూప ప్రతిపాద్యార్థ భేదముచే భావ ద్వయ రూపముగ వ్యవహరింపబడుచు తపోమహిమ సంపాదిత తత్త్వ యాథాత్మ్యజ్ఞాన సంపన్నులైన మన్వత్రి విష్ణు హారీత

యాజ్ఞవల్క్య పరాశర పారాశర్య వాల్మీక్యాదులచేత ఉపబృంహణము చేయబడిన ఈవేదమునకు సత్త్వరజస్తమోరూప గుణత్రియాశ్రియమై భూతేంద్రియ విషయాత్మకముగా పరిణమించిన ప్రకృతిచేత బద్ధులై తిరోహిత జ్ఞానులైన చేతనులకు వారివారి గుణోద్రేకానుగుణముగ నభిలషితములైన ఉపేయములను - (ఉపేయమనగా ఫలము), ఉపేయానుగుణములైన ఉపాయములను నిరూపించి సాక్షాత్తుగాను పరంపరగాను, చేతనులను నుత్తరింపచేయుటయే ప్రధాన ప్రమేయము ఉపాయ సాధన ప్రాపక శరణాది శబ్దములు, ఉపేయ సాధ్య ప్రాప్య పురుషార్థ ఫలాది శబ్దములును, ఏకార్థ బోధకములు.

సత్త్వ రజస్తమోగుణాతిశయముచేత సాత్త్విక రాజస తామస భేదముగా వ్యవహరింపబడుచుండెడి వారికి అపేక్షింపదగిన యుపేయములు - ఐశ్వర్యము, ఆత్మానుభవము, భగవదనుభవము అని మూడు విధములు. వీనిలో ఐశ్వర్యము - 1 అప్రాప్తము 2. భ్రష్టము అని రెండు విధములు. ఇట్టి ఫలమును కోరి భగవదుపాసనను చేయువారు చతుర్విధముగా గీతాశాస్త్రమునందు చెప్పబడి యున్నారు.

శ్లో॥ చతుర్విధా భజన్తే మాం జనా స్సుకృతినోఽర్జున
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥

(ఓ యర్జునుడా! ఆర్తుడు జిజ్ఞాసువు అర్థార్థి జ్ఞాని అనెడి చతుర్విధ పురుషులు పుణ్యవంతులై నన్ను సేవించుచుందురు). ఇది ఈ యుభయ విధైశ్వర్య ప్రాప్తికి సాధనము, కర్మయోగము - ఆత్మానుభవమనెడి కైవల్య సాధనము. జ్ఞానయోగము భగవదనుభవ మనెడి మహాపురుషార్థ సాధనము.

కర్మయోగ జ్ఞానయోగములచేత సహకరింపబడిన భక్తియోగము భగవచ్చరణ వరణాత్మికయైన ప్రపత్తి యని గీతాశాస్త్రమందే శ్రీకృష్ణభగవానులు వెల్లడించియున్నారు. "సర్వధర్మాన్" అను శ్లోకమును భగవచ్చరణ వరణాత్మక ప్రపదన ప్రతిపాదక మని పూర్వాచార్యులు తమగ్రంథములయందు విశదీకరించియున్నారు. శ్రీ పాంచరాత్రము సాక్షాత్ భగవన్ముఖోదిత మగుటవలన అపౌరుషేయ

ము లైన వేదములతో పాటు ప్రబల ప్రమాణ మని అస్తికజనులు నిశ్చయించియున్నారు కదా.

వేదాంత సూత్రములలో పాంచరాత్ర శాస్త్రవిషయమై సాంఖ్యాది తంత్రములతోపాటు అప్రామాణ్యమును శంకించి అతిశంకా హేతువులని నిరసించి, పాంచారాత్ర ప్రామాణ్యమే పూర్ణముగా స్థాపించబడియున్నది కదా. ఇట్టి పాంచరాత్రమందలి అహిర్బుధ్న్య సంహితాదులు ప్రపత్త్యుపాయమే మోక్షమునకు ముఖ్యసాధన మని చెప్పుచున్నవి.

శ్లో॥ అవన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాస పూర్వకం ।
తదేకోపాయతా యాచ్ఞా ప్రపత్తి శ్శరణాగతిః ॥

(మహావిశ్వాసముతో ప్రపత్తిని చేసిన భక్తుని యభీష్టము అసాధ్యమైనదైనను సుసాధ్యమునుగా చేయును)

శ్లో॥ అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽగతిః ।
త్వ మేవోపాయభూతో మే భవేతి ప్రార్థనా మతిః ॥
శరణాగతి రిత్యుక్తా సా దేవేఽస్మిన్ ప్రయుజ్యతాం ॥।

(నేను పెక్కుపాపముల జేసితిని. నాకు దిక్కు లేదు. నీవే నాకు దిక్కు. అని భగవంతుని విషయమై ప్రపత్తిని చేయుము)

శ్లో॥ ఆనుకూల్యన్య సంకల్పః ప్రాతికూల్యస్య వర్జనం ।
రక్షిష్యతీతి విశ్వాసో గోప్తృత్వ వరణం తథా ॥
ఆత్మనిక్షేప కార్పణ్యే షడ్విధా శరణాగతిః ॥।

(అనుకూలమైనవానిని గ్రహించుట, ప్రతికూలములను విడుచుట, రక్షించు ననెడి నమ్మకము, రక్షకత్వకమును కోరుటయు, ఆత్మ నిక్షేపము, కృపణత్వము - అనెడు ఆరు విధములు గలది శరణాగతి).

ప్రపత్తి శబ్దము ప్ర అనెడి ఉపసర్గ పూర్వకమైన "పద గతౌ" అనెడి ధాతువుపైన భావార్థక క్తిన్ ప్రత్యయాంతముగా నుత్పాదితమై భగవదుపాయత్వ స్వీకారరూపమైన శరణాగతియను మోక్షోపాయ

విశేషమును వచించునది, భగవదుపాయత్వ స్వీకారరూపమైన శరణాగతిని మోక్షోపాయ మని చెప్పుట మోక్షహేతువైన భగవత్ప్రసాదము ఉపాయ మగుటచేతనే కదా.

భక్త్యాదులకు చెప్పిన మోక్షోపాయత్వమున్ను ఈ విధమైనదే.

"భక్తిప్రపత్తిభ్యాం ప్రీత స్స ఏవ మోక్షోపాయః"
(భక్తిప్రపత్తులచే ప్రీతుడైన భగవంతుడే మోక్షమునకు ఉపాయము)

అనెడి శ్రీభాష్యకార శ్రీసూక్తి యీ విషయమై యనుసంధించ దగినది. స్వీకార స్వరూపమును విచారించిన – స్వీకారము రక్ష్యాపేక్షా ప్రతీక్షకుడైన భగవంతునియొక్క రక్షకత్వానుమతి రూపమై క్షీరపానాభిలాష కలిగిన రోగికి నౌషధముగా వైద్యునిచే నుపదేశింపబడిన క్షీరపానమువలె, ఆచార్యోపదిష్ట రహస్యత్రయార్థ పరిజ్ఞానముచేత త్యాజ్యోపాదేయ విభాగము చేసియున్న ముముక్షువునకు రాగప్రాప్తమై శేషత్వ స్వరూపానురూపమైన వానికి కాయిక మానసిక వ్యాపార విశేషాన్యతమ మని లోకాచార్య ప్రభృత్యస్మదాచార్యుల పర్యంతము నిరూపించియున్నారు. కనుక స్వీకారమును ఉపాయ మనుట వలన భగవదుపాయత్వమునకు భంగము లేదు.

ఇట్టి స్వీకారము స్వగత స్వీకార మనియు పరగత స్వీకార మనియు ద్వివిధము. స్వగత స్వీకార మనగా —

" ఈశ్వరస్య చ సౌహార్దం యదృచ్ఛాసుకృతం తథా।
విష్ణోః కటాక్ష అద్వేష ఆభిముఖ్యం చ సాత్త్వికైః ॥
సంభాషణం షడేతాని ఆచార్య ప్రాప్తి హేతవః ॥ "

(ఈశ్వరుని ప్రేమయు, అనుషంగిక సుకృతము, భగవత్కటాక్షము, భగవంతుని విషయమై ద్వేషములేకయుండుట, భగవంతుని యందనుకూలత, యోగ్యులతో సంభాషించుట అను నీయాఱును ఆచార్య ప్రాప్తికి కారణములు). అనెడి శ్రీపాంచరాత్ర వచనరీతిగా ఈశ్వర సౌహార్దాది కారణ పరంపరచేత ఆచార్యాశ్రయణము కలిగి తదుపదిష్ట రహస్యత్రయ జ్ఞానమువలన త్యాజ్యోపాదేయ జ్ఞాన

సంపన్నుడై లక్ష్మీపురుషకార పురస్కరణము కలిగి వాత్సల్య స్వామిత్వాది కల్యాణగుణ విశిష్టుడైన శ్రియఃపతియొక్క చరణారవిందయుగళమును మోక్షోపాయముగా వరించుట. ఇదియే ప్రపత్తియనబడును. ఈ ప్రపత్తి మోక్షోపాయముగా మోక్ష శాస్త్రములయందు చెప్పబడియున్నను శరణ్యుడైన భగవంతుని ప్రభావముచేత సకల ఫలప్రదత్వ శక్తి కలది కనుక సకల ఫలార్థులున్నూ ఈ ప్రపత్తిని చేసి తమ తమ యభీష్టములను పొందుచున్నారు. ఇందువలననే ప్రపత్తికి అధికారినియతి ఫలనియతి లేదని శ్రీవచనభూషణ రహస్యమందు ప్రసాదించినారు. అయినను ప్రపత్తికి మోక్షదానమందే తాత్పర్యమని పెద్దల సంప్రదాయము. ఈ స్వగత స్వీకారము ప్రాయికము. ఇందుల విశేషములు అష్టాక్షరోపదేశ గమ్యములును అతిరహస్యములును గాన నింతకంటె వివరింప బూనుకొనలేదు.

పరగత స్వీకార మనగా ఉపదేశ యోగ్యత లేని అచిత్తులను ఆచిత్ప్రాయులను గూడ నుజ్జీవింపచేయుటకు గాను నిరవగ్రహానుగ్రహ పరిపూర్ణుడైన భగవంతునియొక్క తదుజ్జీవనార్థ సంకల్ప జనితమైన కటాక్షవిశేష పూర్వక మదీయతాభిమానరూపమైనది ఇది క్వాచిత్కము.

ఈ పరగత స్వీకారము కఠ ముండకోపనిషత్ ప్రతిపాదితమై వేదపురుషన కత్యంతాభిమతము. దీనికధికారులును నరుదుగానుండురు కావుననే శ్రీవచనభూషణమందు శిరియతిరువడిని, శ్రీ గుహప్పెరుమాళ్ళును పరగత స్వీకార పాత్రులనుగా ప్రసాదించినారు. శ్రీ ఎంబెరుమానార్లవారి కాలమందేమి తరువాత నేమి పరగత స్వీకారము ప్రసిద్ధమై చేతనోత్తారక మగుచుండెడిది. ఇంతయేల :—

ఎంబెరుమానార్లవారి తిరువుళ్లమును విచారించగా స్వగత స్వీకారపరులైన అస్మదాదులమున్నూ స్వగత స్వీకారాధికార సంపాదక విశ్వాసాది లోపముచే పరగతస్వీకార బలముచేతనే ఉజ్జీవింప తగియున్నాము.

ఈ పరగత స్వీకారము భగవంతునియందు వలె ఆచార్యుని యందును ప్రపిద్ధమే కనుక అధికారపూర్తి విరహితులమైన అస్మదాదు

లకును అస్మదాచార్యానుష్ఠితమైన పరగత స్వీకారమే ఉజ్జీవన హేతువనుటకు సందియములేదు.

"పితామహం నాధమునిం విలోక్య ప్రసీద"
(మా తాతగారైన నాధమునులను చూచియైనను నన్ను కటాక్షించుము)
అని ఆళవందారులు సాయించి యున్నారు కదా.

"పశుర్మనుష్యః పక్షివా యే చ వైష్ణవ సంశ్రయాః ।
తేనైవ తే ప్రయాస్యంతి తద్విష్ణోః పరమం పదమ్ ॥"
(విష్ణుభక్తుల నాశ్రయించిన పశువులు గాని మనుష్యులు గాని పక్షులుగాని వారితోకూడ శ్రీవైకుంఠమును పొందును)

"బాల మూక జడాంధాశ్చ పంగవో బధిరాస్తథా ।
సదాచార్యేణ సందృష్టాః ప్రాప్నువంతి పరాం గతిం ॥"
(బాలురును మూగవారును మూఢులును గ్రుడ్డివారును కుంటివారును చెవిటివారును సదాచార్యునిచే కటాక్షింపబడినవారగుచు పరమపదమును పొందుచున్నారు)

"గురుణా యోఽభిమన్యేత గురుం వా యోఽభిమన్యతే ।
తావుభౌ పరమాం సిద్ధిం నియమా దుపగచ్ఛతః ॥"
(గురుశిష్యు లన్యోన్యాభిమానము కలవారై ఉత్తమలోకమును పొందుచున్నారు).

ఇత్యాది పరగత స్వీకార ప్రమాణవచనములు శ్రీవచనభూషణమునందు ఉదాహరించబడియున్నవి. ఈ విషయమై యాళ్వార్ల దివ్య సూక్తులున్ను ప్రమాణములుగా నున్నవి. ఈ విషయమున నింతకంటె యుపపాదింపతగిన యంశములు ఉపదేశ గమ్యములు : కాన పత్రికలో వ్రాయుట విరమించినారము.

గనుక ఉజ్జీవనాపేక్ష గలవారందరు జ్ఞాన భక్తి వైరాగ్య సంపన్నులైన యాచార్యుల నాశ్రయించి తదభిమాన పాత్రులై స్వాభీష్ట ఫలసిద్ధిని పొంది సంసార మహాంభోధిని తరించి సుఖింతురు గాక.

శ్రీరస్తు
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీమ ద్వరవర మునయే నమః
శ్రీగోపాలకృష్ణ మహాగురువే నమః

ఆధ్యాత్మిక వ్యాసమాలా

(సంస్కృత విభాగః)

1. వేదాధ్యయన ఫలం అక్షరరాశి గ్రహణమ్

శ్లో॥ శ్రీ భాష్యకారైః శ్రీమద్భిః రామానుజ మునీశ్వరైః।
శ్రీ భాష్యేఽధ్యయనం ప్రోక్త మక్షర గ్రహణాత్మకమ్।
స్వాధ్యాయోఽధ్యేతవ్య ఇతి శ్రుతే రర్థోఽయ మేవ హి।
అధ్యయన మాత్రవత ఇత్యుక్తం బాదరాయణైః॥
అతోఽర్థజ్ఞానఫలతా మధీతే స్తాంత్రికోదితాం।
శాస్త్రానారంభ హేతుత్వా దుపేక్ష్య యతిపుంగవః॥
వేదశాస్త్రోదితాం తస్యాః అక్షర గ్రహణాత్మతాం।
సిద్ధాంతయన్ తదంగత్వ ముపనీతేః స్ఫుటం జగౌ॥ తథాహి
యద్యధ్యయన మర్థస్య జ్ఞానపర్యంత ముచ్యతే।
తదా స్యాత్ బ్రహ్మమీమాంసా శాస్త్ర స్యారంభణీయతా॥

ఏతత్ శ్లోకార్థ వివరణం :

యది "స్వాధ్యాయోఽధ్యేతవ్య" ఇత్యాది శ్రుతివాక్య విహిత మధ్యయనం అర్థజ్ఞానపర్యంత మిత్యంగీక్రియతే తదా వేదాంతాధ్యయనస్యాపి వేదాంతార్థజ్ఞాన పర్యంతతాయాః సిద్ధత్వేన, 'అధీత్య స్నాయాత్; ఆచార్యకులా ద్వేదమధీత్యాభిం సమావృత్యే'త్యాది వాక్యవిహిత స్నాన యజ్ఞాది కర్మణాం తద్వాక్యార్థ జ్ఞానమివ ఉపనిషద్వాక్యసిద్ధ బ్రహ్మజ్ఞాన మపి' యజ్ఞాది కర్మశేషం భవేత్. వేదాంత శాస్త్రస్థ 'బ్రహ్మాత్మ

శబ్దయోః సామానాధికరణ్యస్య 'అయ మాత్మా బ్రహ్మే'త్యాది శ్రుతివాక్యసిద్ధతయా, బ్రహ్మ చఆత్మాచ ఏకఏవ పదార్థః ఇతి, బ్రహ్మజ్ఞానం ఆత్మజ్ఞాన మేవ భవతీతి ఆత్మజ్ఞానస్య యథా కర్మ శేషత్వం తథా ద్వారభూతస్యాత్మ నోఽపి కర్మ శేషత్వం భవేత్. "వ్రీహీభిర్యజేత" ఇతి వాక్యవిహిత ప్రోక్షణస్యాపి యాగకర్మ శేషత్వం మీమాంసకై రభ్యుపగమ్యతే. సముద్ర ధ్యానాది వాక్యేషు- "సముద్ర ధ్యానం అదృష్టద్వారా కర్మ శేష మితి సముద్రస్య యథా న కర్మ శేషత్వం తద్వ దాత్మజ్ఞానస్య కర్మ శేష త్వేఽపి ఆత్మా న కర్మ శేషః-" ఇతి న వాచ్యమ్। తత్ర సముద్రస్య కర్మ శేషత్వం అంగీకృతం-అత్రతు కర్తృత్వేన ఆత్మనః కర్మ శేషత్వస్య క్లృప్త తయా తస్యైవ ద్వారత్వం సంభవతీతి అదృష్టద్వార కల్పన మయుక్తమితి ద్వారభూత ఆత్మాపి కర్మ శేష ఇతి భవేత్.

తథాచ కర్తృత్వేన కర్మ శేష ఆత్మా జీవఏవ న తద్విలక్షణం బ్రహ్మేతి వేదాంతానాం జీవపరత్వేన తద్విలక్షణ బ్రహ్మ విచార రూపం బ్రహ్మమీమాంసా శాస్త్ర మనారంభణీయ మేవ భవేత్. యది ఫల ప్రదస్యైవాత్మనః కర్మ శేషత్వేన తస్యచ కర్త్రానుష్ఠాతు రాత్మనో విలక్షణత్వేన తద్విచార రూపం- శాస్త్రం ఆరంభణీయ మిత్యుచ్యతే. తదుక్తమేవ, కిన్తుతథావక్తుం న శక్యతే పూర్వపక్షిభిః। జీవవిలక్షణస్య ఫలప్రదస్యాత్మనోఽనంగీకారాత్.

కర్తృభూత- ఆత్మ ద్వారైవ జ్ఞానస్య కర్మశేషత్వే వక్తవ్యే తదన్యాత్మకల్పనం పూర్వపక్షమతే అనుచితం। అతః ప్రాభాకరమత మవలంబ్య అధ్యయనస్య అర్థజ్ఞానపర్యం త కథనే మీమాంసా శాస్త్రేఽనారంభణీయతా దోషోభవతీతి తన్నిదానేన శాస్త్రారంభణీయత్వ సిద్ధ్యర్థం అధ్యయనస్య "అక్షరాశి గ్రహణ మాత్ర పర్యంతతాం శ్రీభాష్యకారాః అను జగృహుః। తద్విషయేఽయం శ్రీభాష్యసూక్తిః-

"ప్రథమం తావత్ స్వాధ్యాయోఽధ్యేతవ్య ఇతి అధ్యయనేనైవ స్వాధ్యాయ శబ్దవాచ్య వేదాఖ్య-అక్షరరాశేః గ్రహణం విధీయతే। తచ్చాధ్యయనం కిం రూపం?. కథంచ కర్తవ్యం?. ఇత్యపేక్షాయాం 'అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత-త మధ్యాపయేత్"

'శ్రావణ్యాం ప్రోష్ఠపద్యాం వా ఉపాకృత్య యథావిధి।
యుక్తః ఛందాంస్యధీయీత మసాన్ విప్రోర్థ పంచమాన్"

ఇత్యాది వ్రతనియమ విశేషోపదేశైశ్చ అపేక్షితాని విధీయన్తే। ఏవం సత్సంతానప్రసూత సదాచారనిష్ఠాత్మగుణోపేత వేదవిదాచార్యోపనీతస్య వ్రతనియమ విశేషయుక్తస్య ఆచార్యోచ్చారణానూచ్చారణరూపం అక్షరరాశి గ్రహణఫలం అధ్యయనమిత్యవసీయతే" ఇతి॥

ఏతత్పూర్వార్థ విచారే కృతే 'స్వాధ్యాయోఽధ్యేతవ్యః' ఇత్యాది వాక్యవిహితం అధ్యయనం, "వేదమేవ జపే న్నిత్యం" 'అధీతమపి యో వేదం' ఇతి వచనప్రతిపాదిత 'జపధారణాధ్యయన' భిన్నం 'అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత-త మధ్యాపయేత్' "శ్రావణ్యాం ప్రోష్ఠపద్యాం వా" ఇతి వచనేన, కాలవిశేషారంభయోగ్యం" ఆద్యే త్వధయనే నైవ కాచి దస్తి ఫలశ్రుతిః।

ధారణే జపయజ్ఞే చ యా సాప్యేవం నిరాకృతా॥

ఇతి ఫల విశేష రహిత మక్షరరాశి గ్రహణమాత్రఫలం అధ్యయనం ఇతి స్ఫుటం ప్రతిభాతి. ఏవం అధ్యయనస్య అర్థజ్ఞానపర్యంతతాం విహాయ అక్షరరాశి గ్రహణ మాత్రఫలత్వస్య సిద్ధాంతీకరణేన బ్రహ్మమీమాంసాశాస్త్ర మారంభణీయం భవతీతి శ్రీసుదర్శన గురవః-తదీయమిదం వ్యాఖ్యానమ్.

'అధ్యయనస్య అక్షరరాశి గ్రహణపర్యంతత్వే అర్థజ్ఞానస్య అనుష్ఠాన శేషత్వాభావేన కర్మసు కర్తృభూత జీవాత్మాతిరిక్త

ఆత్మ ప్రతిపాదన సంభవాత్ ప్రామాణిక పరమాత్మ విచారరూపం శాస్త్ర మారంభణీయం స్యాదితి అతోఽధ్యయనవిధి ర్నిరూప్యతేఇతి.

"తత్త్వ మస్యా"ది శ్రుతీనాం జీవబ్రహ్మైక్య ప్రతిపాదనతత్పరా శ్శంకరాదయః నిరీశ్వర మీమాంసకానాం మత మవలంబ్య స్వాధ్యయనస్య అర్థజ్ఞానపర్యంతతాం సిద్ధాంతీచక్రుః। జీవబ్రహ్మ భేదస్య ఉపబృంహ్యోపబృంహణప్రమాణవచన సిద్ధతయా తద్విచారరూప మీమాంసాశాస్త్రారంభణీయత్వోపయోగిత్వేన మీమాంసక మత ముపేక్ష్య అధ్యయన మక్షరగ్రహణమాత్రఫలక మితి నిరణైషుః శ్రీమద్భగవద్రామానుజ యతివరాః॥

—○—

శ్రీరస్తు

2. వేదాధ్యయనస్యాంగ ముపనయనమ్

అక్షరరాశి గ్రహణమాత్ర ఫలకతయా సిద్ధాంతితస్వాధ్యయనస్య ఉపనయన మంగమితి శ్రీభగవద్రామానుజార్య సిద్ధాంతః। ఉపనయనం అధ్యాపనాంగమితి ప్రాభకరమతం. కౌమారిలాస్తు ఉపనయనం అధ్యయనాంగ మిత్యేవ సిద్ధాంతీ చక్రుః। ఉభయపక్ష ప్రమాణ - ఔచిత్య నిరూపణేన శ్రీరామానుజార్య సిద్ధాంతః ప్రతిపాద్యతే-

